జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | సోమవారం, 21 ఏప్రిల్ 2025 | సంపుటి: 18 | సంచిక: 44 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , చైత్రమాసము , ఉత్తరాయణము ,వసంత రుతువు , సూర్యోదయం : 06:02 AM , సూర్యాస్తమయం : 06:34 PM. దిన ఆనందాది యోగము : మృత్యు యోగము , ఫలితము: మృత్యు భయము

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL   http://www.prajajyothinews.com   Mail: prajajyothidaily@gmail.com


## తెలంగాణ ఎప్‌సెట్ హాల్‌టికెట్లు విడుదల

తెలంగాణలో ఇంజినీరింగ్, ఫార్మసీ, అగ్రికల్చర్ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే 'టీజీఎప్‌సెట్-2025కు సంబంధించి అగ్రికల్చర్, ఫార్మసీ విభాగాల హాల్‌టికెట్లను జేఎన్‌టీయూ హైదరాబాద్ ఏప్రిల్ 19న విడుదల చేయనున్నట్లు పేర్కొంది. అధికారిక వెబ్‌సైట్‌లో హాల్‌టికెట్లను అందుబాటులో ఉంచింది. ప్రవేశ పరీక్షకు దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు తమ రిజిస్ట్రేషన్

మిగతా1 2లో..

## తెలంగాణ ఆర్టీసీలో ఖాళీలను భర్తీ చేస్తాం

- త్వరలోనే 3,038 ఉద్యోగాలకు నోటిఫికేషన్
- మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి

తెలంగాణ ఆర్టీసీలో ఖాళీలను భర్తీ చేస్తామని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌తెలిపారు. డ్రైవర్లు సహా వివిధ కేటగిరీల్లో పోస్టుల భర్తీకి ప్రభుత్వం

మిగతా 2లో..

## నేటి నుంచి భారత్‌లో జేడీ వాన్స్ పర్యటన

### మోదీ ఆతిథ్యం స్వీకరించనున్నఅమెరికా ఉపాధ్యక్షుడు దిల్లీ, జైపూర్, ఆగ్రాను సందర్శించే అవకాశం



అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ కుటుంబం భారత్‌లో పర్యటించనున్న విషయం తెలిసిందే. సతీమణి ఉషా వాన్స్, తమ పిల్లలతో కలిసి ఈ నెల 21 నుంచి 24వ తేదీ వరకూ పర్యటిస్తారు. దిల్లీ, జైపుర్, ఆగ్రాను సందర్శించనుంది. ఆయా చారిత్రక ప్రదేశాల్లో నిర్వహించే కార్యక్రమాల్లో పాల్గొననున్నారు. జేడీ వాన్స్, ఆయన భార్య ఉషా, పిల్లలు ఇవాన్, వివేక్, మీరాబెల్ సోమవారం ఉదయం 10 గంటలకు దిల్లీలోని పాలం ఎయిర్‌బేస్‌లో లాండ్ కానున్నారు. వారి వెంట విదేశాంగ శాఖకు చెందిన ఐదుగురు సీనియర్ అధికారులు ఉంటారని తెలుస్తోంది. వీరికి సీనియర్ కేంద్ర మంత్రి, అధికారులు స్వాగతం పలుకనున్నారు. ఢిల్లీ చేరుకున్న కొన్ని గంటల తర్వాత వాన్స్ కుటుంబం స్వామినారాయణ్ అక్షరధామ్ ఆలయాన్ని సందర్శించనున్నారు. సాంప్రదాయ చేతి వృత్తుల వస్తువులు అమ్మే షాపింగ్ కాంప్లెక్స్‌ను కూడా సందర్శించే అవకాశం ఉంది. వారిది పూర్తిగా ప్రైవేట్ పర్యటనే అయినప్పటికీ.. సోమవారం సాయంత్రం 6:30 గంటలకు ప్రధాని మోదీ వారికి ఆతిథ్యమివ్వనున్నారు. అనంతరం వాన్స్‌తో మోదీ పలు చర్చలు సాగించనున్నారు. భారత్%-%అమెరికా ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందాన్ని త్వరగా ఖరారు చేయడంతో పాటు రెండు దేశాల మధ్య సంబంధాలను పెంచే మార్గాలపై చర్చించనున్నారు.

మిగతా 2లో..

# హైదరాబాద్‌కు ఎకో టౌన్

- జపాన్ సంస్థలతో ప్రభుత్వం ఒప్పందం
- కిటాక్యూషు సిటీ మేయర్ సీఎం భేటీ
- క్లీన్ హైదరాబాద్ కోసం ఒప్పందాలు
- జపాన్‌లో కొనసాగుతున్న పర్యటన
- జపనీస్ భాషా పాఠశాల కోసం చర్చలు
- ప్రతిపాదనను ప్రస్తావించిన సీఎం రేవంత్

జపాన్ పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం పర్యావరణహిత కిటాక్యూషు నగరాన్ని ఆదివారం సందర్శించింది. హైదరాబాద్‌లో ఎకో టౌన్ ఏర్పాటుకు జపాన్‌కు చెందిన ప్రముఖ సంస్థలతో ఒప్పందాలు కుదుర్చుకుంది. ఇందులో భాగంగా పర్యావరణ పరిరక్షణ, వ్యర్థాల నిర్వహణ, రీసైక్లింగ్ రంగాల్లో భాగస్వామ్యం పంచుకుంటుంది. కిటాక్యూషు సిటీ మేయర్ కజుహిసా టేకుచితో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తో పాటు అధికారులు భేటీ అయ్యారు. పర్యావరణ అనుకూల సాంకేతికతలు, పరిశుభ్రమైన నగర మోడల్స్, నదుల పునరుజ్జీవన విధానాలపై చర్చలు జరిపారు. ఈ సందర్భంగా ఈఎక్స్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్, నిప్పాన్ స్టీల్ ఇంజినీరింగ్, పీ9 ఎల్ఎల్పీ ,

మిగతా 2లో..



## కర్ణాటక మాజీ డీజీపీ దారుణహత్య

### భార్యను అదుపులోకి తీసుకున్న పోలీసులు

కర్ణాటక రాష్ట్ర మాజీ డీజీపీ ఓం ప్రకాశ్ దారుణహత్యకు గురయ్యారు. బెంగళూరులోని హైసోర్ లేఅవుట్‌లోని తన నివాసంలో ఓం ప్రకాష్ అనుమానాస్పద స్థితిలో మృతిచెందారని పోలీసు అధికారులు తెలిపారు. 1981 బ్యాచ్ అధికారి అయిన 68 ఏళ్ల ఈ రిటైర్డ్ ఇండియన్ పోలీస్ సర్వీస్‌అధికారి. ఆయన నివాసంలో గ్రౌండ్ ఫ్లోర్‌లో రక్తపు మడుగులో మాజీ డీజీపీ ఓం ప్రకాష్ పడి ఉన్నట్లు గుర్తించి పోలీసుకు సమాచారం అందించారు. ఆయన శరీరంపై పదునైన ఆయుధంతో దాడి చేసి గాయపరిచినట్లు పోలీసులు గుర్తించారు. మాజీ డీజీపీ ఓం ప్రకాష్ హత్య కేసులో ఆయన భార్య పల్లవి పాత్ర ఉందని పోలీసులు అనుమానాలు వ్యక్తం



మిగతా 12లో..

## మారనున్న దేశ కార్పొరేట్ రంగం రూపురేఖలు

- అందులో కంపెనీ సెక్రటరీల కీలక పాత్ర
- అభివృద్ధి చెందిన దేశాలతో పోటీ
- కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి వెల్లడి
- ఐసీఎస్ఐ నూతన భవనానికి భూమిపూజ




హైదరాబాద్‌లో ఇనిస్టిట్యూట్ ఆఫ్ కంపెనీ సెక్రటేరియస్ ఆఫ్ ఇండియా భవన నిర్మాణానికి కేంద్రమంత్రి జి. కిషన్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. ఐసీఎస్ఐహైదరాబాద్ చాప్టర్ నూతన భవనానికి భూమిపూజ చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. అభివృద్ధి చెందిన దేశాలతో పోటీ పడేలా కంపెనీ సెక్రటరీలు కీలక పాత్ర పోషించాలని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. . ఇనిస్టిట్యూట్ ఆఫ్ కంపెనీ సెక్రటేరియస్ ఆఫ్ ఇండియా నూతన భవన నిర్మాణంలో కీలక ముందడుగు పడింది. ఖైరతాబాద్‌లోహైదరాబాద్ చాప్టర్ బిల్డింగ్‌కు నిర్మాణానికి భూమిపూజ చేశారు కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి. ఈ సందర్భంగా.. దేశ కార్పొరేట్ రంగానికి రూపురేఖలు తీసుకురావడంలో కంపెనీ

మిగతా 12లో..

## అదిలాబాద్ జిల్లా కలెక్టర్‌కు ఉత్తమ కలెక్టర్‌గా అవార్డు

- నేడు సివిల్ సర్వీసెస్ డే సందర్భంగా భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోది చేతుల మీదుగా ప్రదానం
- అవార్డు అందుకోనున్న అదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా
- జిల్లా అడ్మినిస్ట్రేషన్ కార్యక్రమంలో భాగంగా నార్నూర్ బ్లాక్ అస్పరేషనల్ ప్రోగ్రాం 20 24 కు గాను జిల్లా కలెక్టర్ కు ఈ అవార్డు
- ప్రధానమంత్రి ప్రజాస్వామ్య పరిపాలన ఉత్తమ పురస్కారం
- 2024లో నార్నూర్ బ్లాక్ దేశం లో టాప్5లో ఎంపిక

ఆదిలాబాద్ బ్యూరో, ఏప్రిల్ 20(ప్రజాజ్యోతి): ఆదిలాబాద్ జిల్లా తెలంగాణ కు గొప్ప గర్వం కలిగించే అం శంగా ఎదిగింది. ఆదిలాబాద్ జిల్లా నార్నూర్ బ్లాక్ 2024 సం వత్సరానికి ప్రగతిశీల బ్లాక్ ప్రో గ్రాం (ఏబిపి) కేటగిరీలో ఎంపిక కాగా ప్రధానమంత్రి

మిగతా 2లో..



# అమరవీరుల స్ఫూర్తితో ఆదివాసుల అభివృద్ధి

### అమరుల కుటుంబాలకు అం డగా ఉంటాం

- ఇంద్రవెల్లి ఘటనలో మృతి చెందిన వారిని గుర్తించాలి
- అమరులకు కుటుంబాలను ఆదుకోవాలి
- ఆదివాసులకు అడవికి ఉన్న బంధాన్ని తెంచవద్దు
- ఇంద్రవెల్లి సంస్మరణ సభలో ఇంచార్జి మంత్రి సీతక్క
- ఇంద్రవెల్లి మృతుల కుటుంబాలకు రూ10 లక్షల చొప్పున ఆర్థిక సహాయం



ఆదిలాబాద్ బ్యూరో, ఏప్రిల్ 20(ప్రజాజ్యోతి): భూమి కోసం భుక్తి కోసం విము క్తి కోసం పోరాడి అమరులైన వారి కుటుంబాలను అన్ని వి ధాలుగా ఆదుకుంటామని వారి కి అండగా ఉంటామని, అమర వీరుల స్ఫూర్తితో గ్రామీణ ప్రాం తాల అభివృద్ధి తో పాటు పేద ప్రజల అభివృద్ధికి కృషి చేస్తా మని తెలంగాణ పంచాయతీ రాజ్ గ్రామీణ నీటి సరఫరాలు, జిల్లా ఇన్చార్జి మంత్రి ధనసరి అనసూయ సీతక్క స్పష్టం చేశారు. ఆదివారం ఆదిలాబాద్ జిల్లాలో ని ఇంద్రవెల్లి లో అధికారికంగా నిర్వహించిన ఇంద్రవెల్లి అమరవీరుల సంస్మ రణ సభలో అమర వీరుల స్థూపం వద్ద మంత్రి సీతక్క ఘ ణంగా నివాళులర్పించారు. జిల్లాలోని ఇంద్రవెల్లి మండలం లో అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని ప్రభుత్వం అధి కారికంగా నిర్వహించిన కార్య క్రమంలో

మిగతా 2లో..


The Pride of TELANGANA | MAHARASHTRA

ALPHORES IIT ACADEMY



Gloriously Continues the SUCCESS LEGACY with the BEST ALL INDIA RANKS In Various Categories in IIT-JEE(Main) RESULTS-2025

The Most Recognizable Academician Dr.V.NARENDER REDDY garu, Chairman, with the INSPIRATIONAL ALPHORESIANS who TOPPED in IIT-JEE(Main) 2025



49 NAYINI SHARANAYA | 244 PERUKA SRI HARISHA (CBSE) | 272 NANDAGIRI ANIRUDH SAI (CBSE) | 329 DUDDELA VISHAL | 350 JAKKULA VAMIKA (CBSE)

456 THIPPARTHI PRANATHI | 574 E ANKITH SAI | 630 ADITHYA B (CBSE) | 646 THALLAPALLY SHIVATHMIKA | 703 VODNALA HRUSHIKESH | 968 MOHAMMAD ABDUL HAQ (CBSE) | 1056 PAWAR TEJPAL

1148 MALOTHU AKSHITHA | 1270 VISHAL DASARI | 1298 BOLUMALLA DHANUSH | 1343 ASAMPALLY ANIRUDH | 1378 THOTA SHIVANI | 1451 G.CHARAN TEJA | 1637 RAMA SUMITH KUMAR

1826 KARTHIK REDDY DABBU | 1989 MOHAMMED ABDUL ZEESHAN | 2000 BANOTHU VISHNU | 2116 GUGULOTH THIRUPATHI | 2125 ALUKAPALLY SHASHI PREETHAM | 2330 P N SAI DHRUVA | 2356 ERUMANDLA MRUNALINI (CBSE)

2365 SRI RAM KANAKAM | 2693 MUDUGANTI ADITYA REDDY | 2733 THANUKU SAI VIGNESH (CBSE) | 3162 RAHUL NUNAVATH | 3779 MANTHENA PRANAY SAI | 4038 S VIGNESH | 4177 RAGHAVENDRA KONDLA | 4255 ALLALA SRINIJA REDDY

4316 KEMASARAM ABHIGNA | 4446 KAMERA ANANYA SRI (CBSE) | 4522 VATHSALYA PUNNA | 4525 VEERENDRA PRASAD KAYITHI | 4656 KESHI REDDY AJAY RAM | 4701 GURRALA LAXMI PRASANNA | 4896 BODDU KEERTHAN RAJU | 4989 VISHNU MOGILI

Best Percentiles in IIT-JEE(Main) 2025: N. ANIRUDH SAI (CBSE) 99.90 | J. VAMIKA (CBSE) 99.87 | E.ANKITH SAI 99.81 | V.HRUSHIKESH 99.77 | CH.SAI SUMUKH 99.69 | D.VISHAL 99.61 | L. SHARANYA 99.58 | R.SUMITH KUMAR 99.51 | MD. ABDUL HAQ (CBSE) 99.48 | MD.ABDUL ZEESHAN 99.41 | A.SHASHI PREETHAM 99.38 | V. SANJEETHA REDDY (CBSE) 99.13 | D.KARTHIK REDDY 99.09

Greetings! Staff, Parents & Alphoresians

Superb! Record 460 have qualified for IIT-JEE (Advanced)

SHORT TERM IIT-ADVANCED COACHING ADMISSIONS OPEN (DAY & RESIDENTIAL)

LONG TERM IIT-JEE 2026 ADMISSIONS ARE IN PROGRESS Hurry Up! Limited Seats..

HYDERABAD: SUCHITRA ALWAL 91608 61444 | GHATKESAR 91601 28444 | KARMANGHAT 92468 34441
NEW NALLAKUNTA 91608 67444 | HASTINAPURAM 91339 73444
KARIMNAGAR 91335 88857, 91602 94441 | JAGTIAL 92470 66444 | HANAMKONDA 91333 12830
MANCHERIAL 9160264443 | NIRMAL 91602 94446 | ARMOOR 91604 63444 | NIZAMABAD 91604 15444

# సంపాదకీయం

## రాజ్యాంగ విరుద్ధ వైఖరి

సుప్రీం కోర్టు ఇటీవల అనేక చారిత్రక తీర్పులను వెలువరిస్తోంది. అనేక విషయాల్లో మార్గనిరద్దేశనం చేస్తోంది. ఇవన్నీ కూడా పాలకులకు కనువిప్పు కావాలి. రాజకీయ నాయకులపై కేసులు కావచ్చు..వారి ఆస్తులు కావచ్చు..గవర్నర్ వ్యవస్థ కావచ్చు..ఇలా అనేక త చారిత్రక తీర్పులు వస్తున్నాయి. ఇకపోతే గవర్నర్ వ్యవస్థ ఆరోవేలు లాంటిది. దానితో ఆడుకోవడం రాజకీయ నాయకులకు అవసరం. అందుకే గవర్నర్ వ్యవస్థను ఎత్తేయలేకపోతున్నారు. దేశంలో ఈ వ్యవస్థ వల్ల ఏటా వేలకోట్లు దుర్వినియోగం అవుతున్నాయి. రాజకీయ పాచికలు ఆడేందుకు కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీ ఉపయోగించు కుంటోంది తప్ప ప్రజలకు నేరుగా ఉపయోగం లేదు. అంతేకుండా రాష్ట్రాల్లో అనవసర అధికార కేంద్రంగా మారింది. దీనిని ఎత్తేయాలని ఎన్టీఆర్ సహా అందరూ డిమాండ్ చేసినవారే. కానీ వినేదెవ్వరు... వినిపించే దెవ్వరు అన్న చందంగా ఇప్పుడు పరిస్థితి తయారయ్యింది. గవర్నర్ పోస్టు లేకుండా ప్రభుత్వం నడుస్తుంది. కానీ దీనివల్ల ఉపయోగం లేదని తెలిసినా కొనసాగిస్తున్నారు. తమ రాజకీయ పబ్బం గడుపుకోవడానికి ఉపయోగిస్తున్నారు. అధికారంలో కాంగ్రెస్, ఉన్నా, ఇప్పుడు బిజెపి ఉన్నా ఒరిగిందేమీ లేదు. అందుకే దివంగత ఎన్టీఆర్ దీని రద్దు కోసం ఆనాడు గట్టిగానే డిమాండ్ చేశారు. కమ్యూనిస్టులు కూడా ఇవే డిమాండ్ చేస్తున్నారు. అయితే కాంగ్రెస్, బిజెపిలు మాత్రం రోరు మెదపడం లేదు. ఇటీవల తమిళనాడు వ్యవహారం తీసుకుంటే ఎంత రచ్చయ్యిందో చూశాం. గతంలో బెంగాల్లోనూ, కేరలలోనూ ఇదే తరహా రాజకీయాలు నడిపారు. తెలంగాణ గవర్నర్‌గా ఉన్న తమిళసై సైతం ఇదే తరహాలో వ్యవహరించింది. కేరళ, పశ్చిమబెంగాల్, మహారాష్ట్ర, తెలంగాణ వంటి పలు రాష్ట్రాల గవర్నర్లు కేంద్ర ప్రభుత్వ తాబేదార్లు గా వ్యవహరించిన సంగతి తెలిసిందే. గవర్నర్ల వైఖరిని వ్యతిరేకిస్తూ కేరళ ప్రభుత్వం న్యాయపోరాటం చేస్తోంది. కేరళ ప్రభుత్వం లేవనెత్తిన అంశాల ప్రాధాన్యతను, ఔచిత్యాన్ని ఈ తీర్పు నొక్కిచెప్పింది. కేరళ మాజీ గవర్నర్ ఆరిఫ్ మహమ్మద్ ఖాన్ కూడా రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించిన పలు బిల్లులను నిలిపివేసిన సంగతి తెలిసిందే. తమిళనాడు గవర్నర్ ఆర్.ఎన్.రవి. ఇటీవల సుప్రీంతో చివాట్లు తిన్నారు. అంతేగాకుండా ఆయన ప్రమేయం లేకుండానే బిల్లులను పాస్ చేస్తున్నట్లు సుప్రీం ధర్మాసనం తేల్చి చెప్పింది. అనేక చారిత్రాత్మక తీర్పులను వెలువరిస్తున్న సుప్రీంకోర్టు...మరో చారిత్రాత్మక తీర్పుతో తమిళనాడు గవర్నర్ చెంపచెల్లుమనిపించింది. గవర్నర్ల మితిమీరిన నిరంకుశ పోకడలకు వ్యతిరేకంగా సర్వోన్నత న్యాయస్థానం ఇచ్చిన ఈ తీర్పు...బిజెపి కాంగ్రెస్‌లకు కనువిప్పుకావాలి. కాంగ్రెస్ కాలం నుంచే గవర్నర్ వ్యవస్థను రాజకీయపునరావాస కేంద్రాలుగా మార్చుకుంది. బిజెపి కూడా దానిని కొనసాగించింది. తమిళనాడు గవర్నర్ రవి అనుసరించిన తీరుపై సుప్రీం తీర్పు రాజ్యాంగ వ్యవస్థను బలోపేతం చేసేదిగా ఈ తీర్పు... సహజంగానే డిఎంకె ప్రభుత్వానికి భారీ విజయంగా చూడాలి.. నిరంకుశత్వానికి వ్యతిరేకంగా ఫెడరలిజం బలోపేతానికి జరుగుతున్న పోరాటానికొక ఊతం. రాష్ట్ర ప్రభుత్వాల హక్కులకో రక్షణ కవచం. ఈ తీర్పు ఒక్క తమిళనాడుకు మాత్రమే పరిమితమైనది కాదు. మొత్తం భారతదేశంలోని రాష్ట్రాలన్నింటికీ సంబంధించినది. జస్టిస్ జె.బి.పార్దివాలా, జస్టిస్ మహాదేవన్‌లతో కూడిన ధర్మాసనం ఇచ్చిన తీర్పు సూటిగా ఉంది. ఇందులో ఎలాంటి అనుమానాలు లేవు. అంతేకాదు గవర్నర్లు ఎంతో ఉండాలో నిర్దేశించింది. నెలలోగా బిల్లులను ఆమోదించాలని చెప్పింది. లేకుంటే అవి బిల్లులగా మారుతాయని తేల్చింది. ఈ తీర్పు ఎలాంటి అనుమానాలు లేకుండా చాలా స్పష్టంగా వుంది. గవర్నర్లంటే... కేంద్ర ప్రభుత్వానికి ఊడిగం చేసే దుస్సంప్రదాయానికి ఈ తీర్పు చెల్లుచీటీ రాసింది. బిజెపి ఎక్కడా ఈ తీర్పుపై మాట్లాడ లేదు. రాజ్యాంగానికి దెబ్బపడకుండా చూస్తామని చెప్పలేదు. గవర్నర్ అంటే కేంద్ర ప్రభుత్వ కనుసన్నల్లో మెలగవలసిన వ్యక్తి కాదని, ఆ పదవి రాజ్యాంగబద్ధమైన స్వతంత్ర వ్యవస్థ అని గతంలో 'ఎస్.ఆర్ బొమ్మై వర్సెస్ భారత ప్రభుత్వం' కేసులో సుప్రీంకోర్టు స్పష్టమైన తీర్పునిచ్చింది. తాజాగా తమిళనాడు రాష్ట్ర ప్రభుత్వం పంపిన బిల్లులను ఆమోదించకుండా తనవద్దే తొక్కిపెట్టిన గవర్నర్ వైఖరిని సర్వోన్నత న్యాయస్థానం తీవ్రంగా తప్పుబట్టింది. 'కీలకమైన 10 బిల్లులను ఆమోదించకుండా తన వద్దనే తొక్కిపెట్టి , ఆయన తీసుకున్న నిర్ణయం, వ్యవహరించిన తీరు చట్టవిరుద్ధం, ఏకపక్షం' అని అభివర్ణించింది. తమిళనాడు గవర్నర్ రవి తన నియామకం జరిగిన నాటినుంచీ ఇలాగే వ్యయహరించారు. ఒకసారి శాసనసభ బిల్లులను ఆమోదించిన తర్వాత వాటిపై నిర్ణయం తీసుకోవడానికి న్యాయస్థానం కాలపరిమితిని కూడా నిర్దేశిరచింది. ఈ బిల్లులకు సంబంధించి గవర్నర్ తీసుకున్న చర్యలన్నీ రద్దవుతా యని, అసెంబ్లీ... గవర్నర్‌కు తిరిగి పంపిన తేదీ నుంచి ఈ బిల్లులన్నీ ఆమోదం పొందినట్లు-పరిగణించాలని సుప్రీం స్పష్టం చేసింది. అంతేకాదు, గవర్నర్ రవి చిత్తశుద్ధితో వ్యవహరించలేదని కోర్టు తప్పుబట్టింది. ప్రజలచే ఎన్నికైన రాష్ట్ర ప్రభుత్వాల సలహా మేరకు గవర్నర్ వ్యవహరించాలని, రాష్ట్రాలను వీటో చేసే అధికారం రాజ్యాంగం వీరికి ఇవ్వలేదని కోర్టు పునరుద్ఘాటించింది. రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజావసరాలు, సంక్షేమం కోసం చట్టాలను రూపొందిస్తాయి. వాటిని నిరోధించే వైఖరి రాజ్యాంగ విరుద్ధం. రాష్ట్ర ప్రభుత్వానికి అడ్డుపడటం గవర్నర్ పని కాదని ఎత్తిచూపుతూ...గవర్నర్ రవి అడ్డుకున్న పది బిల్లులను సుప్రీం ఆమోదించింది. ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని సమర్థించే ఈ తీర్పు...అసెంబ్లీ హక్కులను హరించే గవర్నర్ల వైఖరికి ఒక హెచ్చరిక. కేంద్ర బిజెపి ప్రభుత్వ విధానాలకు చెంపపెట్టు లాంటిదని కడా చెప్పకతప్పదు. అంబేద్కర్ యంతికి ముందు వచ్చిన ఈ తీర్పు రాజ్యాంగాన్ని కాలరాస్తున్న వారికి కనువిప్పుకావాలి. ఈ సందర్భంగా ఉటంకించిన సుప్రీంకోర్టు పాలకులకు గట్టిగానే చురకలు వేసింది. ఈ క్రమంలో వచ్చిన ఈ తీర్పుతో...అస్పష్టతకు తెరపడింది. బిల్లులపై సంతకం చేయడానికి రాజ్యాంగం నిర్దిష్ట సమయాన్ని పేర్కొనలేదని చేసే వాదనలకు సుప్రీంకోర్టు చెక్ పెట్టింది. ఈ తీర్పుతో అయినా గవర్నర్ వ్యవస్థ పనిలేదని గుర్తించాలి. దీనిని రద్దు చేసేందుకు అంతా ఉద్యమించాలి.

## తెలంగాణ ఎప్‌సెట్ హాల్‌టికెట్లు విడుదల

మొదటిపేజీ తరువాయి..

నెంబరు, క్వాలిఫైయింగ్ పరీక్ష హాల్‌టికెట్ నెంబరు, పుట్టినతేదీ వివరాలు నమోదుచేసి హాల్‌టికెట్లు డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ఇక ఇంజినీరింగ్ స్ట్రీమ్ పరీక్ష హాల్‌టికెట్లను ఏప్రిల్ 22న ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉంచనుంది. ప్రకటించిన షెడ్యూలు ప్రకారం.. అగ్రికల్చర్, ఫార్మసీ ప్రవేశ పరీక్షలను ఏప్రిల్ 29, 30 తేదీల్లో నిర్వహించనున్నారు. ఏప్రిల్ 29న ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 12 గంటల వరకు రెండు సెషన్లలోబీ ఏప్రిల్ 30న ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఒకే సెషన్‌లో పరీక్ష నిర్వహించనున్నారు.అదేవిధంగా ఇంజినీరింగ్ స్ట్రీమ్ పరీక్షను మే 2 నుంచి 4 వరకు నిర్వహించనున్నారు. ఆయా తేదీల్లో ప్రతిరోజూ రెండు సెషన్లలో అంటే, ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 12 గంటలకు వరకు పరీక్షలు నిర్వహించనున్నారు. ఈ ఏడాది ఇంజినీరింగ్ ప్రవేశ పరీక్షకు 2,19,420 మంది దరఖాస్తు చేసుకోగా.. అగ్రికల్చర్, ఫార్మసీ పరీక్షకు 86,101 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకున్నారు. ఇక రెండు విభాగాలకు కలిపి 253 మంది దరఖాస్తు చేసున్నారు. వీరికోసం రాష్ట్రవ్యాప్తంగా 16 ప్రాంతాల్లో 124 ఆన్‌లైన్ పరీక్ష కేంద్రాలను ఉన్నత విద్యామండలి ఏర్పాటు చేసింది. ఎప్‌సెట్ పరీక్షల నిర్వహణకోసం తెలంగాణతోపాటు ఏపీలోనూ పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయనున్నారు. తెలంగాణలో 16 పట్టణాలు/నగరాల్లో, ఏపీలో రెండు నగరాల్లో పరీక్షలు నిర్వహించనున్నారు. తెలంగాణలో నల్లగొండ, కోదాడ, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, సత్తుపల్లి, కరీంనగర్, మహబూబ్ నగర్, సంగారెడ్డి, ఆదిలాబాద్, నిజామాబాద్, వరంగల్, నర్సంపేటలో కేంద్రాలను ఏర్పాటుచేయనున్నారు. ఇక ఏపీలో కర్నూలు, విజయవాడలో పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయనున్నారు.

పరీక్ష విధానం: మొత్తం 160 మార్కులకు ఆన్‌లైన్ విధానంలో రాతపరీక్ష నిర్వహిస్తారు. ఇంటర్ మొదటి సంవత్సరం, చివరి సంవత్సరం నుంచి 100 శాతం సిలబస్‌తో పరీక్ష నిర్వహించనున్నారు. ఇంగ్లిష్, తెలుగు, ఉర్దూ మూడు భాషల్లో ఎప్‌సెట్ పరీక్ష నిర్వహించనున్నారు. ఇందులో మ్యాథమెటిక్స్/ బయాలజీ నుంచి 80 ప్రశ్నలు- 80 మార్కులు, ఫిజిక్స్ నుంచి 40 ప్రశ్నలు-40 మార్కులు, కెమిస్ట్రీ నుంచి 40 ప్రశ్నలు-40 మార్కులు. ప్రతిప్రశ్నకు ఒకమార్కు ఉంటుంది. పరీక్షలో నెగెటివ్ మార్కులు ఉండవు. ఇంటర్ మొదటి సంవత్సరం, చివరి సంవత్సరం నుంచి 100 శాతం సిలబస్‌తో పరీక్ష నిర్వహించనున్నారు. ఇంగ్లిష్, తెలుగు, ఉర్దూ మూడు భాషల్లో ఎప్‌సెట్ పరీక్ష నిర్వహించనున్నారు. తెలంగాణ ఎప్‌సెట్ దరఖాస్తు ప్రక్రియ ఆలస్యరుసుముతో ఏప్రిల్ 24 వరకు కొనసాగనుంది. ఏప్రిల్ 18 వరకు రూ.2500 ఆలస్యరుసుముతో, ఏప్రిల్ 19 నుంచి 24 వరకు రూ.5000 ఆలస్యరుసుముతో దరఖాస్తులు సమర్పించవచ్చు.

# అమరవీరుల స్ఫూర్తితో ఆదివాసుల అభివృద్ధి

మొదటిపేజీ తరువాయి..

పంచాయితి రాజ్, మహిళా శిశు సంక్షేమ శాఖ , గ్రామీణాభివృద్ధి శాఖ, గ్రామీణ నీటి సరఫరా మంత్రి సీతక్క, ఆదిలాబాద్ ఎంపీ గొడం నగే ష్, ఎమ్మెల్సీ దండే విఠల్, మంచిర్యాల శాసన సభ్యులు ప్రేమ్ సాగర్, ఖానాపూర్ ఎ మ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్, ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, ఉట్నూర్ ఐటిడిఏ ప్రాజెక్టు అధికారిణి ఖుష్బూగు ప్తా, మాజీ కేంద్రమంత్రి వేణు గోపాలచారి, మాజీ ఎంపీ సోయం బాపూరావు, మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు, జిల్లా సార్ మేడీ లు, తదితరులు ఘనంగా నివాళులర్పించారు. ప్రతీ సంవత్సరం ఏప్రిల్ 20 న అమరవీరుల సంస్కరణ సభ లు నిర్వహించడం జరుగు తుందనని ప్రకటించారు. ప్రభుత్వం అధికారికంగా అమ రవీరుల సంస్మరణ సభ నిర్వ హించడంతో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు



చేశారు. ఎలాంటి ఆంక్షలు లేకపోవడం వల్ల ఆదివాసి గిరిజనులు పెద్ద ఎత్తున తరలివచ్చి ఘనంగా నివాళులర్పించారు.మొదటి సారిగా ఈ ఏడాది ఏప్రిల్ 20 న అధికారికంగా ఈ కార్యక్ర మం నిర్వహించారు. దీంతో గిరిజనులు హర్షం వ్యక్తం చేశారు. అంతేకాకుండా సభలో పలువురు గిరిజన సంఘాల నాయకులు గిరిజనుల సమస్యలను లేవనెత్తారు. అడవికి ఆదివాసి గిరిజనులకు అవినాభావ సంబంధం ఉందని కొందరు ఆదివాసులను అడవి నుంచి విడగొట్టేందుకు కుట్ర పన్నుతున్నారని దీనిని విరమించుకోవాలని ఆదివాసి గిరిజనులను అభివృద్ధి పరచాలని కోరారు. కొన్ని అటవీ ఇబ్బందులు ఉన్నాయని వాటిని తొలగించి ఆదివాసి గిరిజనులకు స్వేచ్ఛ గా జీవించేందుకు కృషి చేయా లని కోరారు. భూమికోసం భుక్తి కోసం విముక్తి కోసం పోరాడి అమరులైన కుటుంబాలను అన్ని విధాలుగా ఆదుకోవాలని ఇంటికో ఉద్యోగం ఐదు ఎకరాల వ్యవసాయ భూమి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రతి గిరిజన గ్రామానికి రోడ్డు సౌకర్యం కల్పించాలని కోరారు. సోలార్ విద్యుత్ వల్ల తమకు విద్యుత్ సౌకర్యం కల్పించాలని లేదా త్రి ఫేస్ కరెంటు సౌకర్యం కల్పించి నీటి వసతిని కల్పించినట్లయితే తా ము వ్యవసాయం చేసుకొని జీవించ గలుగుతామని పేర్కొ న్నారు. 1981లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం పాసవికంగా అమాయక ఆదివాసి గిరిజనులపై కాల్పులు జరిపించి అనేక మందిని పొట్టన పెట్టుకుందని అయితే ప్రభుత్వం కొందరిని మాత్రమే గుర్తించిందని మళ్లీ సర్వే నిర్వహించి మృతి చెందిన వారందరినీ గుర్తించి వారి కుటుంబాలని ఆదుకోవాలని కోరారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం, విముక్తి కోసం జాతి ప్రజల ప్రయోజనం కొరకు పోరాడిన 1981 ఏప్రిల్ 20 న ఇంద్రవెల్లిలో జల్, జంగల్, జమీన్ కోసం అడవి బిడ్డల సమావేశంలో పోలీసులు జరి పిన కాల్పుల్లో అమరుల య్యా రని 44 సంవత్సరాల క్రితం ఇ క్కడ జరగరాని ఘటన జరిగిందని, ఇది దురదృష్టకరమైన ఘటన జరిగిందని, అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇంద్రవెల్లి అమరవీరులను స్మరించుకునేందుకు పీసీసీ అధ్యక్షుడిగా ఉన్నప్పుడు ఇంద్ర వెల్లి ఆమరవీరుల స్థూపం నుం చే ఎన్నికల శంఖారావం పూరిం చారని, కాంగ్రెస్ అధికారంలో రాగానే అమరవీరుల స్థూపా న్ని, స్మృతి వనంగా తీర్చిదిద్దు తానని హామీ ఇచ్చారన్నారు. ఇందుకనుగుణంగా అధికారం లోకి రాగానే కోటి రూపాయలు మంజూరు చేయడం జరిగింద న్నారు. స్థూపం చుట్టూ ప్రహరీ గోడ, సీసీ రోడ్డు నిర్మాణం, గెస్ట్ రూమ్, స్మృతివనం పనులు చే పట్టడం జరుగుతున్నదని ఆ న్నారు. ఈ సందర్భంగా అమ రులైన 15 మంది కుటుంబా లకు 10 లక్షల చొప్పున ఆర్థిక సహాయం అందించడం జరిగిం దనీ, కొందరికి మోడల్ ఇందిర మ్మ ఇళ్లతో పాటు రూ.1.5 కోట్లతో ట్రైకార్ ద్వారా వివిధ రుణాలను అందించడం జరిగిందనీ, మిగితా వారికి కూడా త్వరితగతిన అందించాలని ఐటిడిఏ పిఓ కు మంత్రి సీతక్క సూచించారు. ఐటీడీఏ పీవో ఆద్వర్యంలో ఒక కమిటి ఏ ర్పాటు చేసి ఈ ఘటనలో చని పోయిన వారి వివరాలను సేక రించి న్యాయం చేస్తామని, అ లాగే ఇప్పుడు గుర్తించిన కు టుంబాలలో అర్హులైన వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించేం దుకు చొరవ తీసుకుంటామని అన్నారు.ఐటీడీఏ ల పనితీరు మరుగున పడ్డాయని, 29 శాఖ లకు సంబంధించి బలోపేతం చేయడానికి కృషి చేస్తామని అన్నారు. ట్రైబల్ ఏరియాలో చెక్ డ్యాం లు నిర్మించాలని, సో లార్ ద్వారా విద్యుత్ ను అం దించేందుకు కృషి చేయడం జరుగుతుందనీ, అలాగే వడ్డీలేని రుణాలు 23 కోట్ల రూపా య లు స్వయం సహాయక సం ఘా లకు అందించడం జరిగిందనీ, 22 కోట్లు వడ్డీ చెల్లించిన వారికి తిరిగి ఇవ్వడం జరిగిందని ఆ న్నారు. ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు గూడెం నగేష్ మాట్లాడుతూ కేంద్రం విడుదల చేసిన నిధులను ఐటిడిఏ లకు అందించాలని గతంలో కేంద్ర ప్రభుత్వం ప్రతి గ్రామంలో సోలార్ విద్యుత్ ఏర్పాటు చేసేందుకు ప్రయత్నిం చిందని అందుకు రాష్ట్ర ప్రభు త్వం నిరాకరించిందని, తిరిగి ఈసారి కేంద్రం అందిస్తున్న సో లార్ విద్యుత్ వ్యవస్థను పున రుద్ధరిస్తామని హామీ ఇవ్వడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. మాజీ ఎంపీ సోయం బాపూరావు మాట్లాడుతూ ఇంద్రవెల్లి ఘటన భూమి కోసం భుక్తి కోసం విముక్తి కోసం జరి గిందని, అయితే అధికారులు అమరవీరుల స్తూపం వద్ద జల్ జంగల్ జమీన్ కోసం అమరు లైనట్లు బోర్డును పెట్టారని, ఆ నినాదం కేవలం కొమరం భీమ్ కు మాత్రమే వర్తిస్తుందని ఇంద్ర వెల్లి ఘటన కు వర్తించదనిఅది తీసివేసి భూమికోసం భు క్తి కోసం విముక్తి కోసం పోరాడి అమరులైన వీరుల స్థూపం అని మరో బోర్డును పెట్టాలని ఆయన సూచించారు. మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు, ఎమ్మె ల్సీ దండే విట్టల్, జిల్లా సార్ మేడి దుర్గా రావు పటేల్, తు డుం దెబ్బ రాష్ట్ర కో కన్వీనర్ గూడెం గణేష్ తదితరులు మాట్లాడుతూ ఇంద్రవెల్లి అమ రవీరుల ఆశయాలు నెరవేర్చేం దుకు పాలకులు కృషి చేయాల ని కోరారు. 44 ఏళ్ల తర్వాత ఇంద్రవెల్లిలో స్వేచ్ఛగా ఆదివా సి గిరిజనులు సంస్మరణ సభ నిర్వహించు కోవడం పట్ల వా రు హర్షం వ్యక్తం చేస్తూ ప్రభు త్వానికి కృతజ్ఞతలు తెలిపారు. అంతకుముందు ఉట్నూర్ లోని కేబి కాంప్లెక్స్ వైటిసిలో హెవి మోటార్ వెహికల్ శిక్షణ కార్యక్రమంలో మంత్రి పాల్గొని వెహికల్ ను జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం టిడ బ్లుపి ఎస్ దేవుగూడలో విద్యా ర్థుల సౌకర్యార్థం బెంచీలను రిబ్బన్ కట్ చేసి ప్రారం భించా రు. ఏఎచ్ ఏఎస్ జి ఇంద్రవెల్లి లో గిరిజన శిక్షణ సహాయం, స్టీమ్ సైన్స్ ల్యాబ్ ప్రారంభో త్సవం, శిశు బెంచిల పంపిణీ ఉచిత ప్రవేశ పత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులనద్దేశించి మాట్లా డు తూ వేసవి సెలవుల్లో సమ యం వృథా చేయకుండా గం టపాటు చదువు పై శ్రద్ధ వ హించాలని, అన్ని రంగాల్లో రాణించేందుకు పట్టుదలతో ముం దుకు వెళ్లాలని, అనుకున్న ల క్ష్యాలను సాధించాలని అన్నా రు.

## నేటి నుంచి భారత్‌లో జేడీ వాన్స్ పర్యటన

మొదటిపేజీ తరువాయి..

మోదీ నాయకత్వం వహించే భారత బృందంలో విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్, జాతీయ భద్రతా సలహాదారు (ఎన్ఎస్ఏ) అజిత్ దోబాల్, విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ, అమెరికాలోని భారత రాయబారి వినయ్ మోహన్ క్వాత్రా పాల్గొంటారని సమాచారం. చర్చల అనంతరం



ప్రధానమంత్రి వాన్స్‌తో పాటు ఆయన వెంట ఉన్న అమెరికన్ అధికారులకు మోదీ విందు ఇవ్వనున్నారు.వాన్స్ కుటుంబం ఢిల్లీలోని ఐటీసీ మౌర్య షెరటన్ హోటల్‌లో బస చేయనున్నారు. సోమవారం రాత్రి జైపూర్‌కు బయల్దేరనున్నారు. ఏప్రిల్ 22న వాన్స్ బృందం పలు చారిత్రక ప్రదేశాలను సందర్శించనుంది. వాటిలో యునెస్కో ప్రపంచ వారసత్వ ప్రదేశంగా గుర్తించిన అంబర్‌కోట కూడా ఉంది. ఆ తర్వాత మధ్యాహ్నం జైపూర్‌లోని రాజస్థాన్ అంతర్జాతీయ కేంద్రంలో జరిగే సభలో వాన్స్ ప్రసంగించనున్నట్లు అధికారులు తెలిపారు. డొనాల్డ్ ట్రంప్ పరిపాలనలో భారతదేశం%-%అమెరికా సంబంధాలపై వాన్స్ ప్రసంగించనున్నట్లు తెలుస్తోంది.అమెరికా ఉపాధ్యక్షుడు, ఆయన కుటుంబం ఏప్రిల్ 23 ఉదయం ఆగ్రాకు వెళ్లే అవకాశం ఉంది. ఆగ్రాలో వారు తాజ్ మహల్‌తోపాటు వివిధ భారతీయ కళాఖండాలను ప్రదర్శించే బహిరంగ ఎంపోరియం అయిన శిల్పగ్రామ్‌ను సందర్శిస్తారు. ఆగ్రా పర్యటనను ముగించిన తర్వాత వాన్స్ కుటుంబం ఏప్రిల్ 23 జైపూర్‌కు తిరిగి వస్తారు. లగ్జరీ హోటల్ రాంబాగ్ ప్యాలెస్‌లో వారు బసచేయనున్నారు. 24న జైపూర్ నుంచి అమెరికాకు బయల్దేరుతారు.వాన్స్ ఉపాధ్యక్ష పదవి చేపట్టిన అనంతరం జేడీ వాన్స్ భారత్‌కు రావడం ఇదే మొదటిసారి. ఆయన సతీమణి ఉష తెలుగమ్మాయి అనే విషయం తెలిసిందే.ఉషా చిలుకూరి అమెరికాలో పుట్టి పెరిగిన తెలుగమ్మాయి. ఆమె పూర్వీకులది ఆంధ్రప్రదేశ్‌లోని కృష్ణా జిల్లా పామర్రుకి దగ్గర్లోని ఓ కుగ్రామం. తల్లిదండ్రులు రాధాకృష్ణ, లక్ష్మి 1970ల్లోనే అమెరికాకు వలస వెళ్లారు. వీళ్ల ముగ్గురు సంతానంలో ఉష ఒకరు. యేల్ లా స్కూల్‌లో ఉషా, జేడీ వాన్స్ తొలిసారి కలుసుకున్నారు. ఈ క్రమంలోనే ఒకరినొకరు ఇష్టపడి.. 2014లో హిందూ సంప్రదాయం ప్రకారం వివాహం చేసుకున్నారు. వీరికి ముగ్గురు సంతానం. భర్త విజయంలో ఉష కీలక పాత్ర పోషించారు. అమెరికా సెకండ్ లేడీ హోదాలో తన పూర్వీకుల దేశానికి రావడం ఆమెకు ఇదే తొలిసారి.

# హైదరాబాద్‌కు ఎకో టౌన్

మొదటిపేజీ తరువాయి..

న్యూ కెమికల్ ట్రేడింగ్, అమితా హెూల్డింగ్స్ సంస్థలతో తెలంగాణ ప్రభుత్వం ఒప్పందాలు చేసుకుంది. సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో లెటర్స్ ఆఫ్ ఇంటెంట్ పై తెలంగాణ ప్రభుత్వ అధికారులు, కంపెనీల ప్రతినిధులు సంతకాలు చేశారు. కిటాక్యూష మాదిరిగా హైదరాబాద్‌ను శుభ్రమైన, సుస్థిర నగరంగా తీర్చిదిద్దడంలో భాగంగా ఈ ఒప్పందాలు జరిగాయి. ఒకప్పుడు పారిశ్రామిక కాలుష్యంతో ఇబ్బందులు పడ్డ జపాన్ నగరం కిటాక్యూష ఇప్పుడు ప్రపంచంలోని పరిశుభ్రమైన నగరాల్లో ఒకటిగా ఎలా మారిందో మేయర్ టేకుచి రాష్ట్ర ప్రతినిధులకు వివరించారు. తమ అనుభవాలు, పర్యావరణ పరిరక్షణకు చేపట్టిన ఆవిష్కరణలు, సాంకేతిక పరిజ్ఞానాన్ని రాష్ట్రంతో పంచుకునేందుకు కోరగా వారు అంగీకరించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, సుస్థిరత ఇకపై ఐచ్ఛికం కాదు అవసరం అని ఆయన అభిప్రాయపడ్డారు. ఉపాధి కల్పన, అభివృద్ధి, సంపద సృష్టితో పాటు పర్యావరణ పరిరక్షణకు తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. హైదరాబాద్‌లో ఎకో టౌన్ డెవలప్ చేయటం ద్వారా భవిష్యత్తు తరాలకు ఆహ్లాదకరమై వాతావరణాన్ని అందించగలమని ధీమా వ్యక్తం చేశారు. ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. పరిశ్రమల అభివృద్ధికి తెలంగాణ అత్యంత అనుకూలమైన రాష్ట్రం అన్నారు. ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు, నైపుణ్యం కలిగిన శ్రామిక శక్తితో పాటు కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న పారదర్శక పాలనతో జపాన్ కంపెనీల పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపుతున్నాయని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇన్వెస్టర్లు, సంస్థలకు అనువైన వాతావరణాన్ని కల్పిస్తుందన్నారు. హైదరాబాద్%-% కిటాక్యూష రెండు నగరాల మధ్య విమాన ప్రయాణ ఏర్పాటు చేయాలనే ఈ సందర్భంగా చర్చకు వచ్చింది. హైదరాబాద్‌లో జపనీస్ భాషా పాఠశాల ఏర్పాటు చేసే ప్రతిపాదనను సీఎం రేవంత్ రెడ్డి ప్రస్తావించారు. జపాన్‌లో యువ శక్తి అవసరం ఎక్కువగా ఉంది. మన యువతకు జపనీస్ భాషపై నైపుణ్యం కలిగిస్తే, అంతర్జాతీయంగా వారికి ఉద్యోగావకాశాలు లభిస్తాయని రేవంత్ రెడ్డి అన్నారు.

ఈ పర్యటనలో భాగంగా తెలంగాణ ప్రతినిధుల బృందం మురాసాకి పునరుజ్జీవన ప్రాజెక్టును సందర్శించింది. గతంలో కాలుష్య కేంద్రంగా ఉన్న ఈ నది, పరిశుభ్రమైన నదీతీరంగా మారిన తీరును తెలంగాణ నేతలు, అధికారులు ప్రత్యక్షంగా పరిశీలించారు.




## అదిలాబాద్ జిల్లా కలెక్టర్‌కు ఉత్తమ కలెక్టర్‌గా అవార్డు

మొదటిపేజీ తరువాయి..

ప్రజాస్వా మ్య పరిపాలన ఉత్తమ పుర స్కారం 2024లో దేశంలోని టాప్ 5 ఆస్పిరేషనల్ బ్లాకుల లో ఒకటిగా ఎంపికైంది. దేశం లో 426 ఆస్పిరేషనల్ బ్లాకుల లో నార్నూర్ అద్భుతమైన వి జయాలను ప్రదర్శించి టాప్5 గుర్తింపును సాధించింది. ఈ దేశస్థాయి పురస్కారం పరిపా లన అభివృద్ధిలో అద్భుతమైన పనిని సొంతం చేసుకున్న వారి కి ఇవ్వబడుతుంది.ఏప్రిల్ 20 22 నుంచి డిసెంబర్ 2024 వ రకు చేపట్టిన ముఖ్యమైన అభి వృద్ధి పనులపై మదింపు చే స్తుంది. ఈ అవార్డు ప్రధానంగా ఆరోగ్యం, పోషణ, విద్య, వ్యవ సాయం, సామాజిక అభివృద్ధి , మౌలిక వసతులలో కొలిచే పురోగతి పై దృష్టి పెట్టింది. అన్ని 5 ప్రధాన అంశాల్లో సమగ్ర అభి వృద్ధి సాధించినందుకు నార్నూ ర్ ప్రత్యేకంగా గుర్తించబడింది. మదింపు ప్రక్రియ అనేక దశలు గా జరుగుతుంది. మొదట, ప రిపాలన సంస్కరణలు, ప్రజా దర్యాప్తు శాఖ (డిఏఆర్ పిజి) పట్ల సీనియర్ అధికారులతో సమగ్ర పరిచయం ద్వారా వివరణాత్మక ప్రదర్శనను ఇవ్వడం జరిగింది. ఆ తర్వాత, డి ఏ ఆర్ పి జి అధికారులు నార్నూ ర్ బెనిఫిషియరీలతో ప్రత్యక్షం గా మాట్లాడి వాటి పై గ్రౌండ్ స్థా యిలో ప్రభావం తెల్చుకునే ఒక ప్రత్యేక కాల్ సెంటర్ రౌండ్ నిర్వహించారు.మూడవ దశలో, అదనపు కార్యదర్శి స్థాయి ఇ ద్దరు అధికారులు నార్నూర్ ను సందర్శించి, పథకాలు ఎలా అ మలవుతున్నాయి, బ్లాక్ అంత టా వాటి ప్రభావాన్ని అంచనా వేసి భాగస్వాములతో సమావే శమయ్యారు. చివరగా, ఈ ప ర్యవేక్షణ తర్వాత కేబినెట్ కార్యదర్శి ఆధ్వర్యంలో ఉన్నత స్థాయి మదింపు జరిగింది. వివి ధ దశల సమగ్ర మదింపు త ర్వాత, నార్నూర్ బ్లాక్ ఏబిపి కింద టాప్ 5 బ్లాకులుగా ప్రక టించబడింది, సమగ్ర సుస్థిర అభివృద్ధి కొరకు ఒక ప్రామాణి క బలంగా నిలిచింది. జిల్లా కలెక్టర్ రాజర్షి షా,కృషి ఎంతో ఉంది. ఆయన తన దూరదర్శి తమైన నాయకత్వంతో అహ ర్నిశలు కష్టపడి, క్రింది స్థాయి అధికారులకు దిశ నిర్దేశం చే స్తూ నార్నూర్ బ్లాక్ అద్భుత మైన మార్పు ప్రగతి సాధించ డంలో జిల్లా కలెక్టర్ క్రియాశీలక పాత్ర ఉండడం మూలంగా ప్రధానమంత్రి ప్రజాస్వామ్య పరిపాలన ఉత్తమ పురస్కారా నికి ఎంపికయ్యారు. కలెక్టర్ మార్గదర్శకత్వంలో నార్నూర్ అనేక కీలక రంగాలలో ప్రగతిని సాధించింది. ఇందులో గర్భిణీ , శిశు ఆరోగ్యం, అంగన్వాడి కేం ద్రాల్లోని చిన్నారుల లో పోషకా హార లోపాన్ని గుర్తించి సరైన పౌష్టికాహారం అందించి పెరుగు దల పర్యవేక్షించడం, ప్రాథమిక శిశు సంరక్షణ, విద్యా ఫలి తా లు, డిజిటల్ , ఆర్థిక చేర్పు, గిరిజన విద్యార్థుల సంక్షేమం (మోవా లడ్డు ద్వారా) సహజ వ్యవసాయం, మూడు దశల వ్యవసాయం, చెక్ డ్యామ్స్ ని ర్మాణం, స్వయం సహాయక సంఘాలకు బ్యాంక్ లింకేజ్ ద్వారా రుణాలు అందించడం, ఐసిటి ఇంటర్వెన్షన్స్ (నార్నూర్ మానిటరింగ్ యాప్, వెబ్సైట్) మోడల్ %జూజ% సెంటర్, వంటి నూతన ఆలోచనల ద్వారా జీ వనోపాధి లో మంచి పురోగతి సాధించింది. ప్రభుత్వ సహకా రంతో పాటు , అనేక ఆసక్తి ఎన్ జి వోలు తమ వంతు భా గస్వామ్యం చేయడం వారు అందించిన, సిఎస్ ఆర్ ఫం డింగ్ ద్వారా అభివృద్ధి కార్యక్ర మాలు చేపట్టడం ముఖ్యంగా నార్నూర్ బ్లాక్ మరింత సుస్థిర అభివృద్ధిని అందించింది.ప్రజా భాగస్వామ్యం,తో ఈ విజయా న్ని సొంతం చేసుకుంది. డేటా ఆధారిత తో అభివృద్ధికి చే యూత నివ్వడం లో సమగ్ర అభివృద్ధి దృఢమైన నిదర్శనం గా నిలవడం తో దేశ వ్యాప్తం గా మారుమూల ఉన్న నార్నూ ర్ బ్లాక్ దేశ వ్యాప్తంగా మార్పు తీసుకొచ్చే ఇతర ఆస్పరేషనల్ బ్లాకుల కోసం ఒక ప్రేరణగా నిలిచింది.ఈ సందర్భంగా జి ల్లా కలెక్టర్ రాజర్షి షా మాట్లా డుతూ కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం, రాష్ట్ర పంచాయతీ రాజ్, మహిళా శిశు సంక్షేమ శా ఖ జిల్లా ఇంఛార్జి మంత్రి సీత క్క,జిల్లా పార్లమెంటు సభ్యులు గొడెం నగేష్, ఎమ్మెల్యేలు, శాసనమండలి సభ్యులు, ఐటీడీ ఏ ప్రాజెక్ట్ అధికారి ఖుష్బూగు ప్తా, ఆయా శాఖల జిల్లా అధి కారులు, జిల్లా ఆకాంక్షిత నా ర్నూర్ బ్లాక్ సంబంధిత అధికా రులు, ఆకాంక్షిత బ్లాక్ ప్రతినిధి రాహుల్, డివిజనల్ మండల్ , గ్రామ అధికారులు, నార్నూర్ మండల్ ప్రజా ప్రతినిధులు, గ్రామ పటేళ్ల సహకారంతో ఈ అవార్డు లభించిందని, ఈ సం దర్భంగా సహకరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలి పారు.

## తెలంగాణ ఆర్టీసీలో ఖాళీలను భర్తీ చేస్తాం

మొదటిపేజీ తరువాయి..

అనుమతి ఇచ్చినట్టు తెలిపారు. త్వరలోనే 3,038 ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఇస్తామని చెప్పారు. వీటిలో 2 వేల డ్రైవర్ పోస్టులు, 743 శ్రామిక్ ఉద్యోగాలతోపాటు పలు పోస్టులు ఉంటాయని వెల్లడించారు.డ్రైవర్ పోస్టులు%-% 2000 శ్రామిక్ %-%743 డిప్యూటీ సూపరింటెండెంట్ (ట్రాఫిక్) %-% 84 డిప్యూటీ సూపరింటెండెంట్ (మెకానికల్) %-% 114 డిపో మేనేజర్/అసిస్టెంట్ ట్రాఫిక్ మేనేజర్ %-% 25 అసిస్టెంట్ మెకానికల్ ఇంజనీర్ %-% 18 అసిస్టెంట్ ఇంజనీర్ (సివిల్) %-% 23 సెక్షన్ ఆఫీసర్ ( సివిల్) %-% 11 అకౌంట్ ఆఫీసర్స్ %-% 6 మెడికల్ ఆఫీసర్స్ జనరల్ %-% 7 మెడికల్ ఆఫీసర్స్ స్పెషలిస్ట్ %-% 7 ఈ పోస్టులకు త్వరలోనే నోటిఫికేషన్ ద్వారా భర్తీ చేయనుంది. ఇప్పటికే ప్రభుత్వం నిరుద్యోగులకు పెద్దపీట వేస్తూ దాదాపు 60 వేలకుపైగా ఉద్యోగాలను భర్తీ చేసిందని పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. ఇప్పుడు మరోసారి భారీస్థాయిలో ఉద్యోగాల నోటిఫికేషన్లు క్యాలండర్ ప్రకారం విడుదల చేయనుందని నిరుద్యోగులు సద్వినియోగం చేసుకొని బాగా ప్రిపేర్ కావాలని సూచించారు. ఆర్టీసీలో సుదీర్ఘ కాలం తర్వాత ఉద్యోగాల భర్తీ జరుగుతుండడంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మంత్రి పొన్నం ప్రభాకర్ ధన్యవాదాలు తెలిపారు. గతంలో ఆర్టీసీ ఉద్యోగాలు భర్తీ చేయాలని భావించినప్పుడు ఎస్సీ వర్గీకరణ ప్రక్రియ కొనసాగుతుండటంతో ఈ నోటిఫికేషన్ ఆలస్యమైందని.. ఇప్పుడు ఎస్సీ వర్గీకరణ పూర్తి కావడంతో ప్రజా పాలన ప్రభుత్వం భారీగా ఉద్యోగ నియామకాలు చేపట్టేందుకు సిద్ధమయ్యిందని పేర్కొన్నారు.రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా పాలన ప్రభుత్వం ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణం అందిస్తుందని దీని ద్వారా ఆర్టీసీలో మహిళా ప్రయాణికుల సంఖ్య భారీగా పెరిగిందని మంత్రి పొన్నం తెలిపారు. ఇప్పటి వరకు ఆర్టీసీలో 165 కోట్ల మంది మహిళలు ఉచితంగా ప్రయాణించారని, తద్వారా వారు 5500 కోట్ల రూపాయలు ఆదా చేసుకున్నారని వెల్లడించారు.

## పలు అభివృద్ధి కార్యక్రమాల్లో మంత్రి సీతక్క కలసి పాల్గొన్న ఖానాపూర్ ఎమ్మెల్యే బొజ్జు పటేల్



**నిర్మల్(ఖానాపూర్)ఏప్రిల్20 (ప్రజాజ్యోతి) :** ఖానాపూర్ నియోజకవర్గం లోని ఉట్నూర్ మండలంలోని కేబీ కాంప్లెక్స్ లోని యూత్ ట్రైనింగ్ సెంటర్ యందు గిరిజన నిరుద్యోగుల కోసం ఐటిడిఎ టిజీఎస్ఆర్టీసి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన హెవీ మోటార్ వెహికల్ శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా ఇంచార్జి మంత్రి సీతక్క గారు ప్రారంభించారు.అదే విధంగా దేవుగూడ టిడబ్ల్యూపిఎస్ విద్యార్థుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన బెంచిలను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మంత్రి సీతక్కతో కలసి ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ పాల్గొన్నారు.పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ,ఎంపీ, ఐటిడిఎ పిఓ,ఆదిలాబాద్ ఎస్పీ, ఏఎస్పీ, సబ్ కలెక్టర్, అధికారులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## స్టెమ్ సైన్స్ ల్యాబ్‌ను ప్రారంభించిన మంత్రి సీతక్క ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్





**నిర్మల్ ప్రతినిధి ఏప్రిల్ 20( ప్రజా జ్యోతి) :** గిరిజన విద్యార్థులకు మెరుగైన విద్య అందించేందుకే కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నామని మంత్రి సీతక్క అన్నారు ఖానాపూర్ నియోజకవర్గం లోని ఇంద్రవెల్లి మండల కేంద్రంలో ప్రభుత్వ ఆశ్రమ ఉన్నత పాఠశాలలో స్టెమ్ సైన్స్ ల్యాబ్ ను జిల్లా ఇంచార్జి మంత్రి వర్యులు సీతక్క ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ తో కలసి ప్రారంభించారు అత్యధునిక టెక్నాలజీను ఉపయోగించి, విద్యార్థులకు ప్రయోజకులుగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వాలు కసరత్తు చేస్తున్నాయని తెలిపారు.అనంతరం విద్యార్థులకు సర్టిఫికెట్లను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సి, ఎంపీ,నగేష్ ఐటిడిఎ పిఓ, సబ్ కలెక్టర్, అధికారులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



**రామకృష్ణాపూర్, ఏప్రిల్ 19,(ప్రజాజ్యోతి) :** క్యాతనపల్లి మున్సిపాలిటీ పరదిలోని 14వ వార్డ్ పోచమ్మ బస్తీ ఏరియాకు చెందిన భవన నిర్మాణ కార్మికుడు పానుగంటి వెంకటేష్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. వారిది నిరుపేద కుటుంబం కావడంతో పట్టణ భవన నిర్మాణ కార్మిక సంఘం సభ్యులందరూ కలిసి 17 వేల 7 వందల రూపాయలను మృతి చెందిన వెంకటేష్ కుటుంబ సభ్యులకు ఆదివారం సంఘం గౌరవ అధ్యక్షుడు గాండ్ల సమ్మయ్య, అధ్యక్షుడు జీలకర్ర రాయమల్లు చేతుల చేతుల మీదుగా అందజేసి మానవత్వం చాటుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆ కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని హామీ ఇచ్చి మనోధైర్యం కల్పించారు. ప్రభుత్వ పరంగా అన్ని విధాలుగా ఆదుకుంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఎర్రబెల్లి రాజేష్, సంగ రవికుమార్, భవన నిర్మాణ కార్మిక సంఘం జనరల్ సెక్రెటరీ గొప్ప శంకర్, ట్రెజరరీ కత్తెర సతీష్, సభ్యులు బాదావత్ రాజు, ముంత శ్రీనివాస్, కల్లేపల్లి ప్రసాద్, బొబ్బిలి వీరస్వామి, చొప్పరి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంద్రవెల్లి మృత వీరులకు సిపిఐ ఎం ఎల్ రెడ్ స్టార్ అరుణారుణ జోహార్లు




**కుంరంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి 20( ప్రజా జ్యోతి) :** మావ నాటే మావ రాజ్ మా ఊరిలో మా రాజ్యం, అంటూ ఆత్మగౌరవ పోరాటం సాగిస్తున్న ఆదివాసీ బిడ్డలపై 1981,ఏప్రిల్ 20న ఇంద్రవెల్లి ఆదివాసీల సభను మరో జాలియన్ వాలా బాగ్ గా చేసారు, నాటి పాలకులు దోపిడీ దారుల మాటలు విని, వారికి వంతు పడుతూ ఆదివాసీలపై పోలీసులతో కాల్పులు జరిపించి అనేక మంది ప్రాణాలు తీశారు. ఇంద్రవెల్లి లో తమ పూర్వీకులను స్తూపం వద్ద స్మరించు కోవడానికి /నివాళులు అర్పించడానికి నేటికీ అనేక ఆంక్షలు ఉన్నాయి. ఎన్ని అ%ళి%క్షలు పెట్టిన, కాలినడకనైనా వచ్చి ఆదివాసీలు నేటికీ ఈ రోజు తప్పకుండ అక్కడికి చేరుకొని నివాళులు అర్పించడం వాళ్ళ సహసానికి నిదర్శనం, ఆదివాసీ అమర వీరులకు జోహార్లు

## పన్నాల మణిదీప్ (బన్నీ) జయంతి సందర్భంగా వారి జ్ఞాపకార్థంగా సాయి భోజన్ పంపిణీ



**బెల్లంపల్లి, ఏప్రిల్ 20 (ప్రజా జ్యోతి) :** మంచిర్యాల జిల్లా//బెల్లం పల్లిలో బాయిజమ్మసాయి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో బెల్లంపల్లి వాస్తవ్యులు పన్నాల మణిదీప్ (బన్నీ) జయంతి సందర్భంగా వారి జ్ఞాపకార్థంగా వారి కుటుంబ సభ్యుల సహకారంతో ఆదివారం మధ్యాహ్నం సాయి భోజన్ అన్న దానం పంచినట్లు సనాతన ధర్మ బాయిజమ్మ సాయి భక్తి ప్రచార ధార్మిక సేవా ట్రస్ట్ వ్యవస్థాపకులు ప్రముఖ విద్యావేత్తలు డాక్టర్ కాంపల్లి శంకర్-రాజేశ్వరి తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని పలు చోట్ల యాచకులకు, మానసిక వికలాంగులకు,వృద్ధులకు, అనాథలకు,రోగులకు, పేదవారికి, అన్నార్తులకు అన్నదానం పంచినట్లు తెలియజేస్తూ, సేవా ట్రస్ట్ ద్వారా ఆకలితో ఉన్నవారిని అతిథి సత్కారంతో ఆదరిద్దాం-అన్నదానంతో తృప్తి పరుద్దాం సేవే లక్ష్యం సేవే మార్గంగా,మానవసేవే మాధవసేవ అనే ఉద్దేశంతో ట్రస్ట్ కొనసాగుతుందని త్రవిద్య, శ్రవిద్య, త్రయాక్షర్ తెలియజేస్తూ ఈ కార్యక్రమంలో సేవా ట్రస్ట్ మేనేజర్ బొద్దున సతీష్ ట్రస్ట్ సభ్యులు,సేవకులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ఎంజెపి బ్యాక్ లాగ్ సెట్ పరీక్షలు



**కుంరం భీం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి, 20( ప్రజా జ్యోతి) :** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా నిర్వహించిన ఎం జె పి బ్యాక్ లాగ్ సెట్ ఆరవ తరగతి నుండి తొమ్మిదవ తరగతుల్లో ఖాళీగా ఉన్న సీట్లకు ప్రవేశ పరీక్ష జిల్లా కేంద్రంలోని మహాత్మ జ్యోతిబాపూలే బాలుర, మహాత్మ జ్యోతిబా పూలే బాలికల, మరియు మహాత్మ జ్యోతిబాపూలే బాలికల గన్నారం పాఠశాలలో నిర్వహించడం జరిగింది. అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీ దీపక్ తివారి, జిల్లా ఇంచార్జ్ విద్యాధికారి, యం ఉదయ్ బాబు, మహాత్మ జ్యోతిబాపూలే గురుకులాల జిల్లా సమన్వయకర్త బి శ్వేత గారి ఆధ్వర్యంలో ఎటువంటి లోటు లేకుండా ప్రశాంతంగా జరిగింది. కాగా హాజరు ఈ విధంగా ఉంది జిల్లావ్యాప్తంగా 900 మంది అప్లై చేసుకున్న గా 815 మంది హాజరయ్యారు అందులో 273 బాలికలు 542 బాలురు మొత్తం 90% హాజరయ్యారు.

## ఆదివాసి గిరిజన దళిత వర్గాల భూములను అక్రమించిన దొరల నుండి వెనక్కి తీసుకునే వరకు తగ్గేదిలేదని మంత్రి సీతక్క కలెక్టర్ సమక్షంలో తేల్చి చెప్పిన ఎమ్మెల్యే బొజ్జు పటేల్



**నిర్మల్ ప్రతినిధి ఏప్రిల్ 20 (ప్రజా జ్యోతి) :** ఖానాపూర్ నియోజకవర్గంలోని ఖానాపూర్ కడం మండలాల్లోని పలు గ్రామాల్లో ఆదివాసి గిరిజన దళితుల భూములను ఆక్రమించిన దొరల భూభాగోతాలను బహిర్గతం చేసి అట్టి భూమినీ వెనక్కు తీసుకునే వరకు తగ్గేది లేదని ఖానాపూర్ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ రాష్ట్ర మంత్రి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్చార్జి మంత్రి ధనసరి అనసూయ సీతక్క జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ సమక్షంలో బహిర్గతం చేశారు శనివారం రాత్రి ఖానాపూర్ మండల ప్రజాపరిషత్ కార్యాలయ ఆవరణలో జరిగిన భూభారతి అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా స్థానిక శాసనసభ్యులు బొజ్జు పటేల్ పలు భూ సమస్యల్ని వెల్లడించారు ధరణి ద్వారా భూ అక్రమ దారులు దొరలు నక్సల్స్ గిరిజన ఆదివాసి ఉద్యమాల్లో ఊరువదిలిన వ్యక్తులు తిరిగి తమ భూములను స్వాధీనం చేసుకున్నారని ఆరోపించారు ఇప్పుడు తెచ్చినా కాంగ్రెస్ ప్రభుత్వ భూభారతి అమలుతో తిరిగి లాక్కున్న భూములను పేదలు పంచేవరకు విశ్రమించేది లేదని అన్నారు ఈ ప్రాంతంలోని కడెం మండల్ బెల్లాల్ గోదారి పరివాహ ప్రాంతాల్లో గల కుర్రు భూమి వందలాది ఎకరాల్లో గిరిజన నుండి లాక్కొని పట్టాలు చేయించుకొని ధరణి పోర్టల్ ద్వారా గత ప్రభుత్వంలో ఉమ్మడి ఆదిలాబాద్ నిర్మల్ జిల్లాలో గల వందల ఎకరాల కుర్రు భూమిని ఇటీవల ఏర్పడిన ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని జగిత్యాల జిల్లా రాయికల్ గ్రామానికి మార్చుకోవడం గిరిజన పొట్టలు కొట్టడమేనన్నారు అలాగే స్వర్గీయ కడెం నారాయణరెడ్డి కి చెందిన మైసంపేట భూములను కడెం ప్రాజెక్టు హరితహారం రిసార్ట్ సైతం ఈ ప్రాంత సీనియర్ రాజకీయ నాయకులు ఓ సామాజిక వర్గానికి చెందిన దొర స్వాధీనంలో ఉన్న భూమిని సైతం వెనక్కి తీస్తామని ఎమ్మెల్యే బొజ్జు పటేల్ ఉద్ఘటించారు పట్టణంలోని మార్కెట్ యార్డ్ పాత గర్ని ప్రాంతంలో గల భూమి తో పాటు ఇతర ప్రాంతాల్లో గల పలు వర్గాలు అక్రతమైన భూములను వెలికి తీసేందుకు మంత్రి సీతక్క జిల్లా కలెక్టర్ అభిలాషఅభినవ్ లతో పాటు రెవెన్యూ అధికారులు సహకరించాలని ఈ సందర్భంగా కోరారు నియోజకవర్గంలోని హెడ్ క్వార్టర్ లో డిగ్రీ కళాశాల ఖానాపూర్ రైతాంగ ఆశాజ్యోతి పోన్కల్ ప్రాంతంలో నిర్మించిన సదర్ మాట్ నుండి 7 కిలోమీటర్ల ప్రత్యేక కెనాల్ నిర్మాణానికి సహకరించాలన్నారు భూభారతి అవగాహన కార్యక్రమంలో మాజీ కేంద్ర మంత్రివర్యులు సముద్రాల వేణుగోపాల చారి ఆర్డిఓ రత్న కళ్యాణి తాసిల్దార్ సుజాత ఎంపీడీవో సునీత మార్కెట్ కమిటీ చైర్మన్ వైస్ చైర్మన్లు భూమన్న మాజీద్ జిసిసి చైర్మన్ తిరుపతి విద్యుత్ గృహ నిర్మాణ వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు

## మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాల ప్రవేశ పరీక్ష కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్





**నిర్మల్ ప్రతినిధి ఏప్రిల్ 20 (ప్రజా జ్యోతి) :** నిర్మల్ జిల్లావ్యాప్తంగా మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలల్లో 6, 7, 8, 9 వ తరగతుల్లో ఏర్పడిన విద్యార్థుల ఖాళీలను భర్తీ చేసేందుకై ఆదివారం జిల్లాలోని నాలుగు పరీక్ష కేంద్రాల్లో ప్రవేశ పరీక్షను ఏర్పాటు చేశారు. నిర్మల్‌లోని జ్యోతిబా పూలే గురుకుల పాఠశాలలో ఏర్పాటుచేసిన గురుకుల ప్రవేశ పరీక్ష కేంద్రాన్ని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పరీక్ష కేంద్రంలో గల వసతులను ఆయన పరిశీలించారు. పరీక్ష కేంద్రంలో సరైన లైటింగ్, మరుగుదొడ్లు, త్రాగునీరు, తదితర వసతులు సక్రమంగా ఉన్నాయో లేదో ఆయన పరిశీలించారు. ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కాగా ఈ పరీక్షకు సంబంధించి మొత్తం 808 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా, 721 మంది విద్యార్థులు హాజరైనట్లు అధికారులు తెలిపారు.

ఈ పరీక్ష కేంద్ర తనిఖీలో డిఈఓ పి. రామారావు, జిల్లా బీసీ సంక్షేమ అధికారి శ్రీనివాస్, డిసిఓ గీత, పర్యవేక్షకులు రమణారెడ్డి, సిఎస్ దశరథ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనిల్ కుమార్, ఉపాధ్యాయులు, ఇతర అధికారులు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఆకెనపల్లి ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా వీడ్కోలు మహోత్సవం









**బెల్లంపల్లి, ఏప్రిల్ 20(ప్రజాజ్యోతి) :** బెల్లంపల్లి మండలంలోని ఆకెనపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో శనివారం వీడ్కోలు మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించినట్లు ప్రధానోపాధ్యాయులు రాజేశ్వరి జేరిపోతుల తెలిపారు. పాఠశాలలో ఐదవ తరగతి చదివి ప్రస్తుత విద్యా సంవత్సరాన్ని పూర్తిచేసుకుని పాఠశాల వదిలి వెళ్తున్న విద్యార్థులకు ఇతర విద్యార్థులు అందరూ కలిసి వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా విద్యార్థుల భాగస్వామ్యంతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించి వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టారు. విద్యార్థుల ఆటపాటలు.. ఉపాధ్యాయుల మంచి మాటలు ఈ మహోత్సవంలో ప్రధాన ఆకర్షణగా నిలిచాయి.

**గొప్ప స్థాయికి ఎదగాలి :** ప్రధానోపాధ్యాయురాలు రాజేశ్వరి జేరిపోతుల మాట్లాడుతూ, విద్యార్థులు ఉన్నత చదువులు చదివి భవిష్యత్తులో గొప్ప స్థానానికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ఎక్కడికి వెళ్లినా క్రమశిక్షణగా మెలుగుతూ మంచి పేరు తెచ్చుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రాజేశ్వరి జేరిపోతుల, ఉపాధ్యాయులు%చ%. జ్యోతి, ఆ. సునీల్ కుమార్, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ తోకల వనిత, విద్యార్థిని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ప్రావిడెంట్ ఫండ్ ప్రకటనపై కాంగ్రెస్ నేతల హర్షం



**ప్రజాజ్యోతి ఏప్రిల్ 20(చెన్నూరు) :** సింగరేణి రిటైర్డ్ కార్మికులకు కేంద్ర ప్రభుత్వం 140కోట్ల రూపాయల ప్రావిడెంట్ ఫండ్ ప్రకటనపై ఆదివారం రోజున కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ, చెన్నూరు మండల మాజీ అధ్యక్షుడు గజ్జెల అంకాగౌడ్ ఆధ్వర్యంలో ఎంపీ గడ్డం వంశీకృష్ణ చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా అంకాగౌడ్ మాట్లాడుతూ, కాకా వెంకటస్వామి వారసత్వాన్ని పునికి పుచ్చుకొని గడ్డం వంశీ కృష్ణ కార్మికుల పక్షాన నిలిచి, పార్లమెంట్ లో రిటైర్డ్ కార్మికుల గోడుపై గలమెత్తి వారి కల సాకారం చేసారని అంకాగౌడ్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అయిత హేమవంత్ రెడ్డి, చెన్నూరు శ్రీధర్, లింగంపల్లి మహేష్, సుల్తాన్, పలువురు కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు.

## స్వీయ రక్షణ ప్రతీ ఒక్కరికీ అవసరమే

### మోయిన్ ఖాన్, కుంపు మాస్టర్ చెన్నూరు



**ప్రజాజ్యోతి ఏప్రిల్ 20(చెన్నూరు) :** ప్రతీ ఒక్కరూ తమను తాము రక్షించుకోనే సామర్థ్యం కలిగి ఉండాలని కుంపు మాస్టర్ మోయిన్ ఖాన్ అన్నారు. ఈ సందర్భంగా ఆదివారం రోజున పట్టణంలోని న్యూ లయోలా హైస్కూల్లో టైగర్ ఫిష్ కుంపు ఆధ్వర్యంలో బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్ నిర్వహించడం జరిగిందని మాస్టర్ మోయిన్ ఖాన్ తెలిపారు. ఇందులో భాగంగా పట్టణానికి చెందిన టీ. పూజిత, బి రమ్య, రంజిత్ లకు బ్లాక్ బెల్ట్ లు ప్రధానం చేశామని, సాధించారని, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డ్రంకెన్ మార్షల్ ఆర్ట్స్ సంస్థకు చెందిన ఎం హరికృష్ణ, అసిస్టెంట్ గ్రాండ్ మాస్టర్ పి ప్రసాద్ వేణు, కుంపు రమేష్ రాజా, సినీ స్టంట్ ఫైటర్ రవి, డ్రంకెన్ మాస్టర్ ఆర్ట్స్ మరియు టైగర్ ఫిష్ సంస్థ నుండి పి తిరుపతి, ఎండి తాజ్ ముజాహిద్ హాజరై విద్యార్థులను అభినందించినట్లు మోయిన్ ఖాన్ తెలిపారు.

## విజేత పాఠశాల 15వ సంవత్సర వార్షికోత్సవం





**నిర్మల్(ఖానాపూర్)ప్రతినిధి ఏప్రిల్ 20 (ప్రజా జ్యోతి) :** ఖానాపూర్ మండలం మస్కాపూర్ శివారులో గలలో గల విజేత పాఠశాల 15వ వార్షికోత్సవం శనివారం రాత్రి పాఠశాల కరస్పాండెంట్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ శ్రీనివాస్ మాట్లాడుతూ మా స్వంత భవనంలో విద్యార్థులకు కార్పోరేట్ స్థాయిలో నాణ్యమైన విద్యను అందిస్తున్నామని అన్నారు. .ఈ కార్యక్రమానికి ముఖ్యదితిగా పలువురు మాట్లాడుతూ, నేటి చిన్నారులే రేపటి పౌరులన్నారు. 15 ఏళ్లుగా విద్యార్థులను పలు ప్రభుత్వ, ప్రైవేట్ రంగాలలో రాణించేలా ప్రోత్సహిస్తున్న కరస్పాండెంట్ శ్రీనివాస్ పాఠశాల సిబ్బంది నీ అభినందించారు. విద్యార్థులు చదువుతోపాటు ఆటపాటల్లో రాణించాలన్నారు. అనంతరం హాజరైన పలువురుకి శాలువాలతో ఘనంగా సన్మానించి,మేమేంటో లు అందజేశారు. ఈ వేడుకల్లో చిన్నారులు చేసిన నృత్యాలు పలువురిని అలరించారు. ప్రముఖ రచయిత షియన్ సంపత్, నిర్మల్ కోర్ట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ వినోద్ రావు టీఎన్జీవో రాష్ట్ర నాయకులు నాగరాజు, డాక్టర్ కిరణ్ కుమార్, పాఠశాల డైరెక్టర్ శ్రీనివాస్, న్యాయవాదులు వెంకట మహేంద్ర, సుమిత్, శివ, ఖాజా, శేఖర్, పాఠశాల ప్రిన్సిపల్ కృష్ణవేణి, నంది రామయ్య, లక్ష్మీ నర్సయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

## సన్న బియ్యం బువ్వ కమ్మగా నచ్చన్ ఎల్లాపూర్‌లో భోజనం చేసిన మంత్రి సీతక్క

### ఎమ్మెల్యే కలెక్టర్ తదితరులు



**నిర్మల్ ప్రతినిధి ఏప్రిల్ 20( ప్రజా జ్యోతి) :** తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం ఇటీవల టెర్ర రేషన్ కార్డు ఉన్న లబ్ధిదారులకు ఉగాది సందర్భంగా సన్నబియాన్ని పంపిణీ చేసిన విషయం విధితమే అయితే నిర్మల్ జిల్లా కడం మండలంలోని నచ్చన్ ఎల్లాపూర్ గ్రామంలో సన్న బియ్యం లబ్ధిదారులు బొడ్డు లావణ్య గంగాధర్ దంపతుల ఇంట్లో రాష్ట్ర మంత్రి సీతక్క స్థానిక ఎమ్మెల్యే బొజ్జు పటేల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, తదితర అధికారులు, ప్రజా ప్రతినిధులతో కలిసి శనివారం రాత్రి భోజనంచేసారు మంత్రి సీతక్క ఈ సందర్భంగా మాట్లాడుతూ ఒక్కొక్కటిగా బడుగు బలహీన వర్గాలకు హామీలు నెరవేర్చడంలో ఒరేయ్ వేద రెడ్డి సర్కార్ కట్టుబడి ఉందని అన్నారు సన్న బియ్యం భోజనం కమ్మగా ఉందని తెలిపారు లబ్ధిదారులు రెగ్యులర్ గా తమ రేషన్ బియ్యాన్ని తెచ్చుకుంటూ, ఇతరులు కూడా వాడే విధంగా చూడాలని బియ్యాన్ని బ్లాక్ మార్కెట్లకు తరలించినట్లయితే చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ అన్నారు.

## క్రైస్తవ కుటుంబాలకు ఈస్టర్ శుభాకాంక్షలుతెలిపిన బి ఆర్ ఎస్ అసెంబ్లీ ఇంచార్జ్ భూక్యా జాన్సన్ నాయక్



**నిర్మల్ (ఖానాపూర్) ప్రతినిధి ఏప్రిల్ 20 (ప్రజా జ్యోతి) :** ఖానాపూర్ పట్టణంలోని సీఎస్ఐ చర్చ్ లో ఈస్టర్ పండుగ సందర్భంగా జరిగిన ప్రార్థనల్లో బీఆర్ఎస్ పార్టీ ఖానాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ భూక్య జాన్సన్ నాయక్ ఆదివారం ఉదయం హాజరై ప్రత్యేక ప్రార్థనలు జరిపారు ఈ పవిత్ర ఈస్టర్ పండుగ సందర్భంగా క్రైస్తవ కుటుంబాలకు నియోజకవర్గ ప్రజలందరికీ, శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా పాస్టర్ జాన్సన్ నాయక్‌ని దీవించారు. పండుగను కుటుంబసభ్యుల సమక్షంలో సంతోషంగా జరుపుకోవాలని, ఈస్టర్ పండుగ యొక్క సారాంశం ఎరిగి మన జీవితాలను ఆ విధంగా మలుచుకొని సంతోషంగా జీవించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక బీఆర్ఎస్ పార్టీ నాయకులు కొక్కుల ప్రదీప్ శ్రవణ్ అజయ్ మనోహర్ రవి తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆవోప ఆధ్వర్యంలో ఉచిత ఆర్థోపెడిక్ వైద్య శిబిరం



**నిర్మల్ ప్రతినిధి ఏప్రిల్ 20(ప్రజా జ్యోతి) :** అవొపా నిర్మల్ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక పెన్షనర్స్ సంఘ భవనం లో ఉచిత ఆర్థోపెడికు వైద్య శిబిరం జరిగింది.హైదరాబాద్ శ్రీకర్ హాస్పిటల్ కు చెందిన డాక్టర్ అన్వేష్ గౌడ్ బృందం 250మంది పలువురికి ఉచితంగాపరీక్షలు ,బి ఎం డి పరీక్షలు నిర్వహించి మందులు అందచేశారు అవొపా బాధ్యులు జొన్న వినోద్,టీ నారాయణ, దయానంద్, అయిత రమణ మంత్రి శ్రీనివాస్, పోలిశెట్టి విలాస్రీమాల, మాధవి, లావణ్య తదితరులు పాల్గొన్నారు. ప్రారంభ కార్యక్రమం లో పెన్షనర్స్ సంఘం అధ్యక్షులు ఎం సి. లింగన్న పాల్గొని అవొపా సేవలను కొనియాడారు.

## ఎంపీ, ముఖ్యమంత్రుల చిత్రపటాలకు క్షీరాభిషేకం



**ప్రజాజ్యోతి ఏప్రిల్ 20(చెన్నూరు) :** చెన్నూర్ మండలం సోమనపల్లి గ్రామంలో కాంగ్రెస్ సేవాదళ్ బృందం ఆధ్వర్యంలో సింగరేణి రిటైర్డ్ కార్మికులు గ్రామస్తులతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎంపీ గడ్డం వంశీకృష్ణ, ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి చిత్రపటాలకు క్షీరాభిషేకం నిర్వహించారు. సింగరేణిలో పదవీ విరమణ పొందిన కార్మికులకు 140 కోట్ల రూపాయల ప్రావిడెంట్ ఫండ్ విడుదల చేయించిన ఎంపీ వంశీకృష్ణకు రిటైర్డ్ కార్మికులు కృతజ్ఞతలు తెలిపారు. సింగరేణి రిటైర్డ్ కార్మికుల సమస్యలను పార్లమెంట్‌లో ప్రస్తావించి, వారి తరపున గళమెత్తిన ఏకైక నాయకుడు గడ్డం వంశీకృష్ణనే అంటూ హర్షం వ్యక్తం చేస్తూ, వారి కృషిని మరువలేమని రిటైర్డ్, కార్మికులు పేర్కొన్నారు.

## శ్రీ స్వయంభూ తిమ్మప్ప స్వామికి వెండి వితరణ



గద్వాల ఏప్రిల్ 20(ప్రజాజ్యోతి ప్రతినిధి):జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలో వెలసిన ఆది శిలా క్షేత్రం శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయానికి రాయచూరు జిల్లా మటుమారి గ్రామానికి చెందిన కీర్తిశేషులు వెంకట్రావు కులకర్ణి జ్ఞాపకార్థం ఆయన సతీమణి వినోదా భాయ్ వారి కుమారులు 250 గ్రాముల వెండిని స్వామివారికి బహూకరించారు.ఆదివారం దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి దేవాలయ చైర్మన్ పట్వారి ప్రహ్లాద రావు,ఈఒ సత్యాచంద్రారెడ్డికి అందజేశారు.అనంతరం వారికి స్వామివారి శేష వస్త్రము బహుకరించారు.

## నేటి ప్రజావాణి రద్దు

గద్వాల ఏప్రిల్ 20 (ప్రజా జ్యోతి ప్రతినిధి):ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి



కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఒక ప్రకటన తెలిపారు.జిల్లాలో ఈ నెల 29 వరకు భూ భారతి చట్టంపై అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నందున ఈనెల 21వ తేదీ (సోమవారం) నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేయడం జరిగింది కలెక్టర్ తెలిపారు.ప్రజలు ఈ విషయాన్ని గమనించి సోమవారం కలెక్టర్ కార్యాలయం వచ్చి ఇబ్బంది పడకూడదని తెలియజేశారు.

## ముగిసిన అగ్నిమాపక శాఖ వారోత్సవాలు





నాగర్ కర్నూల్, ఏప్రిల్ 20(ప్రజా జ్యోతి) అగ్నిమాపకేంద్రం నాగర్కర్నూల్ ఆధ్వర్యంలో ఏప్రిల్ 14 నుంచి 20 వరకు నిర్వహించిన వారోత్సవాలు ఆదివారం ముగిసాయి.అగ్నిమాపక శాఖ వారోత్సవాల ముగింపు సందర్భంగా వ్యాస రచన పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతి ప్రధానం చేసారు.అగ్నిమాపక శాఖ వారోత్సవాల్లో భాగంగా ఈ వారం రోజులు నిర్వహించిన కార్యక్రమాల వివరాలను ప్రెస్ మీట్ ద్వారా మీడియాకు వివరించారు.ఈ కార్యక్రమంలో అగ్నిమాపక అధికారి శ్రీ ఐ.కృష్ణమూర్తి, లీడింగ్ ఫైర్ మెన్స్ ఎండి.వహీదుద్దీన్, రంగస్వామి, ఎండి. ఖదీర్,ఎం.శంకర్, పి.మల్లేష్, పి.వెంకటేశ్వరరావు, ఎండి.కైఫ్, ఆర్.సాయిబాబు, ఎం.అమరేందర్, ఎం. శ్రీనివాసులు పాల్గొన్నారు.

## పురాతన ఆలయాన్ని సందర్శించిన ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి



నాగర్ కర్నూల్, ఏప్రిల్ 20ప్రజా జ్యోతి తిమ్మాజీపేట్ మండలం హేమ్లా నాయక్ తండా శివారులో గల పురాతన చోళుల కాలం నాటి ఆంజనేయ స్వామి వారి ఆలయాన్ని ఆదివారం తండా వాసులు,మండల నాయకులతో కలిసి నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే డా.కూచుకుళ్ల రాజేష్ రెడ్డి సందర్శించారు.ఈ సందర్భంగా తొందరలోనే ఆలయానికి నిధులు మంజూరు చేయించి ఆలయానికి చుట్టూ ప్రహరీ గోడ నిర్మిస్తామని వారికి హామీ ఇచ్చారు.

## ఏపీ సీఎం చంద్రబాబు పుట్టినరోజు వేడుకలు



అలంపూర్, ఏప్రిల్ 20(ప్రజా జ్యోతి) : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పుట్టినరోజు వేడుకలు జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ పట్టణంలో టిడిపి శ్రేణులు ఆదివారం నిర్వహించారు. ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు ఆరోగ్యంగా జీవిస్తూ ప్రజలకు మరిన్ని సేవలందించాలని టిడిపి అలంపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఎస్. ఆంజనేయులు తెలిపారు. జోగులాంబ గద్వాల జిల్లా అల్లంపూర్ పట్టణంలో వెలసిన జోగులాంబ దేవి బాలబ్రహ్మేశ్వర స్వామి ఆలయాలను ఏపీ సీఎం పుట్టినరోజు సందర్భంగా టిడిపి నాయకులు దర్శించుకుని అమ్మవారి స్వామివారి ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెలుగు ప్రజల ఆత్మగౌరవం కోసం పుట్టిన తెలుగుదేశం పార్టీ ఉభయ రాష్ట్రాల ప్రజలకు మరిన్ని సేవలందించేందుకు ఆశీర్వదించాలని అమ్మవారిని వేడుకున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కోసం టిడిపి అధినేత ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు చేసిన సేవలను ఎప్పటికీ మర్చిపోరని కొనియాడారు. ఆలయ ప్రాంగణంలో పుట్టినరోజు కేక్ ను కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో టిడిపి మనోపాడు, అల్లంపూర్, ఐజ, వడ్డేపల్లి మండలాల కన్వీనర్లు నాగేశ్వర్ రెడ్డి, అబ్దుల్ ఖాద్రి, సుధాకర్ గౌడ్, శివకుమార్ గౌడ్, టిడిపి నాయకులు వెంకటేష్ యాదవ్, చంద్రశేఖర్ నాయుడు, ముజీబ్ తదితరులు పాల్గొన్నారు.

## కర్ర ఎవరిదైతే గేదె వారిదే



అలంపూర్, ఏప్రిల్ 20(ప్రజా జ్యోతి) : కర్ర ఎవరి చేతిలో ఉంటే గేదె వారిదే అన్నట్లు తప్పు అయినా... ఒప్పు అయినా అధికారం ఎవరిదైతే వారిదే పెత్తనం నడుస్తున్న రోజులివి. ప్రతి ఏటా వేసవి అయితే చాలు ఇసుక, గ్రావెల్, ఎర్రమట్టి, అలివి వలల వేట వంటి అనుమతులు లేని వ్యాపారాల మీద నాయకుల చూపు ఉంటుంది. అందుకు ప్రభుత్వ పెద్దల దీవెనలు ఉంటే అక్రమ దందా మూడు పువ్వులు ఆరు కాయలుగా కొనసాగుతాయి అన్న విషయం అందరికీ తెలిసిందే. అలంపూర్ మండల పరిధిలోని తుంగభద్ర నది పరిసర ప్రాంతాలైన సుల్తానాపురం, ర్యాలంపాడు, గొంది మల్ల, జిల్లెల్లపాడు, సింగవరం గ్రామాల పరిధిలో అనుమతులు లేకుండా ఈ వ్యాపారం కొనసాగుతుందని ప్రజలు చర్చించుకుంటున్నారు. మండల స్థాయి అధికారులు వీటికి అడ్డుకట్ట వేసిన పెద్దల ఒత్తిడి వల్ల ఏమీ చేయలేకపోతున్నారు. కొన్ని ప్రాంతాల్లో అధికారపక్షం ప్రతిపక్షం పోటీ పడితే అధికారులకు తలనొప్పిగా మారుతుందని కొందరు అధికారులు వాపోతున్నారు. ప్రతి ఏటా జరిగే దందానే కదా అని సరిపెట్టుకున్న, సహజ సంపదను కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. కానీ ప్రజలు మాత్రం అన్ని గమనిస్తున్నారు అన్న విషయం ప్రభుత్వ పెద్దలు, నాయకులు గుర్తుంచుకోవాలి.

## గ్రామ గ్రామాన పార్టీని బలోపేతం చేసేందుకు జనసైనికులు కృషి చేయాలి

- అంబేద్కర్ ఆశయాలతో జనసేన పార్టీ ముందుకు కొనసాగుతుంది
- జనసేన పార్టీ ఉమ్మడి జిల్లా యూత్ అధ్యక్షులు సాంబశివుడు







మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి,ఏప్రిల్ 20 (ప్రజా జ్యోతి): ఆదివారం నారాయణపేట జిల్లా మఖ్తల్ నియోజకవర్గంలోని కృష్ణ మండలం హిందూపూర్ గ్రామంలో జనసేన పార్టీ నియోజకవర్గ నాయకులు డాక్టర్ మణికంఠ గౌడ్ అధ్యక్షతన మఖ్తల్ నియోజకవర్గ జనసేన పార్టీ కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి జనసేన పార్టీ ఉమ్మడి పాలమూరు జిల్లా యూత్ అధ్యక్షులు భైరపోగు సాంబశివుడు, సీనియర్ నాయకులు ముకుంద నాయుడు, ఉమ్మడి జిల్లా యువజన ప్రధాన కార్యదర్శి పి. ఆర్ రఘు, జనసేన పార్టీ ఉమ్మడి జిల్లా విద్యార్థి విభాగ్ కోఆర్డినేటర్ శరత్ గౌడ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు జనసేన పార్టీ కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలతో జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ బడుగు బలహీన వర్గాలకు అండగా నిలిచేందుకు జనసేన పార్టీని స్థాపించారని కావున ప్రతి ఒక్క జనసేన పార్టీ కార్యకర్త పార్టీ ఆశయాలను గ్రామస్థాయిలోకి తీసుకువెళ్లి పార్టీని బలోపేతం చేసేందుకు కృషి చేయాలని వారి కోరారు. ఈ నియోజకవర్గ ప్రాంతంలో ప్రతి ఒక్క గ్రామంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై నేటి జనసైనికులు ఆయా గ్రామాల సమస్యలపై ప్రభుత్వంపై పోరాటం చేసి ప్రజలకు అండగా నిలవాలన్నారు. ఈ మఖ్తల్ నియోజకవర్గ ప్రాంతంలో వివిధ పార్టీల నాయకులు యువకులను రాజకీయంలో తమ ఎదుగుదలకు స్వార్థంగా బానిసలుగా ఉపయోగించుకొని యువతను రాజకీయంగా ఎదగనివ్వడంలేదన్నారు. కానీ జనసేన పార్టీ అధినేత అధ్యక్షులు పవన్ కళ్యాణ్ జనసేన పార్టీ ఆశయాలకు అనుగుణంగా ప్రజా సమస్యలపై ఎవరైతే పోరాటం చేసి ప్రజలకు అండగా నిలిచే యువకులకు రాజకీయ భవిష్యత్తు ఇచ్చేందుకే జనసేన పార్టీ ముఖ్య ఉద్దేశం అన్నారు. జనసేన పార్టీ కోసం కష్టపడి పని చేసే ప్రతి ఒక్క కార్యకర్తను పార్టీ గుర్తిస్తూ పార్టీలో సముచిత స్థానం కల్పించడం జరుగుతుందన్నారు. అందుకు ప్రతి జనసేనకుడు మఖ్తల్ నియోజకవర్గంలో ప్రతి గ్రామంలోకి జనసేన పార్టీ ఆశయాలను తీసుకువెళ్లి రాబోయే స్థానిక ఎన్నికల్లో ఏదైనా ఒక ప్రాంతంలో విజయం సాధించేందుకు పాటుపడాలని జనసేన పార్టీ కార్యకర్తలకు వారు పిలుపునిచ్చారు. డాక్టర్ మణికంఠ గౌడ్ మాట్లాడుతూ నేను రాజకీయాల్లోకి సమాజానికి సేవ చేయడానికి వచ్చాను నా ప్రయత్నం మొత్తం పవన్ కళ్యాణ్ గారి ఆశయ జాడలో నడుస్తూ ఆయన సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడమే కచ్చితంగా భవిష్యత్తు జనసేన పార్టీదే అంటూ వివరించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఉమ్మడి పాలమూరు జిల్లా యూత్ అధ్యక్షులు భైరపోగు సాంబశివుడు, సీనియర్ నాయకులు ముకుంద నాయుడు, ఉమ్మడి జిల్లా యువజన ప్రధాన కార్యదర్శి పి. ఆర్ రఘు, జనసేన పార్టీ ఉమ్మడి జిల్లా విద్యార్థి విభాగ్ కోఆర్డినేటర్ శరత్ గౌడ్,కొత్తకోట రాములు సాగర్,జనసేన పార్టీ నియోజకవర్గ నాయకులు డాక్టర్ మణికంఠ గౌడ్,ఎండి సోపి శ్యాంసుందర్ రామన్ గౌడ్ బల్ రెడ్డి డాక్టర్ మోహన్ బాబు, ఆది కేశవులు చిట్యాల శ్రీను, భీమేష్,గౌడి రవీందర్ రెడ్డి టేకులపల్లి భీమేష్ అలాగే వివిధ గ్రామాలకు చెందిన జన సైనికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## శ్రీశైలం ప్రధాన రహదారిపై బైక్ దగ్ధం: యువకుడు మృతి

నాగర్ కర్నూల్, ఏప్రిల్ 20 ప్రజా జ్యోతి నాగర్ కర్నూలు జిల్లా వంగూర్ మండలం హైదరాబాద్–శ్రీశైలం ప్రధాన రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది.అతివేగంతో అదుపుతప్పిన బైక్ నిప్పు రవ్వలు రాజుకొని దగ్ధమైంది.దీంతో వాహనదారుడు అక్కడికక్కడే మృత్యువాత పడ్డాడు.ఈ ఘటన ఆదివారం ఉదయం శ్రీశైలం ప్రధాన రహదారిపై వంగూర్ మండలం జీన్నింగ్ మిల్లు సమీపంలో చోటు చేసుకుంది.పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



## ఘనంగా కుర్తిరావాల్ చెరువు గ్రామంలో ఈస్టర్ పండుగ వేడుకలు





గద్వాల (ప్రజా జ్యోతి) ఏప్రిల్ 20: జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం కుర్తి రావులచెరువు గ్రామంలో మిస్టర్ పండుగ సందర్భంగా తెల్లవారుజామున 4 గంటలకు గ్రామంలోని పురవీధుల ఉండగా క్రీస్తు పునరుద్దానం గురించి వీధులర్యాలీ నిర్వహించి కల్వ కోడవరకు ఈర్యాలీ నిర్వహించారు,అనంతరం స్థానిక సంఘ కాపరి ఇశ్రాయేలు మాట్లాడుతూ..లోకరక్షకుడైన యేసుక్రీస్తుకుడైన ఏసుక్రీస్తు మనుషులందరి పాపాల నిమిత్తమై సిలువ వేయబడి సమాధి చేయబడి మూడో రోజున తిరిగి లేచాడు క్రీస్తుకు పూర్వం ఇశ్రాయేలీయులకు విడుదల కలిగింది క్రీస్తు శకము భారతీయులకు బానిసత్వం నుంచి విడుదల ఏసుక్రీస్తు మరణము ద్వారా పాప విమోచన స్వతంత్రము విడుదల కలిగింది క్రీస్తు వారి యొక్క మరణ పునరుత్థాలను జ్ఞాపకం చేసుకుంటూ ప్రతి ఏటా ప్రతి సంవత్సరం ఈ విధంగా కల్వరి కొండలు ఆయనను జ్ఞాపకం చేసుకుంటూ ప్రతిఏటా ప్రతి సంవత్సరము క్రీస్తుని విధంగా ఆయన పిల్లలమైన మేమందరము క్రీస్తు రక్తం చేత కడగబడిన వాళ్ళము సంఘముగా కలవరి కొండలో క్రీస్తును జ్ఞాపకం చేసుకొనుచున్నాము ఇది క్రీస్తు వారి యొక్క శాంతి సందేశం ప్రపంచానికి ఇస్తున్నటువంటి సమాధానముక్రీస్తు వారి ఈ కార్యక్రమంలో గ్రామ సంఘం పెద్దలు గజల సామేలు,బుడ్డన్న, సుధాకర్, సుధాకర్, నాగరాజు, దేవరాజు, నాగన్న, చింతలన. ఇటిక్యాల మండలం గోపాలదిన్నె గ్రామంలో ఈస్టర్ పండుగ సందర్భంగా తెల్లవారుజామున నాలుగు 4:30 నిమిషాల నుండి 5 గంటల 30 నిమిషాల వరకు శుక్రవారం రోజున ఏసుప్రభు చనిపోయిడు మరియు ప్రభువు చెప్పినట్టుగానే ఆదివారం తెల్లవారుజామున మూడు దినములలో సమాధి నుండి లేవడం జరుగుతుందని చెప్పినట్టుగానే తెలుగు ఆదివారం తెల్లవారుజామున ఏసుప్రభు 2000 వేల సంవత్సరం క్రితంలో లేచినాడు అనే మాటను పాస్టర్ హేబెల్,సంఘ పెద్దలు జ్ఞాపకం చేసుకుంటూ అట్టి వార్తను వీధి వీధుల్లో తిరుగుతూ పాటల ద్వారా ప్రార్థన ద్వారా ఘనపరచడం జరిగింది. కార్యక్రమంలో పాల్గొన్న వారు సంఘ పెద్దలు,ఇమానేలు, ప్రభుదాసు,రాజు, మాజీ సంఘ పెద్దలు సుందరాజు, సులోమాన్, జాన్, రాజు, మరియు సంఘస్తులు రాముడు, జీవరత్నము, దేవరాజు, యాకోబు, రాముడు, అల్ఫ్రెడ్, ఆనంద్, వెంకటేష్, విజయ్, తిరుపాల్, పెంటనభజరణ, స్త్రీలు, తదితరులు పాల్గొన్నారు.

## మహనీయుడు అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే

◆ అంబేద్కర్ ఆలోచన విధానం నేటి తరానికి ఆదర్శప్రాయం: ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి







మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి,ఏప్రిల్ 20 (ప్రజా జ్యోతి): భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను ఆదర్శంగా తీసుకొని నేటి తరం ముందుకు సాగాలని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. ఆదివారం నారాయణపేట జిల్లా మఖ్తల్ మండలం గుడిగండ్ల గ్రామంలో 167 జాతీయ రహదారి పక్కన ఏర్పాటు చేసినటువంటి మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మఖ్తల్ నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి పాల్గొని భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించి పూలమాల వేసి నివాళు లర్పించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ సందర్భంగా గుడిగండ్ల గ్రామంలో అంబేద్కర్ సంఘం సభ్యులు మహిళలు పెద్ద ఎత్తున డప్పు చప్పుడుల మధ్య నీలి జెండాలతో గ్రామ వీధుల గుండా భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి మాట్లాడుతూ గణతంత్ర, ప్రజాస్వామిక దేశంగా మనదేశాన్ని తీర్చిదిద్దడంలో డాక్టర్ అంబేద్కర్ కృషి ఎనలేనిదని పేర్కొన్నారు. దేశానికి అంబేద్కర్ చేసిన సేవలను కొనియాడారు. అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతిఒక్కరూ కలిసికట్టుగా ముందుకు సాగాలని చెప్పారు.హౌ నాతో పాటు ఇక్కడున్నటువంటి నాయకులు రాజకీయంగా పదవులు పొందుతున్నామంటే దానికి కారణం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాసినటువంటి రాజ్యాంగం అని అంతటి మహనీయుని ఆశయాలను ప్రతి ఒక్కరూ కొనసాగించాలని ఆచరించాలని అన్నారు. భారత దేశ ప్రజాస్వామ్య వ్యవస్థలో అత్యంత కీలకమైన రాజ్యాంగాన్ని రూపొందించే స్థాయికి ఎదిగిన బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించడం అదృష్టంగా భావిస్తున్నానని ఎమ్మెల్యే అన్నారు. అనంతరం విశ్రాంత ఎంఈఓ లక్ష్మీనారాయణ తెలుగులో రచించిన భారత రాజ్యాంగాన్ని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరికి, నాయకులకు అందజేశారు. ఇట్టి కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి,అంతర్జాతీయ బుద్ధిస్ట్ సొసైటీ సభ్యుడు అదిలక్ష్మయ్య,మాజీ మార్కెట్ చైర్మన్ నరసింహ గౌడ్,రాజుల అసిరెడ్డి, శ్రీనివాస్ గుప్తా,హనుమంతు టీచర్, నరసింహులు, విశ్రాంత ఎంఈఓ లక్ష్మీనారాయణ,మాజీ సర్పంచి మహేశ్వరి, మాజీ ఎంపిటిసి లక్ష్మీ నర్సిరెడ్డి , మాజీ వైస్ ఎంపీపీ శ్రీనివాస్ గౌడ్,చంద్రశేఖర్ డీలర్, చిన్న హనుమంతు,గణేష్ కుమార్, తాయప్ప, రవికుమార్, అంబేద్కర్ సంఘాల నాయకులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## మే 20న జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

- ఏఐటీయుసి రాష్ట్ర ఉపాధ్యక్షురాలు జయలక్ష్మి



నాగర్ కర్నూల్, ఏప్రిల్ 20 (ప్రజా జ్యోతి) కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలు అనుసరిస్తుందని కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా మే 20న,జరిగే సార్వత్రిక సమ్మెను అసంఘటితరంగా కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షురాలు జయలక్ష్మి కోరారు.ఆదివారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని సిఐటియు కార్యాలయంలో ఉమ్మడి కార్మిక సంఘం ఆధ్వర్యంలో సార్వాత్రిక సమ్మె సన్నాహక సమావేషం ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి శివశంకర్ అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన సిఐటియు జిల్లా ఉపాధ్యక్షురాలు జయలక్ష్మి మాట్లాడుతూ స్వతంత్రం ముందు నుంచి పోరాటాల ఫలితంగా సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దు చేస్తూ నాలుగు లేబర్ కోడ్ లను కేంద్ర బిజెపి ప్రభుత్వం తీసుకురావడం,వాటి అమలు కోసం ప్రయత్నం చేయడాన్నీ తీవ్రంగా వ్యతిరేకించారు.44 కార్మిక చట్టాలు కాపాడుకునే వరకు కార్మిక సంఘాలు దేశవ్యాప్తంగా సంఘటితంగా ఉద్యమాలు చేసి 44 చట్టాలను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. వడ్డీదారులకు పారిశ్రామ తీవ్రంగా వృత ప్రభుత్వ రంగాలు నిర్వీర్యం చేస్తూ పెట్టుబడిదారులకు అప్పజెప్పితే సామాన్యుడికి రిజర్వేషన్ లేకుండా పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు.కేంద్ర బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలను ఏకపక్ష వాదులు,మేధావులు వ్యతిరేకిస్తే తీవ్రవాదులు అనే నెపంతో అరెస్టులు చేయడం,జైలుకు పంపడం దుర్మార్గమని అన్నారు.దేశంలో ప్రజల్ని చైతన్యవంతులుగా చేసి మోడీ ప్రభుత్వానికి ఇంటికి పంపించేదాకా ప్రజల్లో ఉద్యమాలు బలంగా నిర్వహిస్తామని వారు అన్నారు. ఏఐటీయుసి రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి నరసింహ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మికుల హక్కులను కాలరాస్తున్నాయని దేశవ్యాప్తంగా కార్మికులు ఆగ్రహంతో ఉన్నారని మే 20న జరిగే సార్వత్రిక సమ్మెకు కార్మికులు వేలాది సంఖ్యలో పాల్గొని ఎక్కడికక్కడ నిరసన కార్యక్రమాలు పెద్ద ఎత్తున చేపట్టాలని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి ఆర్ శ్రీనివాసులు, జిల్లా సహాయ కార్యదర్శి బి.పర్వతాలు, ఈశ్వర్, దశరథం, శంకర్ నాయక్, అశోక్, పొదిలి రామయ్య, ఏఐటీయూసీ జిల్లా నాయకులు తాతయ్య సత్యం, చిన్నపాగ శ్రీనివాసులు, బాల తదితరులు పాల్గొన్నారు.

## తొగరు చెన్నారెడ్డి తల్లి విజయమ్మకు నివాళులు అర్పించిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి



**చెన్నారావుపేట ఏప్రిల్20( ప్రజా జ్యోతి) :** చెన్నారావుపేట మండలం జల్లి గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు తొగరు చెన్నారెడ్డి తల్లి విజయమ్మ సంవత్సరీకం కార్యక్రమానికి హాజరైన నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆమె చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం ఇటీవల మరణించిన తిమ్మరాయిన్ పహాడ్ జల్లి గ్రామానికి చెందిన దాసరి బాలజీజ పింగిలి ఆష్రంత్ రెడ్డి ల కుటుంబ సభ్యులను పరామర్శించారు..ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు పెండెం రామనంద్ పాల్వాయి శ్రీనివాస్ నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోకల శ్రీనివాస్ రెడ్డి ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఓర్సు తిరుపతి మండల అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్ జిల్లా కార్యదర్శి మొగిలి వెంకట్ రెడ్డి మాజీ ఎంపీపీ కేతిడి వీరారెడ్డి బాధవత్ విజేందర్ బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్య గౌడ్ కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు సాధు మధు సుధన్ రెడ్డి మండల ప్రధాన కార్యదర్శి మంచాల సదయ్య మండల వర్కింగ్ ప్రెసిడెంట్లు సిద్ధన రమేష్ తప్పేట రమేష్ మజ్జిగ రాంబాబు గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు బాలు నాయక్ జయరాజ్ జార్జీష్ తొగరు వెంకట్ రెడ్డి తొగరు మల్లారెడ్డి తొగరు దేవేందర్ రెడ్డి తొగరు నరేందర్ రెడ్డి బాలాజీ తొగరు రవీందర్ రెడ్డి తొగరు బుచ్చిరెడ్డి కేతిడి యాకూబ్ రెడ్డి కేతిడి మల్లారెడ్డి కేతిడి అశోక్ రెడ్డి ఆర్గయా రషీద్ ఉజూర్ దేవదానం అంతయ్య కేతిడి కమలాకర్ రెడ్డి కేతిడి జైపాల్ రెడ్డి పింగిలి రజనీకర్ రెడ్డి రఫయాజ్ సుందర్ రాజు అంబాల రవి బిట్ల శ్రీను జక్క వెంకన్న బోడ కిషన్ బోడ మోతిలాల్ బోడ విజేందర్ చెవ్వ వెంకన్న బోడ వీరభద్రు కొంకల బాబు కొంకల ఐద్ర స్వామి జరుపుల కిషన్ అంబాల రంజిత్ మహమ్మద్ ఆసిఫ్ తదితరులు పాల్గొన్నారు....

## 'రజతోత్సవ సభ'కు జాతరలా తరలిరావాలి..!

- పదేండ్ల పాలనలో రాష్ట్రాన్ని కేసీఆర్ దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దారు
- కొత్తగూడెం మాజీ సర్పంచ్ బిసి ప్రజాసంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వాసం సాంబయ్య



**సంగెం, ఏప్రిల్ 20 (ప్రజాజ్యోతి) :** పదేండ్ల పాలనలో రాష్ట్రాన్ని కేసీఆర్ దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దారని కొత్తగూడెం మాజీ సర్పంచ్ బిసి ప్రజాసంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వాసం సాంబయ్య అన్నారు.ఆదివారం రోజున బీఆరెస్ పార్టీ చలో వరంగల్ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించగా ముఖ్య అతిథిగా మండలపార్టీ అధ్యక్షులు పసునూరి సారంగపాణి హాజరై మాట్లాడుతూ..రజతోత్సవ సభకు ప్రజలు స్వచ్ఛందంగా తరలిరావడానికి సిద్ధంగా ఉన్నారని,బీఆర్ఎస్ శ్రేణులు సభను విజయవంతం చేయడానికి కృషి చేయాలని కోరారు.రజతోత్సవ సభ చరిత్రలో నిలిచి పోతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ గూడ సుదర్శన్ రెడ్డి,మండల నాయకులు మల్లయ్య, కుమారస్వామి, మన్సూర్ అలీ, పూజారి గోవర్ధన్, జక్కు మల్లయ్య, ఉండిలా రాజు, వాసం బిక్షపతి, వాసం సారంగపాణి, దడిగేల రామస్వామి, ఎనపోతుల సదయ్య,దడిగేల వెంకన్న,హరి బాబు బీఆరెస్ యూత్ అధ్యక్షులు తాతికొండ శ్రీనివాస్, కొండా నరేష్, పోశాల గణేష్, ఎనపోతుల అశోక్, హరిబాబు, హరిబాబు, వాసం విజేందర్, వెంకన్న, సోమరాజు, సతీష్, మధు, దడిగేల అనిల్, నమునూరి వెంకన్న, సంపత్, బండారి యాకయ్య, మల్లయ్య, ముద్దసబోయిన హరిబాబు, పోశాల కుమారస్వామి,గన్న కుమారస్వామి, ఓర్సు సమ్మయ్య, రామస్వామి, కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు

## రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాలి

- జై భీమ్ పాదయాత్రలో మాజీ సర్పంచ్ తోట సంతోష్



**భూపాలపల్లి టౌన్, ప్రజా జ్యోతి, ఏప్రిల్ 20 :** రాజ్యాంగ పరిరక్షణ లో భాగంగా జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ నినాదాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలనే ఉద్దేశంతో మరియు అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని పరిరక్షించు కోవాలంటూ భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్య నారాయణ రావు ఆదేశాలమేరకు కమలాపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ పాదయాత్ర మాజీ సర్పంచ్ తోట సంతోష్ ఆధ్వర్యంలో పాదయాత్ర నిర్వహించడం జరిగింది. సందర్భంగా తోట సంతోష్ మాట్లాడుతూ రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు సుంకరి రామచంద్రయ్య,గ్రామ కమిటీ అధ్యక్షులు,నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## నూతన వధూవరులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలిపిన ఝాన్సీరెడ్డి





**రాయపర్తి, ఏప్రిల్ 20, ప్రజా జ్యోతి :** రాయపర్తి మండలం,సూర్య తండా గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మూనావత్ శంకర్-వాలి దంపతుల కుమారుడు మునవత్ రాజేష్ నాయక్-రేణుకల వివాహ మహోత్సవ వేడుకల్లో ఆదివారం పాల్గొనీ నూతన వధూవరులను ఆశీర్వదించి,శుభాకాంక్షలు తెలిపిన పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి. ఝాన్సీ రాజేందర్ రెడ్డి వెంట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హమ్యా నాయక్, మండల పార్టీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి, మాజీ పి సీసీ కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి,నాయకులు గ్రామ పార్టీ అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని పరిరక్షించుకుందాం






తెలంగాణా రాష్ట్ర కాంగ్రెస్ ఇంచార్జ్ పెరుమాళ్

**హసన్ పర్తి, ఏప్రిల్-20 (ప్రజాజ్యోతి) :** రాజ్యంగ పరిరక్షణ లో భాగంగా జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ నినాదాన్ని ప్రజల్లోకి తీసుకెళ్ళాలనే ఉద్దేశంతో మరియు అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని పరిరక్షించు కోవాలంటూ వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఆధ్వర్యంలో ఆదివారం రోజున గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 66వ డివిజన్ హసన్ పర్తి టౌన్ నందు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి జై బాపు, జై భీమ్, జై సంవిదాన్ రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర నిర్వహించారు. ఈ పాదయాత్రకు ముఖ్య అతిథిగా ఏఐసిసి కార్యదర్శి %ఇ% తెలంగాణా రాష్ట్ర కాంగ్రెస్ ఇంచార్జ్ విశ్వనాథన్ పెరుమాళ్ హాజరై పాదయాత్రలో పాల్గొని మాట్లాడుతూ బిజెపి అంబేద్కర్‌ను అవమానిస్తూ, రాజ్యాంగాన్ని కించపరిచేలా బీజేపీ-ఆర్ఎస్ఎస్‌లు ఏవిధంగ వ్యవహరిస్తున్నాయో ప్రజలకు తెలియజేస్తామన్నారు. పార్లమెంట్ సాక్షిగా రాజ్యాంగాన్ని బీజేపీ పార్టీ అనగదొక్కాలని చూస్తుందన్నారు. అమిత్ షా, అంబెద్కర్ ని పార్లమెంట్ సాక్షిగా అవమానించారన్నారు. జై బాపు, జై భీమ్, జై సంవిదాన్ నినాదాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ప్రతి గ్రామంలో డివిజన్లో వార్డ్ లో పాదయాత్ర చేయాలనీ విశ్వనాథన్ పెరుమాళ్ పిలుపునిచ్చారు. అంబేద్కర్ పై అమిత్ షా వ్యాఖ్యలు దేశ సమాజం క్షమిందని, జై బాపు, జై భీమ్, జై సంవిదాన్ నినాదాన్ని క్షేత్ర స్థాయిలో బలంగా తీసుకెళ్లాలని అన్నారు. బిసి కులగనన, ఎస్.సి. వర్గీకరణ బిల్లులు ఆమోదం సామాజిక విప్లవం తీసుకువస్తుందని అన్నారు. గత పదేళ్లకు పైగా దేశాన్ని పాలిస్తున్న బిజెపి రాజ్యాంగాన్ని అవమానిస్తూ రాజ్యంగా స్పూర్తిని దెబ్బ తీస్తూ అప్రజాస్వామ్య పాలన చేస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో కుడా ఛైర్మన్ ఇనుగాల వెంకటరామిరెడ్డి, నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి, ఎఐసిసి కోఆర్డినేటర్ పులి అనిల్ కుమార్, హనుమకొండ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు పింగిలి వెంకట్రాం నరసింహారెడ్డి, ఆత్మకూర్ ఏఎంసి వైస్ ఛైర్మన్ తంగెళ్ళపల్లి తిరుపతి, హాసన్పర్తి మండల అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డి, మండల యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వీర సుధాకర్, డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కనపర్తి కిరణ్, నాయకులు మేడిపెల్లి మదన్ గౌడ్, గొర్రె కిరణ్, నరసింహారరాములు ఎల్ఐసి వెంకన్న, అర్రెల్లి వెంకటస్వామి, తల్లా మధు, వీసం సురేందర్ రెడ్డి, మండల,వ గ్రామ స్థాయి నాయకులు కార్యకర్తలు వివిధ అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## "25 వసంతాల పండుగ"..కు లక్షలాదిగా తరలిరండి..!

- తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి అగ్రగామిగా నిలిపిన ఘనత బీఆర్ఎస్‌దే..
- గ్రామాలలో గోడ పత్రికను ఆవిష్కరణ చేసి సన్నాహక సమావేశం నిర్వహించిన మండల పార్టీ అధ్యక్షులు పసునూరి సారంగపాణి





**సంగెం, ఏప్రిల్ 20 (ప్రజాజ్యోతి) :** ఈ నెల 27న వరంగల్‌లో జరిగే బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ మహాసభను విజయవంతం చేయాలని ఆ పార్టీ మండల అధ్యక్షులు పసునూరి సారంగపాణి పిలుపునిచ్చారు. మండలం నుంచి అధిక సంఖ్యలో తరలిరావాల న్నారు. ఆదివారం రోజున మండలంలొని ఎల్గూర్ రంగంపేట, తిమ్మాపురం, కొత్తగూడెం, గాంధీనగర్, నర్సానగర్, ఎల్గూర్ స్టేషన్, బిక్కోజి నాయక్ తండా, సోమ్లా తండా, తీగరాజుపల్లి గ్రామాలలో మండల పార్టీ అధ్యక్షుడు పసునూరి సారంగపాణి ఆధ్వర్యంలో గోడ పత్రికలను ఆవిష్కరణ చేసి బీఆర్ఎస్ పార్టీ సన్నాహక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సారంగపాణి మాట్లాడుతూ..రాబోయే కాలంలో మరోసారి బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. రజతోత్సవ సభకు కాంగ్రెస్ నాయకుల గుండెలు అదిరేలా భారీగా తరలిరావాలన్నారు. అదేవిధంగా బీఆరెస్ రాష్ట్ర నాయకులు నిమ్మగడ్డ వెంకటేశ్వర్ రావు హాజరై మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పార్టీ 25 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో జరిగే పార్టీ రజతోత్సవ సభలో పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందన్నారు.కాంగ్రెస్ పాలనలో చితికిపోతున్న తెలంగాణ రాష్ట్ర యావత్ ప్రజానికం మళ్లీ కేసిఆర్ పాలనను కోరుకుంటుందని తెలిపారు.రాబోయే రోజులలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని వారి విధానాలను ఎండగట్టేందుకు కార్యకర్తలు సైనికులా పనిచేయాలని అన్నారు.బీఆర్ఎస్ మళ్ళీ అధికారంలోకి తీసుకొచ్చేందుకు ఇప్పటి నుంచే కష్టపడి పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ గూడ సుదర్శన్ రెడ్డి, మాజీ జిల్లా సర్పంచుల ఫోరం అధ్యక్షుడు పులుగు సాగర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి జక్క మల్లయ్య, సమన్వయ కమిటీ సభ్యులు పూజారి గోవర్ధన్, ఉండీల రాజు, మన్సూర్ అలీ, వాసం సాంబయ్య, ఆయా గ్రామాల అధ్యక్షులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, యూత్ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నారా చంద్రబాబు నాయుడు 75వ జన్మదిన వేడుకలు





**రఘునాథపల్లి ఏప్రిల్ 20( ప్రజాజ్యోతి) :** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు అభివృద్ధి ప్రదాత విజినేరి 2047 సంక్షేమ సాంకేతిక ప్రపంచ మేధావి తెలుగు ప్రజల్లో హృదయాల్లో ఆయన ఒక ప్రత్యేక స్థానం దశాదిశా చేసిన మహనాకుయుడు ప్రజల వద్ద పాలన డ్వాక్రా సంఘాలు జన్మభూమి శ్రమదానం ఎన్నో సంచలనాత్మక నిర్ణయాలు తీసుకున్న నా ప్రియతమ నాయకుడు నారా చంద్రబాబునాయుడు 75 పుట్టినరోజు సందర్భంగా స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గము రఘునాథపల్లి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బొక్క రామచంద్రయ్య ఆధ్వర్యంలో కేక్ కట్ చేయడం పండ్లుపంపిన చేయడం పండుగ వాతావరణంలో జరపడం జరిగినది మరియు తెలుగుదేశం పార్టీ జిల్లా నాయకుడు బస్నాటి తానాజీ పుట్టినరోజు జరుపుకోవడం చాలా శుభ పరిణామం ఇట్టి కార్యక్రమానికి ముఖ్య నాయకులు మహమ్మద్ జాంగిర్, ఉమ్మగోని నర్సయ్య, కొంగరి నర్సింగరావు,అడ్డూరి శ్రీనివాస్,మాల మల్లేశం, మరపాక యాదగిరి,పన్నాల బక్కయ్య పన్నాల శ్రీనివాస్, పిన్నింటి మల్లారెడ్డి, కాదునూరి మధుసూదన్, ఉమ్మగొని శ్రీహరి,ఎండి సికందర్, గండికోట యాదగిరి, మలకపురం యాకయ్య తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు మరియు తెలుగుదేశం పార్టీ అభిమానులు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేసినందుకు వారందరికీ ప్రత్యేకంగా ధన్యవాదాలు.

## రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు...





- పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి
- రైతులు కొనుగోలు కేంద్రాల్లోనే దాన్యం విక్రయించాలి..
- ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే
- ఏ గ్రేడ్ రకం రూ.2320 కామన్ రకానికి రూ.2300 ధర చెల్లిస్తుంది
- సన్నరకం ధాన్యానికి మాత్రమే రూ.500 బోనస్..!

**సంగెం,ఏప్రిల్20(ప్రజాజ్యోతి) :** కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పిస్తూ..సన్నవడ్లకు బోనస్ ఇస్తున్నామని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు.ఆదివారం రోజున మండలంలోని షాపూర్ సోమ్లాతండా గ్రామాల్లో ఎఫ్ఎస్ సిఎస్ కాపులకనపర్తి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణితో కలిసి రేవూరి ప్రకాశ్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి మాట్లాడుతూ...రైతులు దళారులను ఆశ్రయించి మోసపోవద్దని, కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించి మద్దతు ధర పొందాలని కోరారు.రైతులు పండించిన ప్రతీ ధాన్యం గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రైతు గర్వంగా బ్రతికేలా కృషి చేస్తున్నదని అన్నారు.మారుతున్న కాలానికి అనుగుణంగా రైతులు పండించిన పంటలు ప్రపంచ మార్కెట్ లో పోటీ పడి అమ్ముకొనేలా కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం రైతులకు ఆధునిక వ్యవసాయంపై శిక్షణ ఇచ్చే బాధ్యతలు రైతు సహకార సంఘాలకు ఇస్తున్నదని అన్నారు.రైతు సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు.ఏ గ్రేడ్‌కు రూ. 2320, కామన్ రకానికి రూ.2300 ధర చెల్లిస్తుందని, రైతులు దళారులను ఆశ్రయించి మోసపోవద్దని సూచించారు. సన్న రకం ధాన్యానికి రూ.500 బోనస్ అందిస్తున్నట్లు, ప్రభుత్వం నిర్ణయించిన ప్రకారం 17% మాయుచర్ ఉండాలని అన్నారు.నిబంధనల మేరకు తేమ శాతం వచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి లారీలలో మిల్లులకు తరలించిన ధాన్యాన్ని అన్లోడ్ చేసే దగ్గర జాప్యం జరగకుండా చూడాలనీ సూచించారు.కేవలం ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలో మాత్రమే సన్నధాన్యానికి బోనస్ లభిస్తుందన్నారు.ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. రవాణ, హమాలీలు,గోనె సంచుల కొరత రాకుండా చూడాలని అన్నారు.

**ధాన్యం కొనుగోళ్లకు సర్వం సిద్ధం..**
**అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి**

ధాన్యం కొనుగోళ్ల కేంద్రాన్ని ప్రారంభించిన అనంతరం అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ..యాసంగి సీజన్‌ను దృష్టిలో ఉంచుకొని ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామని తెలిపారు. ప్రతి గ్రామంలో కనీసం ఒక కొనుగోలు కేంద్రం ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని,పెద్ద గ్రామాల్లో అవసరమైతే రెండేసి కేంద్రాలు ఏర్పాటు చేస్తామని వెల్లడించారు.సన్న,దొడ్డు రకాల వరి విత్తనాల కొనుగోలుకు అవసరమైన ఏర్పాట్లు పూర్తయ్యాయని, తూకం యంత్రాలు,గన్నీ బ్యాగులు,టార్పాలిన్లు వంటివి అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అధికారులు మండల గ్రామ నాయకులు సొసైటీ బాద్యులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన రాజభద్రయ్య



**హసన్ పర్తి, ఏప్రిల్-20(ప్రజాజ్యోతి) :** వర్ధన్నపేట నియోజకవర్గం గ్రేటర్ వరంగల్ పరిధిలోని 43వ డివిజన్ నక్కలపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు మన్నె బాబురావు-పద్మల కుమారుడు-కోడలు మన్నె సిద్దార్థ - ఉషారాణి వివాహ మహోత్సవంలో టీపీసీసీ ఎస్సీ విభాగం ఉపాధ్యక్షులు బందెల రాజభద్రయ్య పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. హన్మకొండ ఉర్సుగుట్ట ప్రాంతంలోని నాని గార్డెన్స్ లో జరిగిన వివాహంలో రాజభద్రయ్యతో పాటు కాంగ్రెస్ నాయకులు ఉసిల్ల నర్సింగరావు, బొడ్డు ప్రసాద్,రవి, బాబు, శివాజీ తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల అ"పూర్వ" విద్యార్థుల కలయిక

- 23 సంవత్సరాకు కలుసుకున్నారు.



**దామెర, ఏప్రిల్ 20 (ప్రజాజ్యోతి) :** వారంతా 23 సంవత్సరాల క్రితం ఒకే పాఠశాలలో కలిసి చదువుకున్నారు. అనంతరం వివిధ వృత్తులలో స్థిరపడ్డారు. 23 సంవత్సరాల తర్వాత ఒకసారి తమతోపాటు చదువుకున్న స్నేహితులను అలాగే గురువులను కలుసుకోవాలనే సంకల్పంతో ప్రయత్నం చేశారు. ఆ ప్రయత్నం ఆదివారం వారిని కలుసుకునేలా చేసింది. హనుమకొండ జిల్లా దామెర మండలం ఊరుగొండ లోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల లో 2001-2002 లో పదవ తరగతి చదివిన వారంతా ఆదివారం దుర్గంపేటలోని ఓ వేడుకల మందిరంలో కలుసుకున్నారు. ఈ సందర్భంగా తమ తోటి మిత్రులను కలుసుకొని వారి క్షేమ సమాచారం తెలుసుకున్నారు. అనంతరం తమకు విద్యా బుద్ధులు బోధించిన గురువులను వేదికపైకి ఆహ్వానించి వారిని పూలమాల, శాలువా, జ్ఞాపిక లతో సత్కరించారు. తమ స్నేహితులతో కలిసిఆడి పాడారు గత స్మృతులను నెమరు వేసుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ ఎన్ని సంవత్సరాలైనా స్నేహితులను గురువులను మర్చిపోలేమని అన్నారు. చదువుకున్న పాఠశాలను తామంతా కలిసి కాపాడుకుంటామని పాఠశాల అభివృద్ధికి తాము కృషి చేస్తామని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రభాకర్ రాజు, అంతం రాజు, రవీందర్, పద్మావతి, ఇందిర, అలకానంద, రామబ్రహ్మం, రాధాకిషన్ రావు, ఎండి జాకీర్ అలీ, రవి, 2001- 2002 పదవ తరగతి బ్యాచ్ విద్యార్థులు పాల్గొన్నారు.

## సాంకేతిక ప్రపంచ మేధావి నారా చంద్రబాబు నాయుడు

- ఘనంగా చంద్రబాబు జన్మదిన వేడుకలు



**ఆత్మకూరు, ఏప్రిల్ 20 (ప్రజాజ్యోతి) :** సాంకేతిక ప్రపంచ మేధావి నారా చంద్రబాబు నాయుడు అని పరకాల నియోజకవర్గం బాద్యులు కందుకూరి నరేష్ అన్నారు. ఆదివారం తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నరేష్ మాట్లాడుతూ.. అభివృద్ధి ప్రధాత 2047 సంక్షేమ సాంకేతిక ప్రపంచ మేధావి, తెలుగు ప్రజల్లో హృదయాల్లో ఆయన ఒక ప్రత్యేక స్థానం దశా దిశా చేసిన మహా నాయకుడు, సైబరాబాద్ సృష్టికర్త, ఐటి విజన్ కలిగిన లీడర్.. ప్రజల వద్దకు పాలన డ్వాక్రా సంఘాలు, జన్మభూమి, శ్రమదానం, విద్యార్థులకు మధ్యాహ్న భోజనము, మహిళలకు ఉచిత గ్యాస్ కనెక్షన్, సంచలనాత్మక నిర్ణయాలు తీసుకున్న ప్రియతమ నాయకుడు ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అన్నారు. 75 వ పుట్టినరోజు సందర్భంగా పరకాల నియోజకవర్గము కూరగాయల మార్కెట్ దగ్గర మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి, తెలుగుయువత, చిదురాల రామన్న, కొత్తపల్లి శంకర్, బోయిని రాజశేఖర్, రేవూరి వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో వేడుకలు జరిపారు. ముఖ్య అతిధిగా పరకాల నియోజకవర్గం బాద్యులు కందుకూరి నరేష్ కేక్ కట్ చేసి, పండ్లు పంపిణి చేశారు. పండుగ వాతావరణం లో జన్మదిన వేడుకలు జరపడం జరిగినది. తెలుగుదేశం పార్టీ పరకాల టౌన్ నాయకులు దాసరి మల్లేశం, మహిళా నాయకురాలు, మెహరాజ్ బేగం, ఐలమ్మ, సాదు లక్ష్మి, నాగవెల్లి సరోత్తం, సాయిని మొగిలి, ఎన్టీఆర్ అభిమానులు తదితరులు పాల్గొని పుట్టినరోజు వేడుకలు జరుపుకున్నారు. తెలుగుదేశం పార్టీ అభిమానులు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేసినందుకు వారందరికీ నరేష్ ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

## సంపత్ రెడ్డి తల్లికి నివాళులు అర్పించిన నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి



**చెన్నారావుపేట ఏప్రిల్ 20(ప్రజా జ్యోతి) :** చెన్నారావుపేట మండలం అమీనాబాద్ గ్రామానికి చెందిన కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు కర్నూరి సంపత్ రెడ్డి తల్లి సంవత్సరీకం కార్యక్రమానికి హాజరైన నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆమె చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో నర్సంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పాల్వాయి శ్రీనివాస్ టీపీసీసీ సభ్యులు పెండెం రామనంద్ నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షుడు తోకల శ్రీనివాస్ రెడ్డి మండల అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్ జిల్లా కార్యదర్శి మొగిలి వెంకట్ రెడ్డి మాజీ ఎంపీపీ కేతిడి వీరారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్య గౌడ్,మండల వర్కింగ్ ప్రెసిడెంట్స్ సిద్ధన రమేష్, తప్పేట రమేష్, మండల యూత్ ప్రెసిడెంట్ బండి హరీష్ మైనార్టీ సెల్ అధ్యక్షులు అమీరుద్దీన్ నర్సంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ సభ్యులు చీర అశోక్ మాజీ సర్పంచ్ సిద్ధన మల్లేశం మాజీ ఉప సర్పంచ్ ఊరుగొండ లింగస్వామి మజ్జిగ రాంబాబు మరియు మాజీ వార్డ్ మెంబర్ మురహరి శంకర్ గోన స్వామి ఖద్దర్ రాజు ఇమామ్ రఘు మీల్కూరు రాజు దామోదర్ రెడ్డి మార్కండేయ ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు....

## సహాయం అందజేసిన మాజీ కౌన్సిలర్ పోలిశెట్టి అనిల్

భువనగిరి,ఏప్రిల్ 20(ప్రజాజ్యోతి):
భువనగిరి పట్టణం అర్బన్ కాలనీ,16 వ వార్డ్ కి చెందిన గడ్డం శ్రీనివాస్ గత కొన్ని రోజులు క్రితం బీబీనగర్ వద్ద గుర్తు తెలియని,వాహనం ఢీ కొన్ని శ్రీను కు,చేతులు



భుజం బొక్కలు విరిగి బలమైన గాయాలు తలగడంతో ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం పోలిశెట్టి ఫౌండేషన్ చైర్మన్ మాజీ కౌన్సిలర్,పోలిశెట్టి అనిల్ కుమార్,బాధితునికి పదివేల రూపాయల ఆర్థిక సాయం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,భవిష్యత్తులో అన్ని రకాలుగా ఆదుకుం టానని ఇవ్వడం జరిగింది. అలాగే బాధితునికి ఆర్థికంగా సహాయం చేసి ఆపదలో అండగా నిలబడ్డ అనిల్ కు వారి కుటుంబ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వాట్స్ సభ్యులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యను మర్యాదపూర్వకంగా కలిసిన సూదగాని శ్రీహరి

యాదగిరిగుట్ట, ఏప్రిల్ 20 (ప్రజా జ్యోతి)
యాదగిరిగుట్ట బార్ అసోసియేషన్ అధ్యక్షులు సుదగాని శ్రీహరి గౌడ్ శ్రీహరి ఆదివారం వారి నివాసం లో ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యను



మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సన్మానించారు. అనంతరం శ్రీహరి మాట్లాడుతూ కోర్టు భవనం నిర్మాణీనికై 5 ఎకరాల ప్రభుత్వ భూమిని ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే ను కోరగా, సానుకూలంగా స్పందించి కలెక్టర్ తో మాట్లాడి యాదగిరిగుట్ట కోర్టు భవన నిర్మాణానికీ ప్రభుత్వ భూమి ఏర్పాటుకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు యాదగిరిగుట్ట మాజీ అధ్యక్షులు గుడ్ల స్వామి, ఉపాధ్యక్షుడు పెంట రమేష్ , జనరల్ సెక్రెటరీ ఐరెని కృష్ణ , ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్లు శారాశి సంతోష , బొందుగుల నవిత, కనకరాజు తదితరులు. పాల్గొన్నారు.

## అనుచితవ్యాఖ్యలు చేసిన వారిపై కేసు నమోదు చేయాలి

ఆత్మకూర్ ఎం ఏప్రిల్ 20(ప్రజా జ్యోతి)
భారత ప్రధాని నరేంద్ర మోదీ పై అదేవిధంగా కేంద్ర మంత్రివర్యులు కిషన్ రెడ్డి పైన అనుచితవాక్యాలు చేసిన అద్దంకి దయాకర్ అదేవిధంగా అంజన్ కుమార్ యాదవ్ పైన ఆత్మకూరు ఎం పోలీస్ స్టేషన్లో ఆదివారం రోజున బిజెపి నాయకులు



పిర్యాదు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు గజరాజు కాశినాథ్ బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి దయ్యల కుమారస్వామి, మండల ప్రధాన కార్యదర్శి తవిటి రాంరెడ్డి, కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి బండారి సత్యనారాయణ, టౌన్ అధ్యక్షులు లోడి వెంకటయ్య, టౌన్ ఉపాధ్యక్షులు నర్సింగరావు, బూత్ అధ్యక్షులు హరీష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

నాంపల్లి, ఏప్రిల్ ,20(ప్రజా జ్యోతి):
మండలంలోని వడ్డపల్లి గ్రామానికి చెందిన వట్టికోటి శేఖర్ ప్రమాదవశాత్తు లారీనీ వెనకనుండి ఢీకొని మరణించారు. విషయం తెలుసుకున్న నాంపల్లి మండల మాజీ ఎంపీపీ ఏడుదోడ్ల రవీందర్ రెడ్డి మృతుని కుటుంబాన్ని పరమర్శించి, మనోధైర్యం కల్పించారు.అనంతరం రూ. పదివేల ఆర్థిక సహాయం అందించారు.ఈ కార్యక్రమంలో వడ్డపల్లి మాజీ సర్పంచ్ వట్టికోటి సుధాకర్, మునుగోడు జాగృతి నాయకులు వట్టికోటి నర్సింహా, సత్తయ్య, పాండు, వెంకటయ్య, గొల్లకొండ యాదయ్య, బిఆర్ఎస్ నాయకులు తాజా మాజీ సర్పంచ్ బుషిపాక లీలా ప్రియ నాగేష్, గ్రామ శాఖ అధ్యక్షులు జెట్టబోయిన శ్రీశైలం, వట్టికోటి నరేష్ గౌరారం తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణలో టిడిపికి పూర్వ వైభవం వస్తుంది

**నారా చంద్రబాబు నాయుడు నాయకత్వం దేశానికి ఎంతో అవసరం**

**చంద్రబాబు నాయుడు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలి**

**టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ ముత్తినేని సైదేశ్వరరావు**

**కోదాడలో ఘనంగా టిడిపి జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు జన్మదినం**

కోదాడ టౌన్, ఏప్రిల్ 20 (ప్రజా జ్యోతి):
తెలంగాణలో తెలుగుదేశం పార్టీకి పూర్వ వైభవం వస్తుందని ఆ పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ ముత్తినేని సైదేశ్వర రావు అన్నారు. ఆదివారం కోదాడ పట్టణంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు ఖమ్మం క్రాస్ రోడ్ లో ఎన్టీఆర్





విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించి మాట్లాడారు. నాడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా రెండు తెలుగు రాష్ట్రాలను అభివృద్ధి పథంలో నడిపించిన గొప్ప నాయకుడు చంద్రబాబు నాయుడు అని అన్నారు. నారా చంద్రబాబు నాయుడు నాయకత్వం దేశానికి ఎంతో అవసరం అన్నారు. తెలుగు ఆశీస్సులతో చంద్రబాబు నాయుడు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని భగవంతుడిని ప్రార్థించారు. అనంతరం ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ పార్లమెంట్ మాజీ కార్యదర్శి కొల్లు నర్సయ్య. మండల పార్టీ మాజీ అధ్యక్షులు సాతులూరు గురవయ్య. కోదాడ పట్టణ మాజీ అధ్యక్షులు ఉప్పుగండ్ల శ్రీనివాసరావు.మండల పార్టీ ఉపాధ్యక్షులు కొల్లు సత్యనారాయణ గుల్లపల్లి రమేష్. ముంద్రా రామారావు. చీమల మహేష్. కోదాడ రేవంత్ రెడ్డి. కొత్త నరేష్ రెడ్డి.ఏటుకూరు సురేష్. షేక్ బాబా.షేక్ హబీబ్. బూరుగడ్డ థామస్.మాదాల రాంబాబు.సోమపొంగు సహదేవ్. సజ్జ రామ్మోహన్రావు. నాగేశ్వరరావు. బత్తినేని రవీంద్ర. తాళ్లూరి సూర్యనారాయణ. దండా నాగేశ్వరరావు. కొల్లు నరసింహారావు. తూముల ఏడుకొండలు. హనుమంతరావు.బత్తినే నాగేశ్వరావు. నర్రా రమేష్. సామర్తపు రాజు. బండారుపల్లి బాబురావు. దండమూడి బాబురావు. సిరిపురపు జ్యోతి బోస్. కొమ్ము వీరయ్య.నరేష్. తదితరులున్నారు.

# గ్రామీణ వైద్యుల సమస్యలన్నింటినీ ప్రభుత్వం పరిష్కరిస్తుంది

**గ్రామాల్లో పేద ప్రజలకు ప్రథమ చికిత్స అందించి ప్రాణాలు కాపాడే దేవుళ్ళు గ్రామీణ వైద్యులు**

**గ్రామీణ వైద్యులపై దాడులు జరగకుండా రక్షణ కల్పిస్తాం**

**గ్రామీణ వైద్యులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలన్నీ వర్తింప చేస్తాం**

**కోదాడలో గ్రామీణ వైద్యుల సంఘం భవన ఏర్పాటు ఎమ్మెల్యే పద్మావతి సహకారం తో స్థలాన్ని సమకూర్చేందుకు కృషి చేస్తా**

**జిల్లా గ్రంధాలయ సంస్థ అధ్యక్షుడు వంగవీటి రామారావు**

కోదాడ టౌన్ ,ఏప్రిల్ 20 (ప్రజా జ్యోతి):
గ్రామీణ వైద్యుల సమస్యలన్నిటిని ఎమ్మెల్యే పద్మావతి మంత్రి ఉత్తంకుమార్ రెడ్డిల సహకారంతో ప్రభుత్వం దృష్టి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని సూర్యాపేట జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు వంగవీటి రామారావు అన్నారు. ఆదివారం కోదాడ పట్టణంలోని పబ్లిక్ క్లబ్ ఆడిటోరియంలో తెలంగాణ ఆర్ఎంపి



,పి.ఎం.పి గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం కోదాడ డివిజన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన డివిజన్ స్థాయి సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. గ్రామీణ వైద్యులపై దాడులు జరగడం బాధాకరమని గ్రామీణ వైద్యులకు ప్రభుత్వం నుంచి రక్షణ కల్పిస్తామన్నారు. గ్రామాల్లో పేద ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ ప్రథమ చికిత్స చేసి ప్రాణాలు కాపాడే దేవుళ్ళు గ్రామీణ వైద్యులు అని కొనియాడారు. గ్రామీణ వైద్యులకు ఫస్ట్ ఎయిడ్ చేసుకునేందుకు ప్రభుత్వం తరఫున సర్టిఫికెట్లు అందించేందుకు కృషి చేస్తానన్నారు. గ్రామీణ వైద్యులకు ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ కార్యక్రమాలు అన్నింటిని వర్తింప చేస్తామన్నారు కోదాడలో గ్రామీణ వైద్యుల సంఘం భవన నిర్మాణానికి స్థలం మంజూరు చేయించాలని సంఘం పక్షాన విజ్ఞప్తి చేయగా స్పందించిన ఆయన ఎమ్మెల్యే పద్మావతి సహకారంతో సంఘ భవనానికి స్థలం ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం సంఘం ఆధ్వర్యంలో గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు వంగవీటి రామారావుని ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా అమరులైన ఆర్ఎంపీలకు ఘనంగా నివాళులర్పించారు అనంతరం సీనియర్ గ్రామీణ వైద్యులకు మెమెంటో లు అందజేసి ఘనంగా సత్కరించారు. రాష్ట్ర నాయకులు డాక్టర్ బ్రహ్మం అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు వెంకన్న ,సూర్యాపేట జిల్లా అధ్యక్షులు గోపాల లక్ష్మీ నరసయ్య, జిల్లా ఉపాధ్యక్షులు సరికొండ నాగరాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి పోలిశెట్టి రాజేందర్, జిల్లా సహాయ అధ్యక్షులు రహిమతుల్లా, జిల్లా కోశాధికారి జెర్రిపోతుల లక్ష్మణ్ గౌడ్, ఖమ్మం జిల్లా అధ్యక్షులు బి వెంకటేశ్వర్లు, మండలాల అధ్యక్షులు శ్రీరాములు, సైదులు, వెంకటప్ప చారి, మురళీకృష్ణ,సైదులు, బిక్షం, కోదాడ మండల ఇన్చార్జిలు విక్రమ్, తుమాటి రామకృష్ణ ,గోవింద నవీన్ కుమార్, హుజూర్నగర్ నియోజకవర్గ అధ్యక్షులు మన్సూర్ అలీ ,అనంత రాములు సాంబయ్య చారి, రమేష్ పలు మండలాల జిల్లాల బాధ్యులు తదితరులున్నారు.

# గ్రామపంచాయతీకి వచ్చిన ఖజానా ఎటుపాయే..?

**ఆర్టిఐ వేసిన కూడా తేల్చని అని అధికారులు**

**మూడు నెలలు గడుస్తున్న తేల్చని అధికారులు**

**అధికార పార్టీకి కొమ్ము కాస్తున్నారంటున్న బీఆర్ఎస్ యువజన నాయకులు**

ఆత్మకూర్ ఎం, ఏప్రిల్ 20 (ప్రజా జ్యోతి):
యాదాద్రి భువనగిరి ఆత్మకూరు మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో యాదాద్రి భువనగిరి జిల్లా భారత రాష్ట్ర




సమితి విద్యార్థి విభాగం అధ్యక్షులు దేవరపల్లి ప్రవీణ్ రెడ్డి మాట్లాడుతూ ఆత్మకూరు గ్రామపంచాయతీలో జరిగిన అవినీతి అక్రమాలపై నిగ్గు తేల్చేందుకు గ్రామా విద్యార్థి నాయకుడు మహమ్మద్ అహ్మద్ సమాచార హక్కు చట్టం కింద దరఖాస్తు చేసుకోవడం జరిగింది దాదాపుగా మూడు నెలలు పూర్తికావస్తున్న నేటికీ గ్రామపంచాయతీ కి సంబంధించిన ఎటువంటి వివరాలు ఇవ్వలేదు దీనిపై మొదటి అప్పీలు కూడా చేయడం జరిగింది దానికి కూడా ఇప్పటివరకు ఎటువంటి స్పందన లేదునీ అక్రమాలపై కలెక్టర్ జిల్లా పంచాయతీ అధికారికి ఆధారాలతో సహా ఫిర్యాదు చేయడం జరిగింది వాటిపై విచారణ పేరుతో సమయం వృథా చేస్తూ కాలయాపన చేస్తున్నారునీ ఎవరిని కాపాడడానికి పంచాయతీ సెక్రటరీ మండల పరిషత్ అధికారులు ఈ విధంగా వ్యవహరిస్తున్నారు.మూడు రోజుల్లో అడిగిన వివరాలు ఇవ్వకపోతే కోర్టుకు వెళ్లడానికి కూడా వెనకాడమని హైకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేసి ప్రతివాదులుగా ఎంపీవో ఎంపీడీవో పంచాయతి సెక్రటరీలను చేరుస్తామని హెచ్చరిస్తున్న



అంటూ అదేవిధంగా కొందరు నాయకులు అక్రమాలపై పోరాడుతున్న విద్యార్థి నాయకులను అధికార బలంతో బెదిరింపులకు దాడులకు ప్రయత్నం చేస్తే ఊరుకునే ప్రసక్తే లేదని వెయ్యి మందితో ఆత్మకూరు మండల కేంద్రంలో ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు. ప్రభుత్వ అధికారులు కండువా లేని కాంగ్రెస్ కార్యకర్తలు గా వ్యవహరిస్తున్నారూ. రాబోయే రోజు ల్లో ఇదేవిధమైన నిర్లక్ష్యం కొనసాగితే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని తెలియజేస్తునం. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్వి మండల అధ్యక్షులు చుంచు నాగరాజు బిఆర్ఎస్వి మండల యువజన అధ్యక్షులు ప్రతి కంఠం శాంతన్ రాజు నియోజక వర్గా నాయకులు రాగిరు నరసింహ,నియోజక యువజన వర్గ ప్రధాన కార్యదర్శి మహ్మద్,పట్టణ విద్యార్థి అధ్యక్షులు గడ్డం సతీష్,మండల యువజన నాయకులు పంజల రాజు,పంజల సాయి తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ ఎలకతుర్తి బహిరంగ సభ స్థలాన్ని సందర్శించిన నాయకులు

చండూర్ ఏప్రిల్ 20 (ప్రజా జ్యోతి ):
ఏప్రిల్ 27 న వరంగల్ ఎలక్క తుర్తి లో జరిగే బి ఆర్ ఎస్ బహిరంగ



స్థలాన్ని ఆదివారం చండూరు మండలానికి చెందిన పలువురు ముఖ్య నాయకులు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి తో కలిసి వెళ్లి సందర్శించారు. బహిరంగ సభకు వచ్చే కార్యకర్తలకు, ప్రజలకు అభిమానులకు, మంచినీటి వసతులు, టాయిలెట్ వసతి, కార్లు బైక్ లకు రవాణా సౌకర్యము పార్కింగ్ స్థలములు కేటాయించి ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు జరుగుతున్నాయని పెద్ద ఎత్తున తరలివచ్చి బహిరంగ సభను జయప్రదం చేయాలని ప్రజలను, కార్యకర్తలను వారు కోరారు. సందర్శించిన వారిలో రాష్ట్ర నాయకులు ఎత్తపు మధుసూదన్ రావు, కార్మిక విభాగం జిల్లా అధ్యక్షులు గుర్రం వెంకట్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు బొమ్మరబోయిన వెంకన్న, మాజీ జెడ్పిటిసి అన్నపర్తి సంతోషి శేఖర్, యువజన విభాగం అధ్యక్షులు ఉజ్జిని అనిల్ రావ్, బొడ్డు సతీష్, నక్క సుధీర్, తదితరులు పాల్గొనడం జరిగింది.



## తెలంగాణ క్లాసిక్ పవర్ లిఫ్టింగ్ పోటీల్లో కోదాడ క్రీడాకారుల ప్రతిభ

**పవర్ లిఫ్టింగ్ పోటీల్లో సత్తాచాటిన ఖ్యాతి స్పోర్ట్స్ అకాడమీ క్రీడాకారులు**

కోదాడ టౌన్ ,ఏప్రిల్ 20 (ప్రజా జ్యోతి):
తెలంగాణ క్లాసిక్ పవర్ లిఫ్టింగ్ చాంపియన్ షిప్ 2025 పోటీల్లో కోదాడ ఖ్యాతి స్పోర్ట్స్ అకాడమీ క్రీడాకారులు సత్తా చాటారు. హైదరాబాదులో శుక్ర,





శనివారాల్లో రెండు రోజులపాటు జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో సూర్యాపేట జిల్లాలో కోదాడ ఖ్యాతి స్పోర్ట్స్ అకాడమీ కోచ్ పాలడుగు ఖ్యాతి నుంచి శిక్షణ పొందిన 14 మంది క్రీడాకారులు పాల్గొని ఓవరాల్ గా రాష్ట్రస్థాయిలో రెండవ స్థానంలో నిలిచారు. వీరిలో సాధిఖ్, పవిత్ర, సౌజన్య రాష్ట్రస్థాయిలో మూడో స్థానంలో నుంచి కాంస్య పతకం అందుకున్నారు. లక్ష్మీ ప్రసన్న, విజయ,మహేశ్వరి, వర్షిత, ఖాతిజాబేగం లు గోల్డ్ మెడల్ అందుకోగా ఊహవిజేత,గౌరీ, అనూష లు వెండి పతకాలను తెలంగాణ పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ స్టేట్ ప్రెసిడెంట్ రమేష్ గౌడ్ చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా కోచ్ ఖ్యాతి మాట్లాడుతూ తన అకాడమి నుంచి క్రీడాకారులు రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబరచడం తనకు ఎంతో సంతోషకరంగా ఉందని రానున్న రోజుల్లో జాతీయ అంతర్జాతీయ స్థాయిలో జరిగే పవర్ లిఫ్టింగ్, వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో కూడా కోదాడ ప్రాంతం నుంచి క్రీడాకారులను తీర్చుదిద్దుతానని తెలిపారు.

## గురువుల బోధనతోనే.. గౌరవప్రద జీవితం .!

నిడమనూరు,ఏప్రిల్ 20(ప్రజాజ్యోతి): ఉపాధ్యాయులు తమకు నేర్పిన విద్యాబుద్ధులతోనే నేడు సమాజంలో గౌరవ ప్రధముగా జీవిస్తున్నామని మండల పరిధిలోని ముకుందాపురం నలంద ఉన్నత పాఠశాల విద్యార్థులు అన్నారు.నలంద ఉన్నత పాఠశాలలో 2005-2006 లో పదొవ తరగతి విద్యనభ్యసించిన నలంద ఉన్నత పాఠశాల విద్యార్థులు ఆదివారం



ముకుందాపురం నలంద ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఏర్పాటు చేసుకున్నారు.దీనికి విద్యాబుద్ధులు నేర్పిన పూర్వ ఉపాధ్యాయులంత హాజరైయ్యారు.తమ జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ ఎవరు ఎలాంటి హోదాలో ఉద్యోగం చేస్తూ స్థిరపడ్డారో వారి గురువులకు ఒక్కొక్కరు చెప్పుకుంటూ విలవించారు.దాదాపుగా రెండు దశాబ్దాల తర్వాత ఒకరినొకరు పలకరించుకుంటూ ఒక్కసారిగా తమ ఉపాధ్యాయులను చూడడంతో భావోద్వేగానికి గురయ్యారు.తాము విద్యాబుద్ధులు నేర్పిన విద్యార్థులంతా జీవితంలో స్థిర పడడంతో పూర్వ ఉపాధ్యాయులంతా ఆనందం వ్యక్తపరిచారు.పూర్వ విద్యార్థులు హాజరై పాఠశాలలో చేసిన చిన్ననాటి అల్లర్లను గురువులు బోధించిన విషయాలను గుర్తు చేసుకుంటూ రోజంతా ఆనందంతో గడిపారు.భవిష్యత్తులో తామంతా ఉన్నత శిఖరాలను అధిరోహించిన ప్రతి ఒక్కరూ కలిసి ఉండాలని నిర్ణయించుకున్నారు.ఈ కార్యక్రమంలో పూర్వ ఉపాధ్యాయులు,రాములు, నాగార్జున,మహమ్మద్ కరీం, మండారి వెంకటేశ్వర్లు,నాగరాజు పూర్వ విద్యార్థులు మాజీ సర్పంచ్ కేశ శంకర్,చల్ల రవి,పి.నరేష్ చారి, మహేష్,కప్పి ఉపేందర్, మల్లికంటి చంద్ర శేఖర్,రేఖ శ్రీను,శ్వేత, ధనలక్ష్మి,,షేక్ నజీమ,సరిత,వినోద తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శ పాఠశాలలో ఏప్రిల్ 27న ప్రవేశ పరీక్ష



నాగిరెడ్డిపేట,ఏప్రిల్20(ప్రజాజ్యోతి): తెలంగాణ స్టేట్ మోడల్ స్కూల్స్ అడ్మిషన్ టెస్ట్ -2025 ఏప్రిల్ 27 న నిర్వహించనున్నారు. ఆరవ తరగతి ప్రవేశ పరీక్షలు ఉదయం 10 నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు అదేవిధంగా ఏడవ తరగతి నుంచి తొమ్మిదో తరగతి వరకు ప్రవేశాలకు మధ్యాహ్నం 2 నుండి సాయంత్రం 4 గంటల పరీక్ష నిర్వహించబడుతుందని. ప్రవేశ పరీక్షలకు దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు https://telanganams.cgg.gov.in వెబ్సైట్ నుండి హాల్ టిక్కెట్లను డౌన్‌లోడ్ చేసుకోవచ్చని పాఠశాల ప్రిన్సిపాల్ రాం ప్రసాద్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. 2025-2026 విద్యాసంవత్సరంలో మార్చి 20 తేదీలోపు ఆన్ లైన్ లో దరఖాస్తులు చేసుకున్నవారు మాత్రమే హాల్ టిక్కెట్లను డౌన్‌లోడ్ చేసుకోవచ్చని. అభ్యర్థులు షెడ్యూల్ చేసిన సమయానికి కనీసం 45 నిమిషాల ముందుగా పరీక్షా కేంద్రానికి హాజరు కావాలని ప్రిన్సిపాల్ సూచించారు.

# భిక్కనూరు గ్రామంలో పంచాయతీ కార్యదర్శి సంతకాల ఫోర్జరీ

- ఈ పంచాయతీ వెబ్సైటును దుర్వినియోగం చేసిన వారిపై చర్యలేవి ?
- దోమకొండ మండల కేంద్రంలోని ఓ దస్తావేజులేఖరే ప్రధాన సూత్రధారి అని ఆరోపణలు?
- గతంలో రాజంపేట మండల కేంద్రంలో జరిగిన తప్పును తప్పుదోవ పట్టించిన దస్తావేజులేకరీ ?
- ఆర్టిఐతో నిజాలు వెలుగులోకి
- దోమకొండ సబ్ రిజిస్టర్‌లో జరిగే అవకతవకలపై ఏసీబీ అధికారుల ఆరా?



కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి ఏప్రిల్ 20. కామారెడ్డి జిల్లా బిక్కనూర్ గ్రామంలో పంచాయతీ కార్యదర్శి సంతకాన్ని ఫోర్జరీ చేసి అసెస్మెంట్ నెంబర్ వేసుకొని తద్వారా భూమిని రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. దీని అంతటికీ కారణం దోమకొండ మండల కేంద్రంలోని దస్తావేజులేఖరే ప్రధాన సూత్రధారి అని ఆరోపణలు ఉన్నప్పటికీ ఆ సంబంధిత దస్తావేజులేఖరి తన పలుకుబడిని ఉపయోగించి అధికారులను తప్పుదోవ పట్టించి ఎవరు ఏమి చేయలేరు అన్న ధీమాతో ఇప్పటికీ పంచాయతీ వెబ్సైట్ను అనధికారికంగా వాడుకుంటున్నట్లు సమాచారం. అయినప్పటికీ అధికారులు మాత్రం పూర్తిస్థాయి విచారణ చేయడంలో విఫలమవుతున్నారు. గతంలో రాజంపేట గ్రామంలో ముగ్గురు కుటుంబ సభ్యులకు సంబంధించిన భూమిని వారికి తెలియకుండా వారి కుటుంబ సభ్యులకు చెందిన ఒకరి పేరు పైనే అసెస్మెంట్ నెంబర్ వేసి అక్రమంగా పంచాయతీ వెబ్సైట్లోకి ప్రవేశించి అందులో ఆ నెంబర్ను వేయడంతో సంబంధిత రిజిస్టర్ అతని పేరు పైన భూమిని రిజిస్ట్రేషన్ చేశారు. సదరు కుటుంబ సభ్యులు గొడవ చేయడంతో అధికారులు కలగజేసుకొని వారి మధ్య రాజి కుదుర్తమని ప్రయత్నించడంతో ఆ ప్రయత్నం విఫలమైంది దీంతో సంబంధిత బాధ్యులు కోర్టును ఆశ్రయించేందుకు సిద్ధమవుతున్నారు అని సమాచారం. ఇటీవల బిక్కనూర్ గ్రామపంచాయతీ పరిధిలో పంచాయతీ కార్యదర్శికి సమాచారం లేకుండా రెండు అసెస్మెంట్ నెంబర్లు పంచాయతీ సంతకం ఫోర్జరీ చేసి, ఇంటి నెంబర్, 3-89/2/%రూ%, అసెస్మెంట్ నెంబర్,883, సృష్టించి అక్రమంగా ఈ పంచాయతీ వెబ్సైట్లోకి ప్రవేశించి డాక్యుమెంట్ నెంబర్ 312/2024, లో497.77 గజాల స్థలాన్ని తేదీ 22 జనవరి 2024న రిజిస్ట్రేషన్ చేశారు. దీంతోపాటు అదే సమయంలో అసెస్మెంట్ నెంబర్ దానిని పెట్టి డాక్యుమెంట్ నెంబర్ 311/2024, 470.30 గజాల స్థలాన్ని రిజిస్ట్రేషన్ చేశారు. ఒక అసెస్మెంట్ నెంబర్ పై ఒకేసారి రిజిస్ట్రేషన్ చేయవలసి ఉండగా సంబంధిత రిజిస్టర్ మాత్రం ఒక అసెస్మెంట్ నెంబర్తో, ఒకే ఇంటి నెంబర్ పై రెండు సార్లు రిజిస్ట్రేషన్ చేశారు. ఈ విషయంపై సంబంధిత గ్రామపంచాయతీ కార్యదర్శి వివరణ కోరగా తాము అట్టి అసెస్మెంట్ నెంబర్లను జారీ చేయలేదన్నారు. ఈ విషయంపై సంబంధిత రిజిస్టర్ ను వివరణ కోరగా ఈ పంచాయతీ వెబ్సైట్లో ఆ నెంబరు ఉండడంతోనే తాను రిజిస్ట్రేషన్ చేయడం జరిగిందన్నారు. వీటి అన్నిటిని ఆధారంగా చేసుకుని జిల్లా పంచాయతీ అధికారులకు ఫిర్యాదు చేసిన ఇప్పటివరకు ఎలాంటి చర్యలు లేవు.

**కోట్లకు పడగలెత్తిన ఆ దస్తావేజులేకరి..**

ఆ దస్తావేజులేఖరీ సామాన్య స్థాయి నుండి కోట్లకు పడగలెత్తడంతో పలువురు ఆ దస్తావేజులేఖరిపై దృష్టి పెట్టగా పలు ఆసక్తికర విషయాలు బయటకు వచ్చాయి. రాజంపేట, భిక్కనూర్ లతోపాటు ఇటీవల వెలుగు చూసినా దోమకొండ గ్రామంలో జరిగిన తప్పుడు అసెస్మెంట్ నెంబర్ రిజిస్ట్రేషన్ ప్రధాన సూత్రధారి ఆ దస్తావేజులేఖరి అని ఆ చుట్టుపక్కల ప్రజలు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి సరియైన విచారణ చేసి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సబ్ రిజిస్టర్ పరిధిలోని వివిధ గ్రామాల ప్రజలు కోరుతున్నారు. ఈ విషయాలపై పత్రికల్లో ప్రచురితం కాగా ఏసీబీ అధికారులు దోమకొండ సబ్ రిజిస్టర్ కార్యాలయం పరిధిలో జరుగుతున్న అవకతవకలపై దృష్టి సారించి అధికారుల నుండి సమాచారాన్ని సేకరిస్తున్నట్లు తెలిసింది.

# కురుమ కులస్తులకు ప్రభుత్వ సహకారం ఎల్లప్పుడు ఉంటుంది

- ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్



ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి: కాంగ్రెస్ ప్రభుత్వం తరపున తమ వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ అన్నారు. నిజామాబాద్ పట్టణంలోని పులాంగ్ రోడ్ లో కురుమ సంఘ కమ్యూనిటీ హాల్ ను ఆదివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన భవన నిర్మాణానికి కృషి చేసిన సభ్యులందరినీ అభినందిస్తూ వారందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి,ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహార్ బిన్ హంధాన్,రైతు కమిషన్ సభ్యులు గడుగు గంగాధర్,నుడా చైర్మన్ కేశ వేణు,మార్కెట్ కమిటీ డైరెక్టర్ జె.మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ వైస్ చైర్మన్‌గా జిలకర్ విజయానంద్

- జేసీఐ ఇండియా అలుమ్ని జాతీయ వైస్ చైర్మన్ జైకుమార్ చే ప్రశంసాపత్రం






ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి: జేసీఐ ఇండియా అలుమ్ని జాతీయ వైస్ చైర్మన్ జైకుమార్ అధికార పర్యటన లో భాగంగా జోన్ 12వ సమావేశం హైదరాబాద్ లో ఒక హెూటల్ లో నిర్వహించారు. 2025 కార్యక్రమాల వివరాలు,తదిర అంశాలపైన సమావేశం నిర్వహించారు. దీనిలో భాగంగా ఉత్తమ ప్రతిభ కనబరచిన వారిని జాతీయ వైస్ చైర్మన్ జైకుమార్ ప్రశంస పత్రాలు అందచేశారు. జిల్కార్ విజయానంద్ కు మంచి కార్యక్రమాలు నిర్వహించినందుకు ఉత్తమ వైస్ చైర్మన్ గా ప్రశంస పత్రం అందజేశారు. ఈ కార్యక్రమం లో జోన్ చైర్మన్ డీవీఎస్ పీ గుప్తా,జాతీయ,జోన్ అధికారులు మనోజ్ , వినయ్ మెహతా,ప్రశాంత్,నవీన్ చావ్లా, శ్యాంసుందర్, శ్రీనివాస్ ,రాధాకృష్ణ,విశాఖ మాశంకర్,మాజెట్టి నవీన్ సభ్యులు పాల్గొన్నారు.

# బాధితులను ఇబ్బందులు పెడుతున్న ఫైనాన్స్ కంపెనీలు






కామారెడ్డి రూరల్ ప్రజా జ్యోతి ఏప్రిల్ 20 ప్రైవేటు ఫైనాన్స్ వేధింపులు రోజురోజుకు ఎక్కువ అవుతున్నాయి. ప్రైవేట్ ఫైనాన్స్లో లోన్లు తీసుకొని కట్టలేక చాలామంది ఇబ్బందులు పడుతున్నారు. ఈ ఘటన కామారెడ్డి మున్సిపాలిటీ పరిధిలోని టేక్రియాల్లో చోటు చేసుకుంది. సమయం ఇవ్వాలి ఈఎంఐ డబ్బులు కడతామని బాధితులు ఫైనాన్సు సిబ్బందిని వేడుకున్న దురుసుగా ప్రవర్తించారని ఆవేదన వ్యక్తం చేశారు. వేధింపులకు గురి చేస్తున్న ఫైనాన్సై చర్య లు తీసుకోవాలని బాధితులు కోరారు.

# సంగమేశ్వర కాలనీలో భారీ చోరీ

- 12 తులాల బంగారం 20 తులాల వెండి, 21 వేల నగదు అపహరణ



బాన్సువాడ టౌన్ ప్రజా జ్యోతి 20. బాన్సువాడ పట్టణంలోని సంగమేశ్వర కాలని లో చోరి జరిగింది. చనంగారి అంజయ్య సోదరి మరియు తల్లి సాయమ్మ ఇతర కుటుంబ సభ్యులు రాత్రిపూట ఉడకపోత ఉండడంతో కింద ఇంటికి తాళం వేసి పైన దాబాపై పడుకున్నారు. అర్ధరాత్రి సమయంలో తాళాలు పగల కొట్టి దొంగలు ఇంట్లో చోరబడి సుమారు 12 తులాల బంగారం, 20 తులాల వెండి,21 వేల నగదు ఎత్తుకెళ్లినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు. సి.ఐ. అశోక్ ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎవరు కూడా ఇంటికి తాళాలు వేసి అజాగ్రత్తగా ఉండకూడదని డాబా పైన పడుకున్న ఆరు బయట పడుకున్న ఇతర గ్రామాలకు వెళ్ళిన తగు జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రజలకు సూచించారు. అనుమానాస్పదవ్యక్తులు కనబడితే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలి. మరియు బంగారం,వెండి ,డబ్బులు ఉంటే బ్యాంకుల్లో పెట్టుకోవాలని ఈ సందర్భంగా సూచించారు.

# వక్ఫ్ బోర్డ్ బిల్లుకు వ్యతిరేకంగా వేల మందితో భారీ ర్యాలీ


- పార్టీలకు అతీతంగా పాల్గొన్న మైనార్టి నాయకులు



ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి: వక్ఫ్ బోర్డు చట్టంను సవరణ చేయడాన్ని ముస్లింలు ఖండించారు. వక్ఫ్ బోర్డు ఆస్తులను ప్రభుత్వం తమ ఆధీనంలోకి తీసుకొని ముస్లిం మైనార్టీ సమాజాన్ని బలనహీన పరిచేలా కేంద్రం కుట్రపన్ను తోందని ఆరోపించారు. వక్ఫ్ బోర్డు చట్టం సవరణను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తు నగరంలో భారీ ర్యాలీ నిర్వహించారు. అదివారం నగరంలోని అర్సపల్లి నుంచి నగరంలోని నెహ్రూ పార్క్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ సలహదారు, మాజీ మంత్రి షబ్బీర్ అలీ మాట్లాడుతూ ఎట్టి పరిస్థితుల్లో వక్ఫ్ బిల్లును అమలు కానివ్వం చట్ట ప్రకారం కోర్టుల ద్వారా దాన్ని అడ్డుకుంటాం అన్నారు. వక్ఫ్ బిల్లుకు వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ తరపున రాహుల్ గాంధీ రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు సుప్రీంకోర్టులో సొంత ఖర్చులతో పిటిషన్ దాఖలు చేశాను అని గుర్తు చేశారు. వక్ఫబిల్ చట్టం చట్టబద్ధతపై సుప్రీం కోర్టులో విచారణ మొదలు పెట్టింది. కేంద్ర ప్రభుత్వానికి మొట్టికాయలు వేస్తూ వివరణ కోరిందన్నారు. విచారణకు ముందు సుప్రీంకోర్టు తమ ఎదుట రెండు ప్రశ్నలు ఉన్నాయని అవి మొదటిది కేసును విచారించాలా? లేదంటే హైకోర్టుకు అప్పగించాలా? అని పేర్కొన్నదని అన్నారు. పార్లమెంట్ చట్టం ద్వారా మత విశ్వాసంలో కీలకమైన అంతర్భాగ అంశాల్లో తలదూర్చడమే అన్నారు ఆర్టికల్ 25, 26లకు వ్యతిరేకంగా వక్ఫ్ సవరణ చట్టం ఉందని సుప్రీంకోర్టుకు తెలిపాము అన్నారు . ఆస్తుల సర్వే బాధ్యత కలెక్టర్‌కు ఇచ్చారని.. ఇది రాజ్యాంగ విరుద్ధమన్నారు. గతంలో ముస్లింలు మాత్రమే వక్ఫ్ కౌన్సిల్, బోర్డులో భాగమని.. సవరణ తర్వాత హిందువులు కూడా భాగం కావొచ్చని.. ఇది పార్లమెంటరీ చట్టం ప్రాథమిక హక్కులను ప్రత్యక్షంగా ఉల్లంఘించడమేనన్నారు. భారత అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టుపై మాకు పూర్తి స్థాయి నమ్మకం ఉందని తప్పకుండా మాకు న్యాయం జరుగుతుందన్నారు. ఈ ర్యాలీలో ఉర్దు అకాడమీ చైర్మెన్ తాహేర్, కమీటి కన్వనర్ కరీముద్ధిన్ కమాల్, హఫీజ్ లాయఖ్ ఖాన్ , మాజీ కార్పొరేటర్లు హరోణ్ ఖాన్, ఖుద్దుస్, ముజాహిద్ లతో పాటు మైనార్టి నాయకులు, యువత పాల్గోన్నారు.

# పిల్లలకు స్పోర్ట్స్ పై అవగాహన కల్పించాలి

- వేసవి సెలవులలో స్పోర్ట్స్ పై అవగాహన కల్పించాలి
- ఆరోగ్య దృశ్య ఆటలు ఆరోగ్యానికి ఎంతో మేలు - రిటైర్డ్ ఆర్మీ జవాన్ స్పోర్ట్స్ ట్రక్చర్ నరేందర్



రామారెడ్డి ఏప్రిల్ 20 (ప్రజా జ్యోతి) పిల్లల భవిష్యత్తు కొరకు తన వంతు చేయూతగా స్పోర్ట్స్ పై ఇంట్రెస్ట్ ఉన్న పిల్లలకు శిక్షణ ఇవ్వడానికి ముందుకు వచ్చిన రిటైర్డ్ ఆర్మీ ఫిజికల్ ఇన్స్ట్రక్చర్. మాట్లాడుతూ మీ పిల్లల పరీక్షలు ముగుస్తుండడంతో వారి భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని తల్లిదండ్రులు పిల్లల భవిష్యత్తు కొరకు ఏదైనా పిల్లలకు సంబంధించిన నైపుణ్యం గల ఆసక్తి ఉన్న ఆటలో శిక్షణ ఇప్పించగలరని మనవి చేయడం జరిగింది. ఎందుకంటే మన దేశంలో యువత 65% ఉన్నది అయినా కూడా మనము ఒలంపిక్స్ లో మెడల్స్ ఎందుకు సాధించలేక పోతున్నాము. ఇలా స్పోర్ట్స్ లో వెనుకబడి పోవడానికి కారణం చాలా ఉన్న ఆరోగ్య దృశ్య మన పిల్లల ఆరోగ్య భద్రత తల్లిదండ్రుల పైన ఉన్న సందర్భంగా పిల్లలను స్పోర్ట్స్ పై అవగాహన కల్పించే విధంగా ప్రోత్సహించాలని అన్నారు. కానీ కొందరి పిల్లలకు మాత్రం ఎలాంటి శిక్షణ ఇప్పించరు. కాబట్టి మన పిల్లలకు రాబోయే రోజుల లో జాతీయ అంతర్జాతీయ స్థాయిలో రాణించాలంటే దేశం పేరు ప్రఖ్యాతులు నిలపాలంటే క్రీడలు చాలా అవసరం కాబట్టి మన పిల్లలు అనవసరమైన వ్యసనాలకు గురికాకుండా ఉండాలంటే మంచి క్రీడలలో శిక్షణ ఇప్పించగలరని రిటైర్డ్ ఆర్మీ స్పోర్ట్స్ ఇన్స్ట్రక్చర్ దండే బోయిన నరేందర్ తెలిపారు.

# ఐదుగుళ్ల వద్ద వంగిన స్తంభంతో స్థానికులుకు పొంచి ఉన్న ప్రమాదం

- పట్టించుకోని విద్యుత్ అధికారులు - ప్రాణాలు పోతేనే పట్టించుకునే విద్యుత్ అధికారులు



సదాశివనగర్ ఏప్రిల్.20 ప్రజాజ్యోతి సదాశివనగర్ మండల్ భూంపల్లి గ్రామంలో ఉన్న ఐదుగుళ్ల వద్ద కిందికి వంగిన విద్యుత్ స్తంభాలతో స్థానికులు భయాందోళన చెందుతున్నారు ప్రమాదం పొంచి ఉందని స్థానికులు వాపోతున్నారు కొన్ని నెలలుగా విద్యుత్ స్తంభాలు కిందికి వగడం విద్యుత్ తీగలు నేలకు ఆనడంతో ఎప్పుడూ ఏ ప్రమాదం జరుగుతుందని ప్రజలు ఆందోళన చెందుతున్నారు తుది ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందో అని ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని భూంపల్లి గుట్ట నుండి అల్లూరి సీతారామరాజు వరకు ఉన్న విద్యుత్ పోల్ ఎక్కడ ఎక్కడ ఉన్నాయ్ వాటిని సరిచేయాలని గ్రామస్తులు విద్యుత్ అధికారులను వేడు కుంటున్నారు అంతేకాకుండా కాలినడకన. బైకులపై నడుచుకుంటూ గ్రామానికి వెళ్తున్నామని స్థానికులు అంటున్నారు ఇకనైనా విద్యుత్ అధికారులు స్పందించి కిందికి వంగిన విద్యుత్ స్తంభాలను సరిచేసి ప్రమాదాలు జరగకుండా చూడాలని భూంపల్లి గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు ప్రాణాలు పోతేనే పట్టించుకునే విద్యుత్ అధికారులు ఇకనైనా విద్యుత్ అధికారులు స్పందించి గ్రామంలో వంగి ఉన్న విద్యుత్ పోల్ సరిచేయాలని విద్యుత్ అధికారులను గ్రామస్తులు కోరుతున్నారు

# సీసీ కెమెరాలను గుడులు, మసీదులు, చర్చిల వద్ద ఏర్పాటు చేసుకోవాలి



మాచారెడ్డి ప్రజాజ్యోతి ఏప్రిల్ 20. గుడిలు, మసీదులు, చర్చిల వద్ద విధిగా సిసి కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని ఆ ఆలయాల నిర్వాహకులకు మాచారెడ్డి ఎస్ఐ అనిల్ కుమార్ సూచించారు. ఆదివార మాచారెడ్డి పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాలలో ఉన్నటువంటి గుడులు, మసీదు ల ఆర్గనైజర్స్ తో సమావేశం నిర్వహించి వారికి గుడిలు, మసీదులు, చర్చిల వద్ద తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని వారికి నోటీసులు అందజేయడం జరిగిందన్నారు. సీసీ కెమెరాలు పెట్టుకోవడం వల్ల కలిగే ఉపయోగం గురించి తెలియజేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా మాచారెడ్డి, పాల్వంచ మండల ప్రజలు వారు తమ తమ గ్రామాలలో వీధులలో ఉన్నటువంటి గుడులు, మసీదులు, చర్చిల వద్ద తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసేలా నిర్వాకలపై ఒత్తిడి తేవాలన్నారు.

# ప్రజలకు నీటి కష్టాలు లేకుండా చూడాలి

- అడుగంటిన బోరు బావులు



కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి ఏప్రిల్ 20. ఎండలు రోజురోజుకు తీవ్రమవుతుండడంతో కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా బోరు బావులు ఎండిపోయి ప్రజలకు త్రాగు నీటి కష్టాలు ఎక్కువ అయ్యాయని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ అన్నారు. జిల్లా కలెక్టర్, అధికారులు ప్రజలకు నీటి కష్టాలు లేకుండా చూడాలని కామారెడ్డి జిల్లా సిపిఎం పార్టీ శాఖ తరపున కోరుతున్నామనీ ఆయన అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ఆర్ అండ్ బి అత్యధిక గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మంచినీటి సరఫరా పై కలెక్టర్ సమీక్ష సమావేశాలు నిర్వహించడం బాగానే ఉన్నా క్షేత్రస్థాయిలో మాత్రం ప్రజలకు నీటి కష్టాలు తప్పడం లేదన్నారు. గ్రామస్థాయి నుండి జిల్లా కేంద్రం వరకు ప్రజలు నీటి కోసం కష్టపడుతూనే ఉన్నారని, రోజు రోజుకు ఎండ తీవ్రత పెరుగుతుందని కామారెడ్డి పట్టణంలో నీరు దొరకక ఇండ్లకు తాళాలు వేసి గ్రామాలకు వెళ్లే పరిస్థితి ఏర్పడిందన్నారు. గ్రామాలకు వెళ్తే ఆక్కడ సైతం నీటి కష్టాలే ఉంటున్నాయని, గ్రామాలలో బోరు బావులు సైతం ఎండిపోయి నీటికి ఇబ్బంది కలుగుతుందని, దీనిపై కలెక్టర్ సమగ్ర విచారణ చేసి ప్రజలకు నీటి కష్టాలు లేకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు వెంకట గౌడ్, మోతీరాం, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

# భాషా పండితుల కోరిక కాంగ్రెస్ ప్రభుత్వంలో నెరవేరింది

- ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్



ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి: భాషా పండితుల 30 సంవత్సరాల కోరిక నేడు కాంగ్రెస్ ప్రభుత్వంలో నెరవేరిందని ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ అన్నారు. నిజామాబాద్ పట్టణంలోని రాజీవ్ గాంధీ ఆడిటోరియంలో రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ రూప్ టీజీ ఆధ్వర్యంలో ప్రజా ప్రభుత్వ పండితుల కృతజ్ఞత సభ నిర్వహిమచారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా షబ్బీర్ ఆలీని రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. అనంతరం షబ్బీర్ అలీ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రభుత్వ ఉద్యోగులకు మొదటి తారీఖున జీతాలు ఇస్తున్నాం అని తెలిపారు. గత ప్రభుత్వాలు రాష్ట్రాన్ని అప్పుల్లోకి నెట్టిన ఎంతో కష్టపడి రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని ముందుకు తీసుకువెళ్తున్నారని అన్నారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు ఇచ్చామని, రాష్ట్రంలో నేటి వరకు 60 వేల ఉద్యోగాలు భర్తీ చేసామని తెలిపారు. రాబోయే విద్యా సంవత్సరానికి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచే బాధ్యత ఉపాధ్యాయులదే అని వారికి నాయకుల సహకారం ఉంటుందని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులు ప్రభుత్వానికి సహకారం అందించి విద్య కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని అన్నారు. ఈ విషయం ప్రజల్లో తీసుకెళ్లాలి అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ పండిత పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తిరుమల కాంతి క్రిష్ణ, జిల్లా అధ్యక్షులు జమిలుల్లా, ప్రధాన కార్యదర్శి కె.వి.రమణాచారి, రాష్ట్ర కోశాధికారి బిక్షపతి, సహాధ్యక్షులు శర్మ, లక్ష్మీనారాయణ, ఘనపురం దేవేందర్, గంట్యాల ప్రసాద్, నాగమణి, శాలి అరుణోదయ, సతీష్, కుమార్ వ్యాస్, మక్బూల్ హుస్సెన్, వివిధ జిల్లాల బాధ్యులు పాల్గొన్నారు.

## బుధవ్వ మరణం చాలా బాధాకరం

తాజా మాజీ ఎంపీటీసీ కంకణాల నర్సింలు

తొగుట ఏప్రిల్ 20 (ప్రజా జ్యోతి): మండలంలోని వెంకట్రావుపేట గ్రామానికి చెందిన



దుర్గనోళ్ల బుధవ్వ చాలా రోజుల క్రితం నుండి అనారోగ్యంతో బాధ పడుతూ మరణించడం చాలా బాధాకరం. కుటుంబాన్ని ఓదార్చి 2500 రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. ఆ కుటుంబానికి ఎల్లవేళలా తోడు ఉంటానని హామీ ఇచ్చారు. పరామర్శించిన వారిలో వడ్డె స్వామి, ఈదుగొల్ల బాలనర్స్, ఈదిగోల్ల మల్లేశం, ఖాజీపురం నాగరాజు తదితరులు ఉన్నారు.

## సాయి ప్రణీత్ అకాల మరణం బాధాకరం

తొగుట ఏప్రిల్20( ప్రజా జ్యోతి ) : విద్యుత్ ప్రమాదం మూలంగా మండలంలోని తుక్కాపూర్ కు చెందిన సాయి ప్రణీత్ అకాల మరణం కలిచి వేసిందని మండల బి ఆర్



ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ బాసిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి లు విచారం వ్యక్తం చేశారు.. తుక్కాపూర్ లో చిక్కుడు స్వామి ని పరామర్శించారు..పండుగ లో పాల్గొనడానికి వొచ్చిన చిక్కుడు స్వామి కుమారుడు సాయి ప్రణీత్ విధ్యుత్ ప్రమాదంలో మరణించడం బాధాకరమన్నారు.. పరామర్శించిన వారిలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ దోమల కొమురయ్య, గ్రామ పార్టీ అధ్యక్షులు చెరుకు లక్ష్మారెడ్డి, నాయకులు సుతారి రాములు, బోయిని బాలరాజు, చిక్కుడు రాజు, ఎంగలి లక్ష్మణ్, అజాం, మల్లేశం తదితరులు ఉన్నారు.

## బాధిత కుటుంబాలకు అండగా ఉంటాం

తొగుట ఏప్రిల్20 (ప్రజా జ్యోతి) :
బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి తెలిపారు.. మండలంలోని వెంకట్రావుపేట కు చెందిన దుర్గనోల్ల బుధవ్వ అనారోగ్యం తో మరణించగా ఆమె మృత దేహానికి నివాళి అర్పించారు.. బుధవ్వ



మరణం పట్ల విచారం వ్యక్తం చేశారు..వారి కుటుంబ సభ్యులను ఓదార్చి తన వంతుగా రూ. 3000 ఆర్థిక సహాయం అందించారు..పరామర్శించిన వారిలో గ్రామ పార్టీ అధ్యక్షులు పులిగారి శివయ్య, నాయకులు సుతారి రాములు, ఈదుగాళ్ల పర్శరాములు, అజామ్, ఎంగలి లక్ష్మణ్, శ్రీనివాస్, స్వామి తదితరులు ఉన్నారు.

## రాంసాగర్ లో శ్రీ సీతారామచంద్రస్వామి మహొత్సవాలు

రాయపోల్ ఏప్రిల్ 20 ప్రజా జ్యోతి.
శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణ మహొత్సవ 9వ వార్షికోత్సవం సందర్భంగా





రామాలయం ముస్తాబు చేసి, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అంగరంగ వైభవంగా ఏర్పాట్లు చేశారు. నాలుగు రోజులపాటు జరిగే ఈ కళ్యాణ మహొత్సవం అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నామని భక్త బృందం సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆదివారం ప్రారంభం అయ్యాయని తెలిపారు. ఆదివారం ఉదయం ఎనిమిది గంటలకు మూల విరాట్ కి పంచామృత అభిషేకం, గణపతి పూజ, పుణ్యావాచనం, మంటపఆరాధన, కలషస్థాపన మంగళహారతి, రాత్రి 9 గంటలకు చిరుతల రామాయణం. సోమవారం రోజున ఉదయం ఎనిమిది గంటలకు ఆవాహిత దేవతాపూజ, ఆవాహిత దేవతహవనం, సామూహిక సత్యనారాయణ వ్రతాలు రాత్రి 9 గంటలకు చిరుతల రామాయణం. మంగళవారం రోజున ఉదయం ఎనిమిది గంటలకు ఆవహిత దేవతాపూజ, శ్రీ రామ మూలమంత్ర వాహనం, బలిప్రధానం, పూర్ణాహుతి, కలష ఉద్వాసన, ఆశీర్వచనం. 11:30 నిమిషాలకు శ్రావణా నక్షత్రయుక్త శుభలగ్నం పుష్కరాంశ సుమూహ్రత్రమున నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. బుధవారం రోజున ఉదయం ఏడు గంటల 30 నిమిషాలకు రాములోరి రథ ఊరేగింపు ఉంటుందని కావున భక్తులందరూ సకాలంలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కాగలరని భక్త బృందం తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పేద పండితులు, ఆలయ కమిటీ సిబ్బంది, భక్త బృందం, గ్రామ ప్రజలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## 100కిలోల ముత్యాల తలంబ్రాలు రామకోటి రామరాజు దంపతులకు అందజేసి ఘనంగా సన్మానించిన భద్రాచల దేవస్థాన ఏఈఓ శ్రావణ్ కుమార్

### రామకోటి రామరాజు కృషి, పట్టుదల అమోఘం అని కొనియాడారు

### అపర రామభక్తికి మెచ్చి ముత్యాల హారం బాహుకరణ

### గ్రామ, గ్రామాన రామభక్తిని నింపడం ఓ అద్భుత ఘట్టం

### గోటి తలంబ్రాల్లో పాల్గొన్న భక్తులకు అందజేస్థా రామకోటి రామరాజు

రాయపోల్ ఏప్రిల్ 20 ప్రజా జ్యోతి:
రామనామమే ప్రాణమని సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలోని శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ ఆధ్వర్యంలో భద్రాచల సీతారాముల కల్యానానికి ప్రతి సంవత్సరం గోటి తలంబ్రాలు అందిస్తున్నది. ఈ సంవత్సరం 250కిలోలు అందించారు. భద్రాచల దేవస్థానం ఏఈఓ శ్రావణ్ కుమార్ గారు ఆదివారం నాడు శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు రామకోటి రామరాజు దంపతులచె ప్రత్యేక పూజలు జరిపి శాలువాతో ఘనంగా సన్మానించి 100కిలోల ముత్యాల తలంబ్రాలు అందజేశారు. రామకోటి రామరాజు నిశ్వార్థ అపర రామభక్తికి మెచ్చి ముత్యాల హారాన్ని కూడా అందజేశారు. ఈ సందర్బంగా మాట్లాడుతూ అణువణున రామనామాన్ని నింపుకొని తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ, గ్రామాన తిరిగి వడ్లను గోటితో ఓలిపించి ప్రతి సంవత్సరం భక్తితో కళ్యానానికి అందిచడం రామకోటి రామరాజు రామభక్తి ఎంత గొప్పదో మాటలో చెప్పలేనిది అని కొనియాడారు. గత 26 సంవత్సరాలనుండి రామకోటి ప్రతి భక్తునిచే లిఖింపజేపిచ్చి జీవితాన్నే రామునికి అంకితం చేసి అపర రామదాసుగా చరిత్రలో నిలిచిపోయాడన్నారు. ఈయన సేవలను అమోఘమని అపర



రామదాసుగా గతంలోనే కీర్తించమని తెలిపారు. 20కిలోలు ఒకసారి, 150కిలోలు మరోసారి, 250కిలోలు ఈసారి ఇవ్వడం కృషి, పట్టుదల ఉన్న రామకోటి రామరాజుకే సాధ్యం అన్నారు. రామకోటి రామరాజు మాట్లాడుతూ త్వరలో భక్తులందరికి తలంబ్రాలు అందజెస్తానన్నారు.

## బీజేపీ తీసుకున్న ప్రతి నిర్ణయంలో బీఆర్ఎస్ సహకరిస్తుంది

సిద్ధిపేట( ప్రజా జ్యోతి )
ముస్లిం ల మీద ప్రేమ అభిమానం ఉంటే వక్ఫ్ చట్టంలో కేంద్ర



మోడీ ప్రభుత్వం మార్పులు చేర్పులు చేపట్టిన దానిపై బీఆర్ఎస్ వైఖరీ బయటపెట్టాలి అని సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అత్తు ఇమామ్ డిమాండ్ చేశారు. సిద్ధిపేటలో సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అత్తు ఇమామ్ మాట్లాడుతూ మాజీ %మీజ% ఫరూఖ్ హుస్సేన్ ముస్లిమ్ ల కోసం ఎప్పుడు పాటు పడలేదు అని అన్నారు. లేనిపోని మాటలు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పై విమర్శలు చేయడమే పనిగా పెట్టుకున్నారు అని బీఆర్ఎస్ నాయకులపై మండిపడ్డారు దేశంలో అనాడు కాంగ్రెస్ ప్రభుత్వంలో మైనారిటీలకు అందించిన 4శాతం రిజర్వేషన్ ఇప్పటికీ అమలు అవుతుంది అని అన్నారు. కేవలం ఎన్నికలప్పుడు ముస్లిమ్ ఓట్లు దండుకునేందుకు బీఆర్ఎస్ రిజర్వేషన్ 12 శాతం ఇస్తామని చెప్పి 10 సంవత్సరాలపాటు కాలయాపన చేసిందని అన్నారు. అప్పుడు ఫరూఖ్ హుస్సేన్ కు ఇవన్నీ గుర్తు రాలేదా అని అన్నారు. బీజేపీ తీసుకున్న ప్రతి నిర్ణయంలో బీఆర్ఎస్ సహకరిస్తుంది అని అన్నారు. బీజేపీ బీఆర్ఎస్ ఇద్దరు తోడు దొంగలు వారి చీకటి స్నేహం మొన్నటి %మీజ% ఎన్నికల్లో ప్రజలకు అర్థమయ్యింది అని అన్నారు. రాబోయే ఎన్నికల్లో బిజెపి బీఆర్ఎస్ పార్టీలకు ప్రజలు తగిన బుద్ధి చెప్తారు అని అన్నారు. మైనార్టీలు అందరూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వైపే ఉన్నారు అని అన్నారు. వక్ఫ్ బోర్డు చట్టాన్ని మార్చకుండా ఉండేందుకు మోడీ గద్దె దిగే వరకు పోరాటం చేస్తాం అని అన్నారు. మైనారిటీ లకు అండగా ఎప్పుడు కాంగ్రెస్ పార్టీ నిలబడిందని మైనార్టీలకు కేరాఫ్ అడ్రస్ గా కాంగ్రెస్ ఎప్పుడు రాబోయే రోజుల్లో కూడా అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి గ్యాదరి మధు. యువజన పట్టణ అధ్యక్షులు గయాజుద్దీన్ పట్టణ మైనార్టీ అధ్యక్షులు సలీం ఫయాజ్ అనిల్ పాల్గొన్నారు.

## త్వరలోనే ఆర్టీసీలో 3038 ఉద్యోగాలకు నోటిఫికేషన్

### రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

హుస్నాబాద్, ఏప్రిల్ 20 (ప్రజా జ్యోతి):
త్వరలోనే ఆర్టీసీ లో 3038 ఉద్యోగాల భర్తీ చేయనున్నట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. ఆర్టీసీ లో సుదీర్ఘ కాలం తర్వాత ఉద్యోగాల భర్తీ ప్రక్రియ ప్రారంభిస్తుండడంతో మంత్రి పొన్నం ప్రభాకర్ హర్షం వ్యక్తం చేశారు. 3038 ఉద్యోగాల భర్తీకి ఇప్పటికే ప్రభుత్వం అనుమతి ఇచ్చిందని త్వరలోనే నోటిఫికేషన్ వేసి సాధ్యమైనంత త్వరలోనే ఉద్యోగాల భర్తీ ప్రక్రియ పూర్తి చేస్తామని వెల్లడించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజాపాలన ప్రభుత్వం ఆర్టీసీ లో మహిళలకు ఉచిత ప్రయాణం అందిస్తుందని దీని ద్వారా ఆర్టీసీ లో మహిళా ప్రయాణికుల సంఖ్య భారీగా పెరిగిందని వెల్లడించారు. ఇప్పటి వరకు ఆర్టీసీ లో 165 కోట్ల మంది మహిళలు ఉచితంగా ప్రయాణం చేశారని వారు 5500 కోట్ల రూపాయలు ఆదా చేసినట్లు పేర్కొన్నారు. ఇప్పటికే మహాలక్ష్మి కోసం కొత్త బస్సులు కొనుగోలు చేశామని ఇప్పుడు ఉద్యోగాల భర్తీకి ఆర్టీసీ సన్నద్ధం అయిందని పేర్కొన్నారు. మొత్తం 3038 ఉద్యోగాల్లో డ్రైవర్ -2000, శ్రామిక్ -743, డిప్యూటీ సూపరిండెంట్ (ట్రాఫిక్) - 84, డిప్యూటీ సూపరిండెంట్ (మెకానికల్) - 114, డిపో మేనేజర్/ అసిస్టెంట్ ట్రాఫిక్ మేనేజర్ - 25, అసిస్టెంట్ మెకానికల్ ఇంజనీర్ - 18, అసిస్టెంట్ ఇంజనీర్ (సివిల్) - 23, సెక్షన్ ఆఫీసర్ ( సివిల్) -11, అకౌంట్ ఆఫీసర్స్ - 6, మెడికల్ ఆఫీసర్స్ జనరల్ - 7, మెడికల్ ఆఫీసర్స్ స్పెషలిస్ట్ - 7 పోస్టులకు త్వరలోనే నోటిఫికేషన్ ద్వారా భర్తీ చేయనుంది. ఇప్పటికే ప్రజాపాలన



ప్రభుత్వంలో నిరుద్యోగులకు పెద్ద పీఠ వేస్తూ దాదాపు 60 వేలకు పైగా ఉద్యోగాలను భర్తీ చేసిందన్నారు. ఇప్పుడు మరోసారి భారీస్థాయిలో ఉద్యోగాల నోటిఫికేషన్లు క్యాలండర్ ప్రకారం విడుదల చేయనుందని నిరుద్యోగులు సద్వినియోగం చేసుకొని బాగా ప్రిపేర్ కావాలని సూచించారు. ఆర్టీసీ లో సుదీర్ఘ కాలం తర్వాత ఉద్యోగాల భర్తీ జరుగుతుండడంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క లకు మంత్రి పొన్నం ప్రభాకర్ ధన్యవాదాలు తెలిపారు.

## భూ భారతితో భూములకు భరోసా

### అవగాహన సదస్సులో కలెక్టర్ రాహుల్ రాజ్

కౌడిపల్లి ప్రజా జ్యోతి, ఏప్రిల్ 20:
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూ భారతి' నూతన ఆర్.ఓ.ఆర్ చట్టంతో భూములకు భరోసా లభిస్తుందని




కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. మెదక్ జిల్లా కౌడిపల్లి మండల కేంద్రాలలో భూభారతి నూతన చట్టంపై రైతులకు ఆదివారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులలో కలెక్టర్ పాల్గొని, భూభారతి చట్టంపై, అందులోని అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరిస్తూ రైతులకు అవగాహన కల్పించారు. కలెక్టర్ భూభారతి చట్టం గురించి క్షుణ్ణంగా వివరిస్తూ కొత్త ఆర్ ఓ ఆర్ చట్టం విధి విధానాలను రైతులకు తెలియజేశారు. భూభారతి చట్టం- 2025పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి కలిగి ఉండాలని సూచించారు. నూతన చట్టంలో భూ సమస్యలకు వెసులుబాటు పొందుపరచడం జరిగిందని అన్నారు. భూ భారతి చట్టం ద్వారా భూ సమస్యలను స్థానిక రెవెన్యూ , ఆర్డిఓ, జిల్లా కలెక్టర్ సత్వరమే పరిష్కరించే అవకాశం ఉన్నందున ఈ చట్టంపై ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. మ్యూటేషన్ ద్వారా వచ్చే సమస్యలను పరిష్కరించడం కోసం స్థానిక రెవెన్యూ అధికారులు దరఖాస్తు చేసుకున్న గ్రామాన్ని సందర్శించి వివరాలను పరిశీలించిన అనంతరం రిజిస్ట్రేషన్ చేయడం జరుగుతుందని తెలిపారు. భూమి సర్వే నెంబర్ , సరిహద్దులు , పూర్తి వివరాలు ఏర్పాటు చేసి ప్రతి భూమికి భూదార్ నెంబర్ ఏర్పాటు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. భూ భారతి లో హక్కుల రికార్డ్ లలో తప్పుల సవరణకు అవకాశం, రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ చేసేందుకు గాను ముందుగా భూముల సర్వే, మ్యాప్ తయారీ, గ్రామ రెవెన్యూ రికార్డుల నిర్వహణ, భూ సమస్యల పరిష్కారానికి రెండు అంచెల అప్పీల్ వ్యవస్థ, మొదలగునవి భూ భారతిలో కీలక అంశాలని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో గ్రంధాలయ చైర్మన్ చిలుమల సుహాసిని రెడ్డి, ఆర్డీవో మహిపాల్ రెడ్డి, తాసిల్దార్ ఇతర జిల్లా అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



## వేసవి వినోదం... కారాదు విషాదం.!!

- పిల్లల పట్ల తల్లిదండ్రులు చాలా జాగ్రత్తగా ఉండాలి
- వేసవి సెలవులలో పిల్లలు జరభద్రం
- తూప్రాన్ సీఐ రంగా కృష్ణ సూచన

వెల్దుర్తి-తూప్రాన్ (ప్రజా జ్యోతి), ఏప్రిల్ 20:
తల్లిదండ్రులు తమ పిల్లలను ఒక కంట కనిపెడుతూ ఉండాలని, ఊహించని ప్రమాదాలను నివారించుకోవాలని తూప్రాన్ సీఐ రంగాకృష్ణ అన్నారు.పాఠశాలలకు సెలవులు రావడంతో పిల్లల పట్ల తల్లిదండ్రులు చాలా జాగ్రత్తగా ఉండాలి. ఎంత పనిలో ఉన్నా సరే పిల్లలపై ఓ కన్నేసి ఉంచాలని,పిల్లల పట్ల అప్రమత్తంగా లేకుంటే ప్రమాదాల బారిన పడే అవకాశం ఉందని అయన అన్నారు.పిల్లలను బావుల్లో, చెరువుల్లో ఈత కొట్టేందుకు పంపించొద్దని ,మైనర్ లను బైక్ నడపమని చెప్పొద్దు,




పిల్లలకు బైక్ తాళాలు కనిపించకుండా ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని,మొబైల్ ఫోన్లు, ట్యాబ్‌లు వారికి ఇవ్వొద్దని, ఇవ్వాల్సిన అవసరం అయితే మీ కనుచూపు మేరలోనే ఉండే విధంగా ఏర్పాటు చేయాలని,ప్రత్యేక గదిలో ఒంటరిగా ఉండడం వల్ల అనర్థాలకు దారి తీస్తుందని,స్నేహితులతో కలిసి దూరప్రాంతాలకు పంపించొద్దని,ఇంట్లో పెద్దలతో పిల్లలు ఎక్కువ సమయం గడిపేలా చూడాలన్నారు.వీలైనంత వరకు పిల్లలను ఇంట్లోనే ఉంచుకుని మన సంస్కృతి, సంప్రదాయాలను నేర్పించాలన్నారు.

## రత్నాపూర్ జాతర గోడపత్రిక ఆవిష్కరణ

### ఉత్సవాలు విజయవంతం చేయండి సిద్దేశ్వరానందగిరి మహారాజ్

జహీరాబాద్, ఏప్రిల్ 20( ప్రజా జ్యోతి న్యూస్ )
ఝరాసంగం, న్యాల్కల్ మండలంలోని రత్నాపూర్ గ్రామంలో వెలసిన శ్రీ బీరప్ప జాతర ఉత్సవాలను విజయవంతం చేయాలని మహా మండలేశ్వర పీఠం, బర్దిపూర్ దత్తగిరి మహారాజ్ ఆశ్రమ పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ 1008



డాక్టర్ సిద్ధేశ్వరానందగిరి మహారాజ్, అవధూతగిరి మహారాజ్ భక్తులకు పిలుపునిచ్చారు. మే 8 నుంచి 12 వరకు జరిగే ఉత్సవాలకు సంబంధించిన గోడ పత్రికను రత్నాపూర్ బీరప్ప స్వామి జాతర ఉత్సవ కమిటీ సభ్యులతో కలిసి ఆదివారం శ్రీ దత్తగిరి మహారాజ్ ఆశ్రమం బర్దిపూర్ లో ఆవిష్కరించారు. మంద పోచమ్మకు బోనాలు, గంగకు వెళ్లడం, బోనాలు, అగ్నిగుండాలు, బీరప్ప స్వామి కామరతి దేవి కళ్యాణోత్సవం, నాగెల్లి కథ, సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని పేర్కొన్నారు. మన పండుగలను, మన సంస్కృతి సాంప్రదాయాలను కాపాడు కోవాల్సిన బాధ్యత అందరి పై ఉందన్నారు. జాతర ఉత్సవాలకు ప్రతి ఒక్కరూ సహకరించి విజయవంతం చేయాలని భక్తులకు విజ్ఞప్తి చేశారు.

## టిజిఐఐసి అధికారులకు చట్టాలు చుట్టాలు అయిపోయాయి

**- కొండాపూర్ పారిశ్రామిక వాడలో దుకాణాలు లేవనెత్తిన టీజీఐసి అధికారులు**

**- కాల్ అక్కల్ గ్రామ శివారులో టిజిఐఐసి పారిశ్రామిక వాడలో తనకు చట్టం చుట్టంలా పనిచేస్తుందని దుకాణాలు యధావిధిగా కొనసాగిస్తున్నారు**

మనోహరాబాద్,- ఏప్రిల్ 20 ( ప్రజా జ్యోతి )
మండలంలోని రెండవ పారిశ్రామిక ప్రాంతంగా చెప్పుకోబడుతున్న ఈజీ ఐఐసీ అధికారులకు చట్టాలు చుట్టాలు అయిపోయాయి అని పలువురు ఆరోపిస్తున్నారు. వారకృతం కొండాపూర్ టి జి ఐ సి పారిశ్రామికవాడలో దుకాణాలు లేవనెత్తిన విషయం అదేకారులకు తెలిసిన విషయమే కళ్ళకల్, ముప్పిరెడ్డిపల్లి, కూచారం, గ్రామాల శివారులో పారిశ్రామిక వాడల్లో




యదేచ్ఛగా దుకాణాలతో పాటు బెల్ట్ షాపులు కొనసాగుతున్న టి జి ఐ సి అధికారులు ఎందుకు పట్టించుకోవడంలేదని పలువురు ప్రశ్నిస్తున్నారు. భూములు కోల్ పై జీవనోపాధి లేక కొండాపూర్ టీజీఐసీ పారిశ్రామికవాడలో కొద్దిపాటి దుకాణాలు నడిపించుతుంటే అధికారులు ఓర్వలేక టి జి ఐ ఐ సి కమిషనర్ తో పాటు సిబ్బంది దుకాణ సముదాయాలు తీసివేశారు. ఈ విషయానికొస్తే కళ్ళకల్ గ్రామ శివారులో ఉన్న ఇనుప చెవ్వలు కొనుగోలు చేసే దుకాణాలతోపాటు పలు దుకాణాలు ఎందుకు ఉన్నాయని పలువురు మధ్య ప్రశ్నలు వెల్వెత్తుతున్నాయి. నిత్యం ఏదో ఒకచోట దొంగతనం జరుగుతూ ఆ దొంగ సామాగ్రిని కొనుగోలు చేస్తున్న వాటి దుకాణాలపై అధికారులు ఎందుకు దాడులు చేయడం లేదని పలు గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. టి జి ఐ సి అధికారులకు సిద్ధ శుద్ధి ఉంటే మనోహరాబాద్ మండలంలోని పారిశ్రామిక ప్రాంతంలో ఎక్కడైనా టి జి ఐ ఐ సి స్థలంలో దుకాణ సముదాయాలు ఉంటే తీసివేయకుండా అందిన కాడికి దోచుకొని పోతున్నారని పలువురు విమర్శిస్తున్నారు.

## జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమంలో పాల్గొన్న టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకుల సొంటిరెడ్డి పున్నారెడ్డి



**కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 20 (ప్రజా జ్యోతి) :** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం 125 డివిజన్ గాజులరామారం ఎన్టీఆర్ నగర్లో నాలుగవ రోజున 125 డివిజన్ ప్రెసిడెంట్ లయక్ ఆధ్వర్యంలో నిర్వహించినటువంటి జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ కార్యక్రమంలో పాల్గొన్న టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు సొంటిరెడ్డి పున్నారెడ్డి . ఈ కార్యక్రమంలో సొంటిరెడ్డి పున్నారెడ్డి మాట్లాడుతూ మనం ఎల్లప్పుడూ మన సంవిధానాన్ని గౌరవిస్తూ కాపాడుకోవడం మన బాధ్యత అని తెలియజేస్తూ అదే విధంగా మహాత్మా గాంధీ మరియు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మన దేశానికి చేసినటువంటి సేవలను గుర్తు చేసుకోవడం జరిగినది. ఈ కార్యక్రమంలో, కాంగ్రెస్ పార్టీసీనియర్ నాయకులు లాల్ మహమ్మద్, సీనియర్ నాయకులు సంజీవరెడ్డి, మొయిన్, రెహానా బేగం, గఫర్, అంజద్, కాజా, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు దండే రాజు, శ్రీనివాస్ గౌడ్, రాజ్ కుమార్ నాయి, పవన్, మరలింగం, అన్వర్, తదితరులు పాల్గొనడం జరిగినది.

## కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో విశ్వకర్మ ప్రత్యేక పూజలో పాల్గొన్న బిజేపీ నేతలు



**కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 20 (ప్రజా జ్యోతి) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం రావుల శేషగిరి గాజులరామారం రావినారాయణ రెడ్డి నగర్ ఈస్ట్ వాస్తవ్యులు శ్రీ విశ్వకర్మ సోదరుడు కుప్పిలి కోటేశ్వరరావు ప్రత్యేక పూజలో పాల్గొన్న బిజెపి నాయకులు గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి, డివిజన్ అధ్యక్షులు సాయినాథ్ నేత రామాచారి మురళీకృష్ణ వెంకటాచారి మహేందర్ రెడ్డి జోగారావు నాగేష్ లోకేష్ వెంక రెడ్డి భాను ఈశ్వర్ రాంబాబు కొత్త పాల్గొన్నారు.

## శ్రీ రేణుక ఎల్లమ్మ పోచమ్మ కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు సొంటి రెడ్డి పున్నారెడ్డి



**కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 20 (ప్రజా జ్యోతి) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 125 డివిజన్ గాజులరామారంలో గల జశ్రీరామ్ నగర్ ఏ లో కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు ఈరోజు జరిగిన కళ్యాణంలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు తీసుకొనడం జరిగినదిఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు లాల్ మహమ్మద్, దండే రాజు, మరలింగ, పవన్, శ్రీనివాస్ గౌడ్, అన్వర్, సుధాకర్ రెడ్డి పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరంలో పాల్గొన్న కొలుకుల జైహింద్



**కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 20 (ప్రజా జ్యోతి) :** జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని షిరిడి హిల్స్ లో కీర్తిశేషులు శంకర్ నాయక్ జ్ఞాపకార్థం వారి కూతురు డాక్టర్ దివ్య రేఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి జైహింద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వైద్యులు ఉచితంగా నిర్వహించిన చెవి ,ముక్కు ,గొంతు పరీక్షలను ఆయన ప్రారంభించారు. ఈ జకార్యక్రమంలో... షిరిడి హిల్స్ అధ్యక్షులు బండ మహేందర్. నర్సింగ్ నాయక్. శేషారెడ్డి.శోభ నాయక్. మిట్టల్ ముదిరాజ్. సౌమ్య దాస్. ప్రభాకర్. అనిల్ కుమార్. శివ కుమార్. మల్లేష్. తదితరులు పాల్గొన్నారు.

## ఆనందోత్సవాల మధ్య పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**శామీర్ పేట్, ఏప్రిల్ 20,(ప్రజాజ్యోతి) :** కొల్తూరు గ్రామ పూర్వ విద్యార్థులు ఆనందోత్సవాల ఆత్మీయ సమ్మేళనం జరిపారు. ఉరుకుల పరుగుల జీవితంలో ఆత్మీయ సమ్మేళనాలు ఆనందాన్ని సంతోషాన్ని ఇస్తాయని అప్పటి ప్రధానోపాధ్యాయులు వసంత కుమారి అన్నారు. ఆదివారం మూడుచింతల పల్లి మండలం కొల్తూరు గ్రామ జిల్లా పరిషత్తు పాఠశాలలో 2009-10 విద్యా సంవత్సరం పదవ తరగతి విద్యను అభ్యసించిన పూర్వ విద్యార్థులు కొల్తూరు జిల్లా పరిషత్తు పాఠశాలలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులకు ఘన స్వాగతం పలికారు. అదే విదంగా ఈ సమ్మేళనం లో శాలువాతో సన్మానం చేసి మెమొంటో అందజేశారు. ఈ కార్యక్రమంలో అప్పటి ఉపాధ్యాయులు తిరుమలేష్, గోపాల్ చారి, మహావీర్ సింగ్, వెంకట నర్సయ్య, ఆనంద్ జోషి, విజయలక్ష్మి, రమాదేవి, హారతి, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## బతుకమ్మ బండలో మంచినీరు రాక ప్రజలు ఇక్కట్లు

- పలుమార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోని అధికారులు
- ఖాళీ బిందెలతో మహిళల నిరసన



**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 20 (ప్రజా జ్యోతి) :** హైదరాబాద్ మహానగరంలో తాగునీటి కోసం ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వేసవిలో ఎండలు ముదిరేకొద్ది నీటి ఎద్దడి మరింత తీవ్రమయ్యే పరిస్థితి నెలకొంది. ఇప్పటికే పట్టణంలో భుగర్భజలాలు అడుగంటాయి. దాదాపు 1000 అడుగుల నుంచి 1500 వందల అడుగుల లోతువరకు బోర్లు వేసినా, నీరు పడడంలేదు. కుత్బుల్లాపూర్ నియోజక వర్గం, గాజులరామారం డివిజన్ పరిధిలోని బతుకమ్మ బండ వీధులలో మంచినీరు రాక 15 రోజులు గడిచిపోతున్నాయి. మంచినీరు రాకపోవడంతో మహిళలు రోడ్లెక్కి ఖాళీ బిందెలతో నిరసన వ్యక్తం చేశారు. గుక్కెడు నీటి కోసం తీవ్ర ఇక్కట్లు పడుతున్నా మని ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక కార్పొరేటర్ రావుల శేషగిరిరావు దృష్టికి పలుమార్లు తీసుకెళ్లగా వారు స్పందించి సంబంధిత అధి కారులతో మాట్లాడిన అధికారులు నిమ్మకు నీరెత్తిన చందంగా వ్యవహరిస్తున్నా రని అన్నారు. మంజీరా వాటర్ ఏఈతో పలుమార్లు తమ సమస్యలు విన్నవిం చుకున్న పట్టించుకున్న పాపాన పోలేదని స్థానిక మహిళలు ఆరోపించారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి తాగునీటి సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు. మంచినీటి సమస్యను పరిష్కరించకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

## మరణాన్ని జయించిన మహోన్నతుడు ఏసు క్రీస్తు ప్రభువు





- అంతారంలో ఘనంగా ఈస్టర్ వేడుకలు
- ఈస్టర్ గుట్ట వద్దకు భారీగా తరలివచ్చిన క్రైస్తవులు
- బైబుల్ సందేశాన్ని ఇచ్చిన క్రైస్తవ మహిళలు
- ప్రత్యేక ప్రార్థనలు చేసిన దైవ సేవకుడు రెవ పి భాస్కర్

**తాండూర్ ఏప్రిల్ 20 ప్రజా జ్యోతి :** బైబిల్ గ్రంథంలో తెలిపిన విధముగా శుభ శుక్రవారం (గుడ్ ఫ్రైడే)రోజున సిలువపై మరణించిన యేసు క్రీస్తు ప్రభువు వారు మూడవ దినంన పెందల కడనే సూర్యోదయానికి ముందు సమాధి నుండి పునరుద్దానుడై తిరిగి లేచిన యేసు ప్రభువును స్తుతించడం కోసం అంతారం గ్రామ శివారులో గల ఈస్టర్ గుట్ట వద్దకు క్రైస్తవులు భారీ సంఖ్యలో చేరుకున్నారు. ఈ సందర్భంగా పాస్టరమ్మ స్వప్న, స్త్రీల కూటమి ప్రతినిధి భారతమ్మ లు ప్రార్థనలు, ప్రత్యేక గీతాలాపనలు బైబిల్ సందేశం ద్వారా తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శుక్రవారం రోజు సిలువ వేయబడిన యేసు క్రీస్తు ప్రభువు చెప్పిన మాట ప్రకారం మూడవ దినమున అనగా నేడు ఆదివారం రోజున పునరు ద్ధానుడై తిరిగి లేచాడానే మాట నెరవేరిందని బైబిల్ వాక్యాన్ని చదివి వినిపించారు. మనుషుల్లో మరణం పట్ల ఉన్న భయాన్ని ఏసుక్రీస్తు ప్రభువు వారు అయన పునరు త్థారన శక్తితో తీసివేయడం ద్వారా దేవునితో ధైర్యంగా విశ్వాసంతో ముందుకు కొనసాగడానికి బాటలు వేశారని తెలియ పరిచర్చారు. యేసు క్రీస్తు ద్వారా స్వస్థత పొందిన మగ్దలేని మరియ, మరి కొంతమంది ధైర్యవంతులైన స్త్రీలు సుగంధ ద్రవ్యం ను తీసుకొని యేసు క్రీస్తును సమాధి చేసిన చోటుకు చేరుకున్నారని వివరించారు.అట్టి సమాధిపై రోమా అదికారిక ముద్రతో వేయబడ్డ ఆ పెద్ద రాయి ఎవరు తొలగిస్తారన్న ఆలోచన మహిళలకు కలిగింద న్నారు.తీరా సమాధి వద్దకు వచ్చి చూస్తే వారి జీవితంలోఎన్నటికి కలుగనంత భయాందోళనకు గురయ్యారన్నారు.అప్పటికే సమాధి మీద ఉన్న బండ రాయి తొలగించ బడింది. అంతకు క్రితమే సమాధి మీద ఉన్నరాయి పరలోకం నుండి వచ్చిన ప్రభువుదూత బండరాయిని దొర్లించినట్లు లేఖనాలలో రాయబ డిందని తెలియజేశారు. అక్కడ ఏర్పాటు చేసిన కూటమిలో కీర్తనలు పాడుతూ ప్రత్యేక ప్రార్థనలు నిర్వ హించారు.సంఘ కాపరి రెవ పి భాస్కర్ ప్రత్యేక ప్రార్థనలతో ఈస్టర్ పండుగ శుభాకాంక్షలు చెప్పారు. తదుపరి సంఘస్తుల కోసం సిద్ధం చేసిన భోజనాలు చేసి ఒకరికొకరు ఈస్టర్ పండుగ శు భాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు, సంఘస్తులు స్త్రీలు పాల్గొన్నారు.

## వైభోవంగా శ్రీ భావిగి బద్రేశ్వర స్వామి రాథోత్సవ వేడుకలు





- భారీగా తరలివచ్చిన భక్తులు
- పోలీసు బందోబస్తు మధ్య ప్రశాంతంగా ముగిసిన రథోత్సవం
- ప్రత్యేక పూజలో ఎమ్మెల్యే, ఎంపి, ఎమ్మెల్సీలు

**తాండూరు ఏప్రిల్ 20 ప్రజా జ్యోతి :** వైభోవంగ శ్రీ భావిగి బద్రేశ్వర స్వామి రాథోత్సవ వేడుకలు తాండూర్ పట్టణంలోని బావిగి భద్రేశ్వర స్వామీ దేవాలయం వద్ద ఘనంగా జరిగాయి. శనివారం రోజు జాతర ఉత్సవాల సందర్భంగా దేవాలయానికి భక్తులు భారీగా తరలివచ్చారు. దీంతో దేవాలయం వద్ద జాతర శోభ సంతరించుకుంది. తాండూరు పట్టణ నడిబొడ్డున వెలసిన శ్రీ భావిగి భద్రేశ్వరుని దర్శించుకోవడం కోసం భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. జాతర ఉత్సవాల్లో భాగంగా నిర్వహిస్తున్న స్వామి రథోత్సవ వేడుకలు కమిటి చైర్మన్ పటేల్ కిరణ్ కుమార్, దేవా దాయశాఖ అధికారి ఈఓ శేఖర్ గౌడ్, ఆలయ కమిటి సభ్యుల సమక్షంలో సాగిన రథోత్సవ వేడుకలకు తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి, చేవెళ్ల పార్లమెంటు సభ్యుడు కొండ విశ్వేశ్వర రెడ్డి, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్సీ పట్టణం మహేందర్ రెడ్డి పాల్గొని స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. జాతర ఉత్సవాల్లో ప్రధాన ఘట్టాలైన రథోత్సవ వేడుకను అంగరంగ వైభ వంగా నిర్వహించారు. అదేవిధంగా 20 అర్థ రాత్రి నిర్వహించే లంకాదహన కార్యక్రమానికి దేవాదాయ శాఖ అధికారులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. ఇట్టి కార్యక్రమంలో భక్తులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## తాండూర్ ఆర్టీసీ డిపోను సందర్శించిన ఎమ్మెల్యే బీఎంర్





- అంతరాష్ట్ర సర్వీసుల కోసం మంత్రితో సంప్రదింపులు
- ప్రయాణికుల సౌకర్యార్థం దేనికైనా ప్రభుత్వం సిద్ధమే
- తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

**తాండూర్ ఏప్రిల్ 20 ప్రజా జ్యోతి :** తాండూర్ ఆర్టీసీ డిపోను స్థానిక ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ఆదివారం రోజు ఆకస్మికంగా సందర్శించారు. ఇప్పటివరకు ఏ ఎమ్మెల్యే కూడ చేయని సాహసం తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి చేశారు. ఆదివారం రోజు తాండూర్ బస్ డిపో డిపో మేనేజర్ సురేష్ ను నేరుగా కలిసి నూతన బస్సు సర్వీసులపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం మహిళాల కోసం అమలు చేస్తున్న ఉచిత బస్సు ప్రయాణంపై ఆరా తీశారు. ఆర్టీసీ డిపో మేనేజర్ సురేష్ తో నేరుగా మాట్లాడిన ఎమ్మెల్యే తాండూరు నుంచి ప్రముఖ పుణ్య క్షేత్రం బీదర్ తో పాటు కర్ణాటక రాష్ట్రం యాద్గిర్ కు నేరుగా నూతన బస్సు సర్వీసులు కల్పించాలని అయన కోరారు. ప్రయాణికుల ద్వారా వచ్చిన విన్నపంమేరకు స్పందించిన ఎమ్మెల్యే తప్పనిసరిగా రెండు ప్రాంతాలకు కూడ ప్రయాణికుల సౌకర్యార్థం కోసం బస్సు సౌకర్యం కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని డిపో మేనేజర్ సురేష్ను ఆదేశించారు. ప్రజల సౌకర్యాల కోసం ఏమాత్రం నిర్లక్ష్యం చేయకుండా వెంటనే రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ను ఫోన్లో మాట్లాడిన ఎమ్మెల్యే తాండూరు డిపో నుండి అంతర్ రాష్ట్ర సర్వీసులు ప్రారంభించాలని కోరడంతో సానుకూలంగా స్పందించిన మంత్రి తక్షణమే సర్వీసులను నడిపేందుకు ఆదేశాలు జారీ చేసినట్లు చెప్పారు. వెంటనే స్పందించిన మంత్రికి ఎమ్మెల్యే ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తాండూర్ డిపో అభివృద్ధి కోసం తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే తో పాటు పలువురు ప్రజాప్రతినిధులు ఉన్నారు.

## కామ్రేడ్ ఎల్ డి ప్రసాద్ సేవలు మరువలేనివి



### ఎస్ వీరయ్య సి.పి.ఎం కేంద్ర కమిటీ సభ్యులు

**కూకట్ పల్లి, ఏప్రిల్ 20 (ప్రజా జ్యోతి) :** కామ్రేడ్ ఎల్ డి ప్రసాద్ సేవలు మరువలేనివి ఎస్ వీరయ్య సి.పి.ఎం కేంద్ర కమిటీ సభ్యులు అన్నారు. అనారోగ్య కారణంగా ఎల్ డి ప్రసాద్ శనివారం మరణించారు. పెన్షనర్ల సంఘం నాయకులు ఎల్.డి. ప్రసాద్ భౌతిక కాయం పై సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎస్. వీరయ్య సిపిఎం జండా కప్పి నివాళులర్పించారు. అనంతరం సిపిఎం కూకట్ పల్లి మండల కమిటీ సభ్యులు, హైదర్ నగర్ శాఖ కార్యదర్శి శివప్రసాద్ అధ్యక్షతన జరిగిన సంతాప సభలో సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎస్ వీరయ్య మాట్లాడుతూ ఎల్.డీ. ప్రసాద్ అకాల మరణం పట్ల సిపిఎం రాష్ట్ర కమిటీ తరపున ప్రగాఢ సంతాపాన్ని, వారి కుటుంబానికి సానుభూతిని తెలియజేస్తున్నట్లు తెలిపారు. కామ్రేడ్ ఎల్ డి ప్రసాద్ హెచ్ఎంటిలో పనిచేస్తున్న సందర్భంగా కార్మికోద్యమంలో చురుకుగా పనిచేశారని, పదవి విరమణ అనంతరం పెన్షనర్ల సమస్యలపై అలుపెరగని పోరాటం చివరి క్షణం వరకు చేశారని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు గుర్తు చేశారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక హక్కుల్ని పనంగాబెట్టి కార్పొరేట్ల సేవలో మునిగిందని ఇలాంటి తరుణంలో కార్మికుల హక్కుల కోసం, పెన్షనర్ల హక్కుల కోసం నిలబడడానికి ఎల్.డి.ప్రసాద్ లాంటి వారి అవసరం మరింత పెరిగిందని తెలిపారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నియంతృత్వ పోకడలకు వ్యతిరేకంగా, లౌకికవాదం పై, ఫెడరలిజం పై చేస్తున్న దాడులకు వ్యతిరేకంగా జరిగిన ఉద్యమాలలో ఎల్ డి ప్రసాద్ చురుకుగా పాల్గొన్నారని తెలిపారు. ఎల్ డి ప్రసాద్ కోరుకున్న సమ సమాజ స్థాపనకు ఆయన స్ఫూర్తితో పోరాడాలని పిలుపునిచ్చారు. సిపిఎం రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ డిజి నరసింహారావు మాట్లాడుతూ చివరి వరకు తను నమ్మిన ఆశయాల సాధన కోసం పని చేశారని, అదే స్ఫూర్తితో వారి ఆశయ సాధన కోసం నిలబడడమే వారికి నిజమైన నివాళి అని అన్నారు. సిపిఎం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కార్యదర్శి పి సత్యం మాట్లాడుతూ కామ్రేడ్ ఎల్ డి ప్రసాద్ చివరి శ్వాస వరకు ప్రజా సేవకు అంకితమై పనిచేశారని కొనియాడారు. హెచ్ఎంటిలో కార్మిక ఉద్యమంలోనూ అనంతరం పెన్షనర్ల సమస్యలపై పోరాడాలని తెలిపారు. పెల్లి ప్రసాదు అంకిత భావంతో విలువలతో పని చేశారని చివరికి తన మరణం అనంతరం అంత్యక్రియలు పార్టీ పద్ధతుల్లో జరపాలని కోరుకున్నారని వారి కోరిక మేరకు కుటుంబ సభ్యులు కూడా అంగీకరించటం అభినందనీయమని అన్నారు. ఎల్ డి ప్రసాద్ నేత్రదానం చేయడం ఆదర్శప్రాయం అన్నారు. ఎల్ డి ప్రసాద్ తన ఇంటిని పార్టీ, పెన్షనర్ల సంఘం కార్యకలాపాలకు కేంద్రంగా వినియోగించారని, ఆయన సేవలు మరువలేనివని కొనియాడారు. పెన్షనర్ల సంఘం అఖిలభారత కోఆర్డినేషన్ కమిటీ చైర్మన్ రెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో పెన్షన్ల సంఘాన్ని స్థాపించడంలోనూ అభివృద్ధి పరచటంలోను పెల్లి ప్రసాదు కృషి మరువలేనిదని అన్నారు. సంఘాన్ని కార్యకలాపాల్లోనూ, ఆర్థికంగాను పటిష్టంగా నడిపారని తెలిపారు. పెన్షనర్ల సంఘానికి వారు లేని లోటు తీరలేనిదని తెలిపారు. కార్పొరేషన్ల ఉద్యమ నాయకుడు జనార్ధన్ రెడ్డి, జన విజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు ఆర్.వరప్రసాద్ సిపిఎం కూకట్ పల్లి మండల కార్యదర్శి ఎం శంకర్, బాచుపల్లి మండల కార్యదర్శి బి.వెంకటరామయ్య, పెన్షనర్ల సంఘం రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు నారాయణరెడ్డి, కృష్ణమూర్తి, పెన్షనర్ల సంఘం సంగారెడ్డి జిల్లా నాయకులు మాట్లాడుతూ నివాళులర్పించారు.

## తల్లి తండ్రులను మించిన దైవం లేదు..!

- వారి జ్ఞాపకార్థంగా చలివేంద్రాన్ని ప్రారంభించిన మాజీ వార్డు సభ్యులు కల్వకోల్ శేఖర్ గౌడ్



**నందిగామ, ఏప్రిల్ 20(ప్రజాజ్యోతి) :** తల్లి తండ్రులను మించిన దైవం లేదు అని వారి జ్ఞాపకార్థంగా చలివేంద్రాన్ని ప్రారంభించిన వారి కుమారుడు మాజీ వార్డు సభ్యులు కల్వకోల్ శేఖర్ గౌడ్. నందిగామ మండల పరిధిలోని రంగాపూర్ గ్రామంలో చౌరస్తా వద్ద ఆదివారం వారి తల్లి తండ్రులు సత్తమ్మ సాయన్న గౌడ్ జ్ఞాపకార్థంగా చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని దానాల కన్న మనిషి దాహం తీర్చడమే మానవత ధర్మమని అన్నారు. సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొని తమ మానవత్వాన్ని చాటుకోవాలని కోరారు. మండేటి ఎండలో పాదచారులకు దాహార్తి తీరుస్తున్న దయామయుడు అని పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో సత్తయ్య గౌడ్, నరసింహులు గౌడ్, నవపేట రవీందర్ గౌడ్, మాజీ సర్పంచ్ రాజు నాయక్, రూప్ సింగ్, ఆవుల అంజనేయులు, జింకల జంగయ్య, శ్రీను నాయక్, భిక్షు నాయక్, మాజీ సర్పంచ్ చంద్రయ్య, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## దేవభూమి నగర్ కాలనీలో 36 లక్షలతో మంజూరైన సిసి రోడ్డు పనులను పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 20(ప్రజా జ్యోతి) :** కుత్బు ల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని 125 డివిజన్ దేవభూమి నగర్ కాలనీ వాసుల విన్నపం మేరకు 36 లక్షలతో సిసి రోడ్లు మంజూరైన సందర్భంగా జమాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ గ ఆయా కాలనీవాసులతో కలిసి సిసి రోడ్డు పనులను పరిశీలించారు..అనంతరం దేవభూమి నగర్ కాలనీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని కాలనీ నూతన కార్యవర్గాన్ని అభినందించారు..ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ.దేవభూమి నగర్ కాలనీ అభివృద్ధికి, కాలనీ భవనం నిర్మాణానికి గత 7 సంవత్సరాల క్రితం తను స్థలం ఇచ్చానని గుర్తుచేశారు.. ఇక్కడి స్థానిక ఎమ్మెల్యే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బదనాం చేసే ప్రయత్నం చేస్తున్నాడని... అలాంటి వారికి ప్రజలు బుద్ధిచెప్పాలని కోరారు..కాంగ్రెస్ ప్రభుత్వంలోనే ప్రజా పాలన, ప్రజా అభివృద్ధి, ప్రజా సంక్షేమం సాధ్యమవుతుందని అన్నారు..ఈ కార్యక్రమంలో యువజన నాయకులు చౌదరి బుచ్చిరెడ్డి, అధ్యక్షులు బిక్షపతి గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ సంపత్, జనరల్ సెక్రటరీ రాజేష్, నారాయణ రెడ్డి, సుబ్బారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, పార్వతిషం, రజనీకాంత్, రామిరెడ్డి, నాగరాజు, నాయుడు, శ్రీనివాస్ రెడ్డి, రజనీకాంత్ రెడ్డి, పాటు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు..

## చల్లని తల్లి ఆశీస్సులతో గ్రామం సుభిక్షం


- షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్
- చేగూరులో మైసమ్మ పండుగ వేడుకలకు హాజరు
- మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు



**నందిగామ, ఏప్రిల్ 20(ప్రజాజ్యోతి) :** గ్రామాలలో అరిష్టం వాటిల్లకుండా అనాదిగా వస్తున్న ఆధ్యాత్మిక ఆచార సంప్రదాయాలను పాటిస్తూ పీడ నివారణ కోసం చేపడుతున్న మైసమ్మ తల్లి పండగ కార్యక్రమాలు ఎంతో సంతృప్తిని ఇస్తాయని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. నందిగామ మండలం చేగూరు గ్రామంలో నిర్వహిస్తున్న మైసమ్మ తల్లి పండగ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఉమ్మడి మండలాల మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్ ఆహ్వాన మేరకు హాజరయ్యారు. ఎమ్మెల్యే శంకర్ తో పాటు ఉమ్మడి మండలానికి చెందిన పలువు నాయకులు నియోజకవర్గం నుండి ఇతర నాయకులు పెద్ద ఎత్తున మైసమ్మ తల్లి పండుగకు హాజరయ్యారు. ఈ సందర్భంగా మైసమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలను చేపట్టారు. అనంతరం స్థానిక మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్ ఆహ్వానితులను ఘనంగా సన్మానించారు. గ్రామాల్లో రాజకీయాలకు పార్టీలకు అతీతంగా గ్రామస్తులు ఏకాదశి పైకి వచ్చి ఐక్యతతో గ్రామస్థాయిలో గ్రామ దేవతల పండుగలు జరుపుకోవడం శుభసూచకమని ఎమ్మెల్యే కొనియాడారు. అనాదిగా వస్తున్న ఆచార వ్యవహారాలు సంస్కృతి సాంప్రదాయాలు ఆధ్యాత్మిక చింతనలు గ్రామాల్లో తూచా తప్పకుండా పాటించడం అభినందనీయమని అన్నారు. గ్రామాలకు అరిష్టం వాటిల్లకుండా పూర్వికులు చేపట్టిన ఆధ్యాత్మిక కార్యక్రమాలు అలాగే కొనసాగుతూ ఉండడం మంచి పరిణామం అన్నారు. గ్రామాల్లో పదేళ్ల తర్వాత ఐక్యత సంతోషాలు కనిపిస్తున్నాయని ఇవి ఎల్లకాలం ఇలాగే కొనసాగాలని ఎమ్మెల్యే శంకర్ ఆశించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్ నందిగామ మండల పార్టీ అధ్యక్షులు జంగా నరసింహ యాదవ్ మండలానికి చెందిన ఆయా విభాగాల నాయకులు కార్యకర్తలు ఇతర మండలాలకు చెందిన నాయకులు ఉన్నారు.

## వివేకానంద నగర్ కాలనీలో స్పీడ్ బ్రేకర్ల ఏర్పాటు

### పరిశీలిస్తున్న జనంపల్లి పురేందర్ రెడ్డి



**కూకట్ పల్లి, ఏప్రిల్ 20 (ప్రజా జ్యోతి) :** నిత్యం రద్దీగా ఉండే వివేకా నంద నగర్ ప్రధాన రహదారిలో స్కూల్స్, కాలేజీలు ఉండడంతో వాహనాలు వేగంగా వస్తాయని స్పీడ్ బ్రేకర్లను రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జనంపల్లి పురంధర్ రెడ్డి, రామకృష్ణ మిత్రమండలి ఆధ్వర్యంలో వివేకనంద మెయిన్ రోడ్ లో స్పీడ్ బ్రేకర్లు అదేవిధంగా రామకృష్ణ వీధులు స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేశారు. ముఖ్యంగా ప్రగతి మహిళా కళాశాల యజమాని రవీందర్రావు సహకారంతో, మా మిత్రులు జి ప్రసాద్ చంగల్ రెడ్డి శ్రీనివాసరావు, మహేష్ రెడ్డి, వెంకటేశ్వరరావు సహాయ సహకారాలతో కాలనీలో స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. మిగిలి ఉన్న పనులను త్వరలో పూర్తి చేయిస్తామని, రేడియం పెయింటింగ్ సైన్ బోర్డు పనులు జరుగుతున్నాయని అన్నారు. ప్రజల సౌకర్యాయం కోసం మంచి పనులకు సహకరించిన ప్రతి ఒక్కరికి పురేందర్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు.

## ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలి

### పి ఆర్ టి యు టి ఎస్ జగిత్యాల జిల్లా శాఖ

జగిత్యాల టౌన్,ఏప్రిల్20,(ప్రజజ్యోతి)
ప్రభుత్వ పాఠశాలలో బలోపేతానికి ప్రతి ఒక్క ఉపాధ్యాయులు కృషి చేయాలని పి ఆర్ టి యు టి ఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోయినపల్లి ఆనందరావు యల్ల అమర్నాథ్ రెడ్డి కోరారు జగిత్యాల రూరల్ మండలం ఎం పీ పీ ఎస్ గుట్రాజ్ పల్లె





లో పని చేస్తూ పదవి విరమణ పొందు తున్న బుర్ర గంగాధర్ సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులు పదవి విరమణ సన్మాన మహోత్సవానికి ముఖ్యఅతిథిలుగా హాజరై వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలకు పూర్వ వైభవాన్ని తీసుకురావడానికి ఉపాధ్యాయులంతా అంకితభావంతో పనిచేయాలి అందుకు ప్రభుత్వం పూర్తి సహాయ సహకారాలు అందించాలని వారన్నారు ఉద్యోగ ఉపాధ్యాయుల్లో ఉన్న అభద్రతాభావాన్ని తొలగిస్తూ పెండింగ్లో ఉన్న సమస్యల వెంటనే ప్రభుత్వం పరిష్కరించాలి గ్రామీణ ప్రాంతాల్లో విద్యార్థుల భవిష్యత్తు కోసం ఉపాధ్యాయులు చేస్తున్న కృషిని వారు అభినందించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గంగాధర్ 29 సంవత్సరాల ఉద్యోగ జీవితంలో ఎంతోమంది విద్యార్థులను ఉత్తములు గా తీర్చిదిద్దారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజేంద్రప్రసాద్ మండల విద్యాధికారి గాయత్రి మాజీ సర్పంచ్ బాల ముకుంద డి సి ఈ బి సెక్రెటరీ మురళీ మోహన్ చారి ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## తల్లిని ఇంట్లోంచి గెంటేసిన కొడుకు

### సీనియర్ సిటీజేన్స్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ ను ఆశ్రయించిన చిన్నమ్మ

ధర్మపురి (ఏప్రిల్ 20)ప్రజా జ్యోతి :
జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం స్తంభంపల్లి గ్రామానికి చెందిన లవంగ చిన్నమ్మ అనే వృద్ధురాలిని ఆమె ఎకైక కొడుకు గోవర్ధన్ ఆమె స్వంత ఇంటి నుంచి తిట్టి,కొట్టి గెంటి వేసి



చంపుతానని బెదిరించడం తో శనివారం జిల్లా సీనియర్ సిటీజేన్స్ అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ ను ఆశ్రయించింది. ధీంతో ఆ వృద్ధురాలి తరపున హరి ఆశోక్ కుమార్ జగిత్యాల ఆర్డీవో మధుసూదన్ కు ఫిర్యాదు చేస్తూ గత 8 ఫిబ్రవరి 2025 న సీ/667/24 న వయో వృద్ధుల సంరక్షణ చట్టం కింద ఆర్డీవో జారీచేసిన ఉత్తర్వులు పాటించని కొడుకు లవంగ గోవర్ధన్ కు సంరక్షణ చట్టం సెక్షన్ 24 ప్రకారం 3 మాసాల జైలు శిక్ష తో పాటు జరిమానా విధించి వృద్ధురాలు లవంగ చిన్నమ్మ కు ఆమె ఇంటిలోనే నివసించడానికి,ఆమెకు పోషణ,వైద్యఖర్చులు కొడుకు నుంచి ఇప్పించాలని,వ్యవసాయ పట్టా భూమి సాగు చేసుకునే విషయంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని వినతిపత్రం సమర్పించారు. ఈ మేరకు తగు చర్యలు తీసుకుంటామని ఆర్డీఓ హామీ ఇచ్చారు. వృద్ధురాలి వెంట సీనియర్ సిటీజేన్స్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్,ఉపాధ్యక్షుడు పి సి హన్మంత్ రెడ్డి,సంయుక్త కార్యదర్శి దిండిగాల విఠల్,ఆర్గనైజింగ్ కార్యదర్శి కే సత్యనారాయణ,డివిజన్ అధ్యక్షుడు బి రాజేశ్వర్ తదితరులున్నారు.

## కొనుగోలు కేంద్రాలు ప్రారంభించిన మార్కెట్ చైర్మన్

చొప్పదండి, ఏప్రిల్ 20 ( ప్రజా జ్యోతి): మండలంలోని కాట్నపల్లి, సాంబయ్యపల్లె,



గుమ్లాపూర్, మంగళపల్లి గ్రామాల్లో వరి కొనుగోలు కేంద్రాలను ఆదివారం మార్కెట్ ఛైర్మన్ కొత్తూరి మహేష్ ప్రారంభించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు, కొండగట్టు ఉత్సవ కమిటీ ఛైర్మన్ ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ మునిగాల రాజేందర్, మార్కెట్ డైరెక్టర్లు చుప్ప శ్రీనివాస్, కొత్తపల్లి నవీన్, నాయకులు గాజంగి రాములు, కట్టెకోల లక్ష్మణ్ , బత్తుల లక్ష్మీనారాయణ, బండారి ఆంజనేయులు, కట్టెకోల శ్రీనివాస్, లింగంపల్లి మల్లయ్య, కోలపురి శ్రీకాంత్, పెరుక శ్రీనివాస్, కాల్వ అనిల్, లింగంపల్లి దేవదాస్, ఉదారం వేణు, మాచర్ల జగన్, వెల్మ కృష్ణారెడ్డి, చీకటి స్వామి తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కూతురికి ఆర్థిక సాయం

చొప్పదండి ,ఏప్రిల్ 20 (ప్రజా జ్యోతి):
లక్షెట్టిపేట మండలం దొనబండ గ్రామానికి చెందిన పరాంకుశం శారద (కాట్నపల్లి ఆడబిడ్డ)



అనారోగ్యంతో మృతి చెందారు. కాగా అనాథగా మారిన మృతురాలి కూతురుకి చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు, కొండగట్టు ఉత్సవ కమిటీ చైర్మన్ ఇప్ప శ్రీనివాసరెడ్డి 5 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. కార్యక్రమంలో మార్కెట్ ఛైర్మన్ కొత్తూరి మహేష్, డైరెక్టర్ చుప్ప శ్రీనివాస్, గాజంగి రాములు, కట్టెకోల లక్ష్మణ్, బండారి ఆంజనేయులు, బండారి దేవేందర్, పిట్టల మహేష్, కట్టెకోల అనిల్, ఈసారపు అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## జగిత్యాల అల్ఫోర్స్ ఐఐటి అకాడమీలో జాతీయస్థాయి అత్యుత్తమ పర్సంటైలను సాధించిన విద్యార్థులను అభినందించిన అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత నరేందర్ రెడ్డి

జగిత్యాల టౌన్, ఏప్రిల్20, (ప్రజజ్యోతి):
జగిత్యాల పట్టణంలోని అల్ఫోర్స్ విద్య సంస్థల లో విద్యను అభ్యసించి



జాతీయ స్థాయిలో ర్యాంక్లను పొందున విద్యార్థులను అభినదించిన అల్ఫోర్స్ అధినేత నరేందర్ రెడ్డి ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ విద్యార్థులకు అత్యుత్తమ విద్య అందించడమే లక్ష్యంగా అల్ఫోర్స్ విద్యాసంస్థలు నిరంతరం కృషి చేస్తున్నాయని మరియు ప్రతిష్టాత్మక పరీక్షలకు ప్రత్యేకమైన ప్రణాళికను రూపొందిస్తూ వాటిని చక్కగా అమలుపరుస్తూ విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొదిస్తున్నామని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి. నరేందర్ రెడ్డి స్థానిక కొత్త బస్టాండ్ సమీపంలోని అల్ఫోర్స్ ఐఐటి అకాడమీ లో ఏర్పాటు చేసినటువంటి ప్రత్యేక అభినందన సభకు ముఖ్య అతిథిగా హాజరై వారు మాట్లాడారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిన్న ప్రకటించిన ఐఐటి -జేఈఈ( మెయిన్) ఫలితాల్లో జగిత్యాలలోని అల్ఫోర్స్ ఐఐటి అకాడమీకి చెందిన విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభను కనబరచడమే కాకుండా జాతీయ స్థాయిలో ప్రశంసనీయమైన పర్సంటైలతో జయకేతనం ఎగురవేయడం జగిత్యాల జిల్లాకే గర్వకారణమని చెప్పారు 1. ఈ అంకిత్ సాయి-99.81 2. డి గోపిక హర్షిత -97.41లి 3. ఏ. మధు - 95.24లి 4. జి సాకేత్-94.25లి 5. పి. వర్ణిత్ - 93.07లి 6. కే. గ్లాడిస్-80.970లి 7. ఆర్. లహరిక- 85.645లి 8. ఎస్ శివాని-84.056లి 9. భార్గవి-84.056లి ఈ క్రమంలో





అత్యుత్తమ పర్సంటైలను సాధించిన విద్యార్థులకు పుష్పగుచాలను అందజేసి భవిష్యత్తులో నిర్వహించబోయే ఐఐటి-జెఈఈ(అడ్వాన్స్ ) పరీక్షలో సైతం సంచలన ఫలితాలు నమోదు చేయాలని ఆకాంక్షించారు కార్యక్రమానికి హాజరైన తల్లిదండ్రులు విద్యార్థులను జాతీయస్థాయిలో మెరుగుపరిచేదేందుకు అహర్నిశలు కృషి చేస్తున్న నరేందర్ రెడ్డి ని ప్రత్యేకంగా అభినందిస్తూ, విద్యా విధానాలు చాలా గొప్పనైనవని ప్రశంసించారు ఈ వివిధ క్యాంపస్ల ప్రిన్సిపాల్స్, అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు

## దేశం పరువు తీయడం రాహుల్ కు అలవాటే...

### రాహుల్ ఓ రాజకీయ అజ్ఞాని..

### బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్

జగిత్యాల, ఏప్రిల్ 20, (ప్రజజ్యోతి):
అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ సుంకాలు విధిస్తే నరేంద్ర మోడీ తలదించుకుని వచ్చారని ఆయన స్థానంలో నెహ్రూ ఉంటే ఆ పని చేసేవాడు కాదని రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలు భారతదేశ ఔన్నత్యాన్ని దెబ్బతీసే విధంగా ఉన్నాయని భారత సమాజానికి రాహుల్ వెంటనే క్షమాపణలు చెప్పాలని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్ డిమాండ్ చేశారు. ఆదివారం జగిత్యాల పట్టణ అధ్యక్షులు కొక్కు గంగాధర్ ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశ ప్రతిష్టను దిగజార్చే విధంగా మాట్లాడడం రాహుల్ కు అలవాటేనని గతంలో కూడా విదేశీ గడ్డపై ఎన్నో సార్లు దేశానికి వ్యతిరేకంగా మాట్లాడి భారతదేశంలో ఎవరికి రక్షణ లేదని హిందూ దేవిదేవతలు హింసావాదులని అందుకే వారి చేతుల్లో మారణాయుధాలైన శంఖు, చక్రం, గదా, త్రిషూలం లాంటి ఆయుధాలు ఉంటాయని మాట్లాడి పరువు తీశారన్నారు. నరేంద్ర మోడీ భారత్ మాతాకీ జై అంటాడు అని అసలు భరతమాత అంటే ఎవరు అసలు భారతమాత ఉందా అని ప్రశ్నించిన రాజకీయ అజ్ఞాని రాహుల్ అని అన్నారు. భారతమాత అంటే ఎవరని నూట నలభై కోట్ల ప్రజానీకాన్ని ప్రశ్నించిన రాహుల్ గాంధీ సోనియా గాంధీని అవమానించినట్టేనని అన్నారు. రాహుల్ గాంధీకి మన విదేశాంగ విధానంపై దేశ చరిత్రపై ఎలాంటి అవగాహన లేదని ట్రంపు మోడీని సంబోధిస్తూ ప్రపంచ వేదికపై మోది మా పెద్దన్న అని మాట్లాడిన వ్యాఖ్యలు ప్రపంచ వేదికపై కొంతమంది దేశాధ్యక్షులు నరేంద్ర మోడీకి పాదాభివందనం చేసిన విషయం రాహుల్ గుర్తు తెచ్చుకోవాలని అన్నారు. నెహ్రూ ప్రధానిగా ఉన్నప్పుడే కమ్యూనిస్టు సోవియట్ చైనాతో అంటకాగడం వల్లే అమెరికా భారత్ కు దూరమై పాకిస్తాన్ కు అండగా నిలిచింది అన్నారు. నెహ్రూ కాలంలో చైనా టిబెట్టును ఆక్రమించుకోవడాన్ని



సమర్థించి మరోవైపు దలైలామాకు భారత్లో ఆశ్రయం ఇవ్వడాన్ని ఆగ్రహించిన చైనా భారతదేశం మీద దండయాత్ర చేసి లడక్ లోని అక్సాయిచిన్ ప్రాంతాన్ని ఆక్రమించుకుందని నెహ్రూ వైఫల్యం వల్లనే చైనాతో జరిగిన యుద్ధంలో భారత్ ఓటమిపాలు అయిందని అంతేకాకుండా మన భూభాగాన్ని కోల్పోయామని ఆవేదన వ్యక్తం చేశారు. కానీ మోడీ వైఫల్యం వల్లనే చైనా మన భారత భూభాగాన్ని ఆక్రమించిందని అందమైన అబద్దాలు చెప్పుతూ దేశం పరువు తీస్తున్న రాజకీయ పరిపక్వతలేని రాజకీయ అజ్ఞాని రాహుల్ అని అందుకే కాంగ్రెస్ ముక్త్ భారత్ అనే నినాదంతో ముందుకెల్లి భారతదేశ ఖ్యాతిని ప్రపంచానికి చాటి చెప్పాలని దీనికోసం అందరం ఏకం అవ్వాలని పిలుపునిచ్చారు. ఈసమావేశంలో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నలువాల తిరుపతి, జిల్లా కోశాధికారి సుంకేటి దశరథ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చొప్పదండి బాలికల పాఠశాల వార్షికోత్సవం

చొప్పదండి, ఏప్రిల్ 20 ( ప్రజా జ్యోతి):
చొప్పదండి మండల కేంద్రంలోని పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత



పాఠశాల (బాలికలు) వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల విద్యాధికారి శ్రీనివాస్ దీక్షితులు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు రాజిరెడ్డి,అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ మంజుల లు అతిథులుగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో ఉన్నత శిఖరాలను చేరాలన్నారు. విద్యార్థులు ఇష్టపడి చదివి మంచి మార్కులు సాధించేందుకు కృషి చేయాలన్నారు. పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న సౌకర్యాలనుఅభినందించారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు జంగం శ్రీనివాస్ పాఠశాల వార్షిక నివేదికను సమర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థినీ విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఆపరేషన్ కగార్‌ని నిలిపివేయండి

### సిపిఐ పార్టీ రాష్ట్ర నాయకులు కొత్తగూడెం ఎమ్మెల్యే కూనం లేని సాంబశివరావు

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), ఏప్రిల్ 20:
నక్సల్స్ సమస్యను శాంతిభద్రతల సమస్యగా చూసినంత అమిత్ షా చెప్పినట్లు 2026 మార్చి చివరికే కాకుండా మరో వందేళ్లకు కూడా



సమగ్ర పరిష్కారం చేయడం ప్రభుత్వాలకు సాధ్యం కాదనీ, దాన్ని రాజకీయ, ఆర్థిక, సామాజిక సమస్యగా గుర్తించితేనే సరైన పరిష్కారం లభిస్తుందని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివ రావు పేర్కొన్నారు. ఆదివారం ఆదివాసి హక్కుల పోరాట సంఘీభావ వేదిక ఆధ్వర్యంలో కరీంనగర్ జిల్లా కేంద్రంలోని బద్దం ఎల్లారెడ్డి భవన్లో ఏర్పాటుచేసిన బహిరంగ సభకు ఆయన హాజరై మాట్లాడారు. ఆదివాసీల పై మారణకాండను ఆపాలనీ, ఆపరేషన్ కగార్ నిలిపివేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదాని, అంబానీ వంటి బడా కార్పొరేట్లకు అడవుల్లోని ఖనిజ సంపద అప్పగించే లక్ష్యంతో ఆపరేషన్ కగార్ పేరుతో ఆదివాసుల పై, మావోయిస్టుల పై దారుణ మారణకాండకు కేంద్ర ప్రభుత్వం ఒడిగట్టడాన్ని ఆయన ఖండించారు. రాజ్యాంగం ప్రకారం నడవాల్సిన ప్రభుత్వాలు చట్ట విరుద్ధంగా బుటకపు ఎన్కౌంటర్లకు పాల్పడడం దుర్మార్గమన్నారు. ఆరోపించారు. అందుకే ఎన్ని రాజకీయ విభేదాలు ఉన్నా, కేంద్ర ప్రభుత్వ ఫాసిస్టు పోకడలకు వ్యతిరేకంగా వామపక్షాలే కాకుండా కలసి వచ్చే ప్రజాస్వామిక శక్తులను కలుపుకొని విశాల ఐక్య ఉద్యమాన్ని నిర్మిద్దామని పిలుపు నిచ్చారు. పౌర హక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు గడ్డం లక్ష్మణ్ మాట్లాడుతూ ఈ కగార్ మారణకాండకు అదాని, అంబాని వంటి కార్పొరేట్లే ప్రధాన కారకులనీ, వారి అజ్ఞలను మోడీ సర్కార్ అనుసరిస్తున్నదని ఆరోపించారు. ప్రభుత్వ పరిశ్రమల్ని కార్పొరేట్లకు అప్పగిస్తున్నట్లే, రైతుల్ని, కార్మికులను కార్పొరేట్లకు బానిసలుగా చేయడానికి నల్ల చట్టాల్ని తెస్తున్నట్లే, అడవుల్ని, అటవీ ఖనిజ సంపదను కూడా బడా కార్పొరేట్లకు అప్పగించే లక్ష్యంతోనే "ఆపరేషన్ కగార్" తెచ్చారన్నారు. ఈ మారణకాండను నిలువరించడానికి విశాల ప్రజాస్వామిక ఉద్యమమే శరణ్యం అన్నారు. వీక్షణం ఎడిటర్ వేణుగోపాల్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ కగార్ దాడులకు వ్యతిరేకంగా విశాల ఐక్య ఉద్యమాల అవసరం చాలా పెరిగిందని అన్నారు. మోదీ ప్రభుత్వం ఆదివాసీలపై సాగిస్తున్న హత్యాకాండ, ఉపా పేరుతో ప్రజాతంత్ర శక్తుల అణచివేత, బెయిల్ లేని నిర్బంధం వంటి మోదీ ప్రభుత్వ ఫాసిస్టు విధానాలకు వ్యతిరేకంగా విశాల ఐక్య పోరాటాలకు సీపీఎం పార్టీ కలసి నడుస్తుందని చెప్పారు. ఆదివాసులపై సైనిక బలగాల దాడులు ఆపాలని, ఆపరేషన్ కగార్ నిలిపి వేయాలని



తీర్మానించిన ఈ సభలో ప్రముఖ రైతు నాయకులు ముడిమడుగుల మల్లన్న, ఎరుకల రాజన్న, ప్రముఖ పాత్రికేయులు సీపెల్లి రాజేశం, సమతా సైనిక్ దళ్ రాష్ట్ర నాయకులు మార్షల్ దుర్గం నగేష్, శ్రీపతి గోపాల్, రామిళ్ళ బాపు, ప్రజా ఫ్లాంట్ జిల్లా అధ్యక్షులు గుమ్మడి కొమరయ్య, మేర సంఘం జే ఏ సి జిల్లా న కన్వీనర్ గూడూరు లవన్ కుమార్ , నేతకాని సంఘం నాయకులు చందనగిరి శివప్రసాద్, సిపిఐ ఎంఎల్ లిబరేషన్ నాయకులు సిపిఐ ఎంఎల్. న్యూ డెమోక్రసీ నాయకులు ఎమ్.సీ.పీ.ఐ. ఎం.సి.పి.ఐ.(యు) నాయకులు, సిపిఐ ఎం.ఎల్. రెడ్ ఫ్లాగ్ నాయకులు మరీదు ప్రసాద్, సీఎల్సీ నాయకులు, విరసం రాష్ట్ర నాయకులు మానవ హక్కుల సంఘం నాయకులు, తెలంగాణ నిర్బంద వ్యతిరేక వేదిక నాయకులు తదితరులు పాల్గొని ప్రసంగాలు చేశారు.

## మనుషుల్లో దేవుడిగా జన్మించి మానవత్వపు పరిమళాలను విశ్వవ్యాపితం చేసిన ఏసు క్రీస్తు

జగిత్యాల టౌన్,ఏప్రిల్ 20,(ప్రజాజ్యోతి)
గుడ్‌ఫ్రైడే తరువాత వచ్చే ఆదివారం రోజు క్రైస్తవులకు ఎంతో పవిత్రమైన దినం. శిలువవేయబడి సమాధి చేయబడిన క్రీస్తు పునరుజ్జీవితుడై తిరిగివచ్చిన ఈ ఆదివారం రోజును ఈస్టర్ పండుగగా జరుపుకుంటారు. శాంతి స్థాపన, తోటివారి పట్ల దయ, ప్రజల మధ్య ప్రేమ మానవాళి సంక్షేమం కోసం క్రీస్తు పునరుత్థానం పొందిన రోజు





ఈస్టర్.సత్యం గొప్పతనాన్ని వివరించేందుకు క్రీస్తు తిరిగి జన్మించిన పర్వదినం.ఏసుప్రభువు తన పునర్జీవం ద్వారా మనలో మార్పును ఆశిస్తూ,ఆ మార్పు మన జీవితాలను సన్మార్గంలో నడిపించాలని ఆశిస్తున్నాము అని అన్నారు.క్రైస్ట్ చర్చ్ జగిత్యాల నుండి ఈస్టర్ పండగను భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. ఇందులో భాగంగా దైవ జనులు జాకారయ్య, విలియం బైబిల్ నుండి ప్రశాంగించారు యూత్ చక్కని గీతాలను ఆలపించారు.ఈ కార్యక్రమంలో దినకర్, జాన్ విక్లెఫ్, కిరణ్,దిలీప్,మధుకర్, జగిత్యాల మండలం క్రిస్టియన్ అసోసియేషన్ పాస్టర్స్ అలాగే యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో పునరుత్థాన దినోత్సవం..

ఎల్లారెడ్డిపేట ఏప్రిల్ 20 (ప్రజా జ్యోతి)
రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని ఐపీసీ యంగ్ హెూలీ టీమ్ ఆధ్వర్యంలో క్రైస్తవులు.. ఏసుక్రీస్తు పునరుత్థాన దినోత్సవాన్ని



అంగరంగ వైభవంగా నిర్వహించారు.. ఎల్లారెడ్డిపేట ఇండిపెండెంట్ పెంతకోస్తు చర్చి పాస్టర్ డేవిడ్ రాజ్ వాక్యోపదేశం చేశారు.. ఏసుక్రీస్తు ప్రభువు ప్రపంచ మానవాళి కోసం తన ప్రాణాలు అర్పించి తిరిగి మరణం గెలిచి లేచారని ఆ పునరుత్థానాన్ని విశ్వసించిన వారందరూ పరలోకం వెళ్తారని తెలిపారు. భారీ సంఖ్యలో హాజరైన క్రైస్తవ భక్తులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.. అనంతరం చిన్నారులు ఆలపించిన గీతాలు నృత్యాలు చూపరులను ఆకట్టుకున్నాయి.. క్రైస్తవ్యం అంటే మతం కాదని ఏసుక్రీస్తు చూపిన ఒక మంచి మార్గమని పాస్టర్ డేవిడ్ రాజ్ పేర్కొన్నారు.. ఈ కార్యక్రమానికి భారీ సంఖ్యలో క్రైస్తవులు హాజరయ్యారు.

## ఉషన్న పల్లె పాఠశాలలో ఘనంగా వార్షికోత్సవం ప్రభుత్వ పాఠశాలలో నే అన్ని సౌకర్యాలతో విద్య బోధన

### మండల విద్యాధికారి సిరిమల్ల మహేష్

కాల్వ శ్రీరాంపూర్ ప్రజా జ్యోతి ఏప్రిల్ 20
కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని ఊసన్న పల్లె గ్రామంలో నీ ఆంగ్ల



మధ్యమ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల వార్షికోత్సవ కార్యక్రమాన్ని ఆదివారం రోజున ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల విద్యాధికారి సిరిమల్ల మహేష్ హాజరై మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లోనే అన్ని సౌకర్యాలతో విద్యాబోధన చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులను చదివించాలని ఆయన సూచించారు పాఠశాలకు ఎక్కువ రోజులు వచ్చి పరీక్షల్లో ఎక్కువ మార్కులు సంపాదించిన పదిమంది విద్యార్థులకు ఆయన ప్రశంస పత్రాలను అందజేశారు విద్యార్థులు చేసిన పాలు సాంస్కృతిక కార్యక్రమాలు సూపర్లను ఆకట్టుకున్నాయి ఈ కార్యక్రమంలో విశ్రాంతి ఉపాధ్యాయుడు కేతుపల్లి నరసింహారెడ్డి ప్రధానోపాధ్యాయుడు సమ్మయ్య ఉపాధ్యాయులు అమృత సురేష్ కుమార్ కరుణ శ్రీ కొంకటి శ్రీవాణి బండారి స్రవంతి డ్యాన్స్ మాస్టర్ దాసరి శ్రీనివాస్ కొమ్ము నరేష్ పెండ్లి స్వరూప ముసుకు మధుకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుడు ఆరే మల్లారెడ్డి పదవి విరమణ సన్మాన మహోత్సవం

కాల్వ శ్రీరాంపూర్ ప్రజా జ్యోతి ఏప్రిల్ 20
కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రానికి చెందిన ఆరే మల్లారెడ్డి పందిళ్ళ గ్రామంలో గల జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో ఉపాధ్యాయుడుగా విధులు నిర్వహించి పదవి విరమణ పొందారు ఈయనని ఆదివారం రోజున ఏర్పాటు చేసిన సమావేశంలో శాలువా పూలమాలలతో తోటి ఉపాధ్యాయులు కుటుంబీకులు బంధుమిత్రులు ఆదివారం రోజున ఘనంగా సత్కరించారు ఈయన ఉపాధ్యాయుడిగా చేసిన సేవలను కొనియాడారు ఈ కార్యక్రమంలో టీఆర్టియు అధ్యక్ష కార్యదర్శులు ముంజాల హరికృష్ణ గౌడ్, కడారి నవీన్ రాష్ట్ర నాయకులు పులి శ్రీనివాసరెడ్డి నాయకులు మోత్కూరి నారాయణ మూల రమణారెడ్డి పెద్దిరెడ్డి వీరారెడ్డి మహేందర్ రెడ్డి జిన్న సతీష్ ఉపాధ్యాయ బృందం బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు



# జై బాపు, జై భీమ్, జై సంవిధాన్

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

ఆదివారం ఖమ్మం పట్టణంలోని 42వ డివిజన్ లో స్థానిక కార్పొరేటర్ పాకలపాటి విజయనిర్మల శేషగిరి లిఆధ్వర్యం లో జై బాపు జై భీమ్ జై సం విధాన్, రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర లో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పువాళ్ళదుర్గాప్రసాద్ నగర మేయర్ పునకొల్లు నీరజ ,డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహార్ ,ఎఎంసీ చైర్మెన్




యరగర్ల హనుమంతు రావు, మహిళా అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు ఎండీ. ఖాదర్ బాబా,సేవాదళ్ గౌస్,డివిజన్ ప్రెసిడెంట్ గౌస్ పాషా,కార్పొరేటర్లు చమకూరి వెంకన్న,మాదిరి ప్రసాద్,మాజీ కార్పొరేటర్ పాలకుర్తి నాగేశ్వరరావు,పూర్ణ, బండారు శ్రీను,సామద్,మహబూబ్,కుమ్మరి నరేష్,గౌస్,జహంగీర్,రెహమాన్,ముజైద్, రాము.గంగా, బడెభాయ్ ,మైమూద్ భాయి,పాషా, సాంపటం నరసింహ రావు,క్రిష్ణా,రాంబాబు, రాజీ,అశోక్,షోకత్, రషీద్, సైదా,పర్వీన్, నాసీమ, మణి,అమల, విజయలక్మి, శాంత కుమారి, రేణుక,నిర్మల, భూమిక తదితరులు పాల్గొన్నారు.

## బాలికలకు మెరుగైన వసతులతో విద్యా బోధన

**అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి**

**జిల్లాలోకి ఇతర రాష్ట్రాల ధాన్యం రాకుండా పకడ్బందీ చర్యలు**

**ముదిగొండ మండలంలోని న్యూ లక్ష్మీపురం గ్రామంలో కేజీబీవి, వల్లభి చెక్ పోస్ట్ లను తనిఖీ చేసిన అదనపు కలెక్టర్**

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల్లో బాలికలకు మెరుగైన వసతులతో విద్యా బోధన అందించాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి అన్నారు.





ఆదివారం ముదిగొండ మండలం, న్యూ లక్ష్మీపురం గ్రామంలో కేజీబీవి, వల్లభి సరిహద్దు చెక్ పోస్ట్ లను అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి కేజీబీవీలో అందిస్తున్న భోజనం, విద్యా బోధన, వసతుల వివరాలను విద్యార్థినులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం కేజీబీవీ నిర్వహణ పకడ్బందీగా ఉండాలని అన్నారు. విద్యార్థులకు రెగ్యులర్ గా నాణ్యమైన భోజనం అందించాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. అంతకుముందు వల్లభి షేర్ మహమ్మద్ రోడ్డు వద్ద ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ ను అదనపు కలెక్టర్ తనిఖీ చేశారు. మన జిల్లాలోకి ఇతర రాష్ట్రాల నుంచి ధాన్యం రవాణా జరిగేందుకు వీలు లేదని, పకడ్బందీగా నిఘా పెట్టాలని అన్నారు. ఈ పర్యటనలో అదనపు కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు, తదితరులు ఉన్నారు.

## బంజారాలకు ఎస్టి రిజర్వేషన్ కల్పించిన ఘనత కాంగ్రెస్ పార్టీదేలి

**ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి**

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

ఆదివారం మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల పరిషత్ కార్యాలయ ప్రాగణం నందు శ్రీశ్రీశ్రీ సద్గురు సంత్ సేవాలాల్ మహారాజ్ బోగ్ బండార్ వేడుకల్లో ఖమ్మం



పార్లమెంటు సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్ డోర్నకల్ శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్ తో కలిసి బంజారా ఆత్మీయ సమావేశంలో పాల్గొన్నారు ఈ సందర్భంగా ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి మాట్లాడుతూ బంజారాలకు ఎస్టీ రిజర్వేషన్ కల్పించిన ఘనత కాంగ్రెస్ పార్టీదే అని అన్నారు 1975 కు ముందు లంబాడీలకు ఎస్టి రిజర్వేషన్ లేదని, స్వర్గీయ నూకల రామచంద్రారెడ్డి ప్రత్యేక చొరవతో ఆనాటి ప్రధాని స్వర్గీయ ఇందిరా గాంధీ తో మాట్లాడి లంబాడీలకు ఎస్టీ రిజర్వేషన్ కల్పించడం జరిగిందని చెప్పారు బంజారాలు భాష, సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడి భావి తరాలకు అందించాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు జెన్నా రెడ్డి భరత్ చంద్రారెడ్డి నాయకులు నూకల అభినవ రెడ్డి, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు కొప్పుల చంద్రశేఖర్, వంటి కొమ్ము యుగంధర్ రెడ్డి, గంధసిరి అంబరీష్, పి రఘువీరారెడ్డి, కొంపెల్లి శ్రీనివాసరెడ్డి, భానోత్ రామ్ లాల్ తదితరులు పాల్గొన్నారు.

# భూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా భూ భారతి చట్టం రూపకల్పన: అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి

**మనిషికి ఆధార్ కార్డు లాగా భూమికి భూదార్ సంఖ్య కేటాయింపు ప్రణాళిక**

**నేలకొండపల్లి మండలం రావిగూడెం గ్రామంలో నిర్వహించిన భూ భారతి చట్టం రెవెన్యూ సదస్సు కార్యక్రమంలో పాల్గొన్న అదనపు కలెక్టర్**

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి:

భూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం నూతన ఆర్.ఓ.ఆర్. భూ భారతి చట్టం రూపకల్పన చేసిందని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఆదివారం నేలకొండపల్లి మండలంలోని రావిగూడెం గ్రామంలో నిర్వహించిన భూ భారతి చట్టం రెవెన్యూ సదస్సు కార్యక్రమం లో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ భూ సమస్యల పరిష్కరించడమే లక్ష్యంగా ప్రభుత్వం భూ భారతి చట్టం రూపొందించిందని, ముందుగా రాష్ట్రంలోని 4 మండలాల్లో పైలెట్ ప్రాజెక్టు క్రింద ఈ చట్టం అమలు చేస్తున్నారని, వీటిలో మన ఖమ్మం జిల్లాలోని నేలకొండపల్లి మండలం ఒకటని అన్నారు. గ్రామంలో రెవెన్యూ సదస్సులు నిర్వహించి భూ సమస్యలపై దరఖాస్తులు స్వీకరించి వాటిని పరిష్కరించడం జరుగుతుందని అన్నారు. భూ సమస్యలపై అధికారులు అందించిన ఆర్డర్లపై భూ భారతి చట్టం ప్రకారం అప్పీల్ చేసుకునే అవకాశం ఉందని, రెవెన్యూ డివిజన్ అధికారి నిర్ణయంపై కలెక్టర్ వద్ద, కలెక్టర్ నిర్ణయంపై భూ ట్రిబ్యునల్ వద్ద అప్పీల్ చేసుకోవచ్చని, గతంలో ధరణి వ్యవస్థ ఉన్నప్పుడు ఏదైనా అభ్యంతరాలు ఉంటే నేరుగా సివిల్ కోర్టుకు మాత్రమే వెళ్లాల్సి ఉండేదని, నేడు అప్పీల్ వ్యవస్థకు అవకాశం కల్పించిందని అన్నారు. రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేసేందుకు ప్రతి గ్రామంలో గ్రామ పరిపాలన అధికారులను నియమించేందుకు తీసుకుంటారని,దరఖాస్తుదారునికి ఏమైనా



ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. మనిషికి ఆధార్ కార్డు లాగా భూమికి భూదార్ సంఖ్య కేటాయింపు ప్రణాళిక చేస్తుందని, దీని ద్వారా భూ అక్రమణలకు చెక్ పెట్టవచ్చని అన్నారు. భూ హక్కుల రికార్డుల్లో తప్పుల సవరణకు అర్హులైన వారు మన జిల్లాలో నూతన చట్టం అమల్లోకి వచ్చిన ఏడాదిలోగా దరఖాస్తు చేసుకోవాలని, ఆ దరఖాస్తులను పరిశీలించి రెవెన్యూ డివిజన్ అధికారి, జిల్లా కలెక్టర్ ఒక నిర్ణయం అభ్యంతరాలు ఉంటే కలెక్టర్, భూమి ట్రిబ్యూనల్ లో అప్పీల్ చేసుకోవచ్చని అదనపు కలెక్టర్ తెలిపారు. పెండింగ్ లో ఉన్న సాధా బైనామా పరిష్కారం కోసం భూ భారతి చట్టంలో ప్రభుత్వం అవకాశం కల్పించిందని అన్నారు. పిఓటి, ఎల్.టి.ఆర్, సీలింగ్ చట్టాల ఉల్లంఘనలు లేని దరఖాస్తులను క్రమబద్ధీకరణ చేసి నాటి స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజు, 100 రూపాయల అపరాధ రుసుం వసూలు చేసి సర్టిఫికెట్ జారీ చేస్తారని, హక్కుల రికార్డులు వివరాలను నమోదు చేసి పాసు బుక్ జారీ చేస్తారని అన్నారు. వారసత్వం లేదా వీలునామా ద్వారా భూమిపై హక్కుల సంక్రమిస్తే తహసిల్దార్ విచారణ జరిపి హక్కుల రికార్డుల్లో మ్యుటేషన్ చేస్తారని, నిర్ణిత గడువు లోగా పూర్తి చేయకుంటే ఆటోమేటిక్ గా మ్యుటేషన్ జరుగుతుందని అన్నారు. భూ భారతి చట్టంపై అవగాహన కల్పించేలా కర పత్రాలను పంపిణీ చేశామని, ప్రజలు వీటిని గమనించాలని ఏమైనా సందేహాలు ఉంటే తీర్చడానికి అధికారులు ఎప్పుడూ సిద్ధంగా ఉంటారని అన్నారు. రావిగూడెం గ్రామంలో చేపట్టిన రెవెన్యూ సదస్సులో భూ సమస్యలకు సంబంధించి అధికారులు 64 దరఖాస్తులు వివిధ భూ సమస్యలకు సంబంధించి స్వీకరించారు. స్వీకరించిన దరఖాస్తులకు అధికారులు రశీదులు అందజేశారు. షెడ్యూల్ ప్రకారం మండలంలోని బోదలబండ గ్రామంలో ఆదివారం తహసీల్దార్ తఫజ్జుల్ హుస్సేన్ రెవెన్యూ సదస్సు నిర్వహించి 103 దరఖాస్తులు వివిధ భూ సమస్యలపై గ్రామస్థుల నుండి స్వీకరించి, దరఖాస్తుదారులకు రశీదులు అందించారు. ఈ కార్యక్రమంలో ఎస్డీసి, పాలేరు నియోజకవర్గ నోడల్ అధికారిణి ఎం. రాజేశ్వరి, మండల తహసిల్దార్ వెంకటేశ్వర్లు, నాయబ్ తహసీల్దార్ ఇమ్రాన్, ఆర్ఐ లు శ్రీనివాస్, రవి, రైతులు, వివిధ వర్గాల ప్రజలు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# భూ భారతితో రైతాంగ సమస్యలకు సత్వర పరిష్కారం

- -సరైన చట్టం లేక గతంలో ఇబ్బందులు
- -హక్కుల రికార్డులలో తప్పుల సవరణకు అవకాశం
- -సాదా బైనామా దరఖాస్తుల పరిష్కారానికి మార్గం సుగమం
- -గ్రామస్థాయిలో సమస్యల పరిష్కారానికి గ్రామ పాలనాధికారి నియామకం
- -భూభారతితో ఆదివాసి చట్టాలకు ఎటువంటి ఇబ్బందులు ఉండవు

ఇల్లెందు, ఏప్రిల్ 20, ప్రజాజ్యోతి:

తెలంగాణ ప్రభుత్వం తీసుకొచ్చిన భూభారతి చట్టంతో రైతాంగ సమస్యలు సత్వరమే పరిష్కారం అయ్యేందుకు మార్గం సుగమమైందని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. ఆదివారం మండలంలోని బొజ్జాయిగూడెంలోని ఎస్ఎస్ గార్డెన్స్ లో భూభారతిపై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతాంగ భూ సమస్యలు పరిష్కారానికి గతంలో సరైన చట్టం లేక రైతులు అనేక ఇబ్బందులు పడ్డారన్నారు. ప్రస్తుత భూ భారతి చట్టంతో రైతులు తమ భూ సమస్యలకు సంబంధించి ఎటువంటి ఇబ్బందులు ఉన్న సత్వరమే పరిష్కారం అయ్యే విధంగా భూభారతిలో అవకాశం కల్పించడం జరిగిందని పేర్కొన్నారు. ఆదివాసీ చట్టం సత్వర పరిష్కారానికి సులభమైన మార్గం చూపిస్తుందని తెలిపారు. ధరణి పోర్టల్ లో తప్పుల సవరణకు రైతులు అనేక ఇబ్బందులు పడ్డారని ఇప్పుడు ఆ ఇబ్బందులు ఉండవన్నారు. భూ భారతి చట్టంపై రైతులు స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలని సూచించారు. రిజిస్ట్రేషన్ న్యూటేషన్, సర్వే నెంబర్లు రైతులు కలిగి ఉన్న గట్టు పంచాయతీలతో రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరిగిన ఫలితం ఉండేది కాదని, ఇప్పుడు ఆ సమస్యను

గ్రామస్థాయిలోని గ్రామ పాలన అధికారి విచారణతో పరిష్కారానికి మార్గం సులభం కానున్నదని

భూభారతిలో చట్టం తీసుకొచ్చారని ఈ చట్టం ద్వారా సంవత్సరాల తరబడి ఇబ్బంది పడుతున్న వారికి

ను రూపొందించడం జరిగిందని, ఆదివాసీలు ఎటువంటి అపోహాలకు పోవద్దన్నారు. ధరణి పోర్టల్







తెలిపారు. జిల్లాలో 9 లక్షలకు పైగా సాదా బైనామా పెండింగ్ కేసులు ఉన్నాయని, ఇప్పుడు భూభారతితో పూర్తిస్థాయి విచారణ చేపట్టి వాటికి పరిష్కారం చూపిస్తామని తెలిపారు. వారసత్వంగా వచ్చిన భూములకు మ్యుటేషన్ చేసే ముందు నిర్ణీత కాలంలో విచారణ చేపట్టి రైతులకు సరైన న్యాయం జరుగుతుందన్నారు. ఇంటి స్థలాలు, ఆబాది, వ్యవసాయేతర భూములకు సంబంధించి స్పష్టమైన న్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. రైతులకు అందించే పాస్ పుస్తకాలలో రైతుకు సంబంధించిన భూమి మ్యాప్ సైతం పొందుపరచడం జరుగుతుందని, దీనివల్ల ఒకే స్థలాన్ని పలువురికి అమ్మే మోసపూరిత వ్యక్తులకు చెక్ పడనుందని తెలిపారు. భూభారతి చట్టంతో ఆదివాసి ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు ఉండవని భూ భారతి ఆదివాసి చట్టాలకు అనుగుణంగా భూభారతి పోర్టల్

వల్ల 6, 7 సంవత్సరాల నుంచి రైతులు ఇబ్బందులు పడుతున్నారని, భూభారతితో ఆ సమస్యలు పరిష్కారం అవుతాయని స్పష్టం చేశారు. భూభారతి పోర్టల్ పూర్తిగా ప్రభుత్వమే నిర్వహిస్తుందని, గతంలో ధరణి పోర్టులను ప్రైవేటు సంస్థ నిర్వహించడం వల్ల అనేక ఇబ్బందులు ఎదుర్కొవడం జరిగిందన్నారు. అనంతరం ఎమ్మెల్యే కోరం కనకయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న కొత్త చట్టం భూ భారతితో రైతుల భూ సమస్యలకు పరిష్కారం చూపుతుందన్నారు.

భూ సంబంధిత సమస్యలతో రైతులు అనేక ఇబ్బందులు పడ్డారని, ఇటువంటివి తలెత్తకూడదనే, ప్రభుత్వం కొత్త చట్టం తెచ్చిందని పేర్కొన్నారు. భూ సమస్యలు మార్పులు, చేర్పులు, మ్యుటేషన్, ఇతర సమస్యలకు ఈ భూభారతి చట్టం పరిష్కారం చూపుతుందన్నారు. ఈ చట్టం రైతులకే మాత్రమే కాదని, ఆఫీసర్లకు కూడా ధైర్యం ఇచ్చిందని తెలిపారు. సమస్య ఎంత తీవ్రమైనదైనా నాలుగు అంచెల్లో పరిష్కారం లభిస్తుందన్నారు. ఈ చట్టంపై రైతులు, ప్రజలు అవగాహన కల్పించేందుకే సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ మధు, డిఎల్పిఓ రమణ, తహసిల్దార్ కోట రవికుమార్, ఎంపీడీఓ దన్ సింగ్, రైతులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, కాంగ్రెస్ నాయకులు, యువజన విభాగం, మహిళా విభాగం, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పుట్టినరోజు సందర్భంగా రామాలయంలో పూజలు

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర



ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు 75వ జన్మదిన సందర్భంగా ఖమ్మం నగరంలోని పాండురంగాపురం రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి 2.3.4 డివిజన్లకు సంబంధించిన పాండురంగాపురం సెంటర్లో కార్యకర్తల సమక్షంలో కేక్ కట్ చేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలుగుదేశం పార్టీ పార్లమెంటు మాజీ అధ్యక్షులు రాష్ట్ర నాయకులు కూరపాటి వెంకటేశ్వర్లు హాజరై తెలుగుజాతి ముద్దుబిడ్డ తెలుగు ప్రజల ఆశాజ్యోతి యావత్ భారతదేశానికి మార్గదర్శకులు నారా చంద్రబాబునాయుడు అని కొనియాడారు తెలంగాణలో రాబోయే రోజుల్లో తెలుగుదేశం పార్టీకి మంచి భవిష్యత్తు ఉందని మే 15 కల్లా అన్ని కమిటీలు పూర్తి చేస్తామని కూరపాటి తెలియజేశారు ఈ కార్యక్రమంలో రైతు



నాయకులు నల్లమల్ల వెంకటేశ్వరరావు తెలుగుదేశం పార్టీ జిల్లా నాయకులు గుత్తా సీతయ్య, అడహకు కమిటీ కమిటీ సభ్యులు వద్దె%శీ% విజయ్, శ్రీనివాస్ గౌడ్, గుండె పిన్ని నాగేశ్వరావు, మేకల సత్యవతి,సవులం లావణ్య, నల్లమల శ్రీనివాస్, కృష్ణ మాచారి, కటిక నారాయణ,మునగపాటి సంపత్, తిగుళ్ల రమణ, పలసం వెంకటేశ్వర్లు, కోవెలమూడి జగదీష్, సీతారామయ్య, టీవీ రాజు, ముమ్మడి వెంకట నరసయ్య, పుచ్చకాయల ఝాన్సీ, నిర్మల,రమాదేవి,వాడపల్లి బిక్షపతి,మీగడ రామారావు, గుడి పూడి నాగేశ్వరావు, మేడ శ్రీనివాస్, డివిఎస్ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# కన్నుల పండుగగా రామయ్య నిత్యకల్యాణం

భద్రాచలం కల్చరల్ , ఏప్రిల్ 20, ప్రజాజ్యోతి :



భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో ఆదివారం అంతరాలయంలో మూలవరులకు 108 స్వర్ణ పుష్పాలతో అర్చన అర్చకులు జరిపారు. అంతరాలయంలోని ధృవమూర్తులకు ప్రత్యేక అభిషేకం నిర్వహించారు. అభిషేకంలో పాల్గొన్న భక్తులు మురిసిపోయారు. అర్చకులు తెల్లవారుజామున సుప్రభాతం పలికి ఆరాధన, ఆరగింపు, సేవాకాలం, నిత్యహోమాలు, నిత్యపూజలు



భక్తిశ్రద్ధలతో జరిపారు. అనంతరం స్వామివారి నిత్యకల్యాణ మూర్తులను ప్రాకార మండపానికి తీసుకువచ్చి శాస్త్రోకంగా కల్యాణం నిర్వహించారు. కల్యాణంలో పాల్గొన్న జంటలకు ప్రసాదాలు, శేషవస్త్రాలు అందజేశారు.

# ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు జన్మదిన వేడుకలు

ఇల్లందు, ఏప్రిల్ 20, ప్రజాజ్యోతి:

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి , తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు 75వ జన్మదిన వేడుకలను ఆదివారం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద టిడిపి నియోజకవర్గ కన్వీనర్ ముద్రగడ వంశీ భారీ కేక్ కట్ చేసి జన్మదిన శు



భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ముద్రగడ వంశీ మాట్లాడుతూ నారా చంద్రబాబు నాయుడు ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. 28 ఏళ్లకే మంత్రిగా, 9 సంవత్సరాల 9 నెలలు ముఖ్యమంత్రిగా, 13 సంవత్సరాలు ప్రతిపక్షనేతగా ఇటు రాష్ట్రంలోనూ సేవలందించిన చంద్రబాబు నాయుడు తన విజన్ తో ఉమ్మడి రాష్ట్రాన్ని ఎంతో ముందుకు తీసుకెళ్లారన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆదాయంలో 60 శాతం ఆదాయం వస్తున్న హైదరాబాద్ ను అన్ని విధాలుగా అభివృద్ధి చేసింది చంద్రబాబు నాయుడు అన్నారు. ఆనాడు హైదరాబాదును ప్రపంచ పటంలో నిలిపిన ఘనత చంద్రబాబు నాయుడు కే దక్కుతుందని, ఎన్నో అంతర్జాతీయ కంపెనీల హైదరాబాదులో తీసుకురావడంలో చంద్రబాబు నాయుడు పాత్ర కీలకమని స్పష్టం చేశారు. ఎంతో ఓర్పు, నేర్పుతో నేటి రాజకీయ నాయకులకు ఆయన ఆదర్శమని, అధికారంలో ఉన్న, ప్రతిపక్షంలో ఉన్న ఎంతో క్రమశిక్షణతో ఉంటారన్నారు. రానున్న కాలంలో తెలంగాణ రాష్ట్రంలో సైతం టిడిపి అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కారు నర్శన్న, శ్యామ్ తీవారి, అయ్యోరి, ముల్కలపల్లి నాగేశ్వరరావు, పుచ్చకాయల సత్యనారాయణ, చిలిమల బాబు, కంది రవి, భాస్కరావు, దేశవత్ శ్రీహరి, దాసరి గోపాలకృష్ణ, గోగ్గేల రాజేష్, మాటేలా రత్నాకర్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఐటీడీఏలో గిరిజన దర్బార్

భద్రాచలం, ఏప్రిల్ 20, ప్రజాజ్యోతి :



భద్రాచలం ఐటీడీఏ కార్యాలయంలో సోమవారం జరిగే గిరిజన దర్బార్ కార్యక్రమానికి అన్నిశాఖల అధికారులు సకాలంలో హాజరుకావాలని ఐటీడీఏ పీవో రాహుల్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10.30 గంటలకు ఐటీడీఏలోని సమావేశ మందిరంలో గిరిజన దర్బార్ జరుగుతుందని, గిరిజనులు వారి సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసుకోవచ్చని చెప్పారు. యూనిట్ అధికారులు సకాలంలో హాజరుకావాలని ఆయన కోరారు.

## జిల్లా కేంద్రంలో ఈదురు గాలులతో భారీ వర్షం

నాగర్ కర్నూల్, ఏప్రిల్ 20ప్రజా జ్యోతి : నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో ఆదివారం సాయంత్రం భారీ ఈదురు గాలులతో



అకాల వర్షం కురిసింది. అకాల వర్షానికి మార్కెట్ యార్డ్ లో ఉన్న మొక్క జొన్న దాన్యం తడిసి పోవడంతో రైతులు కన్నీరు పెట్టుకున్నారు.

## పాత్రికేయుల మరణాలకు ప్రభుత్వమే బాధ్యత వహించాలి

**-ఆపదలో ఉన్న జర్నలిస్టులను ఆదుకోవాలి**

**-జర్నలిస్టుల ఆరోగ్య భద్రతకు ప్రత్యేక పాలసీ తీసుకురావాలి**

**-నాగరాజు సంతాపసభలో టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య డిమాండ్**

హైదరాబాద్, ఏప్రిల్ 20,ప్రజా జ్యోతి : రాష్ట్రంలో నిరంతరంగా కొనసాగుతున్న జర్నలిస్టుల ఆత్మహత్యలు,అనారోగ్య మరణాలకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య అన్నారు. జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించకుండా పాలకులు నిర్లక్ష్యం చేస్తున్నారని, ఫలితంగా అనేక మంది జర్నలిస్టులు ఆర్థిక,ఆరోగ్య సమస్యలతో చనిపోతున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఆదివారం హైదరాబాద్ చిక్కడపల్లిలోని త్యాగరాయగాన సభలో జరిగిన దివంగత సీనియర్ జర్నలిస్టు యడ్లపల్లి నాగరాజు సంతాప సభలో ఆయన పాల్గొని నాగరాజు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా





మామిడి సోమయ్య మాట్లాడుతూ...ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేస్తున్న జర్నలిస్టుల సంక్షేమాన్ని ప్రభుత్వం విస్మరిస్తుందని ధ్వజమెత్తారు. ఏళ్ళతరబడి జర్నలిస్టులకు ఇండ్ల స్థలాల ఇవ్వకపోవడం, సరైన వైద్య ఆరోగ్య సదుపాయాలు కల్పించకపోవడం వల్ల ఎంతో మంది జర్నలిస్టులు ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్యలు చేసుకోవడం, అనారోగ్యంతో మరణించడం జరుగుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత గడిచిన పదేళ్లలో నాగరాజు లాంటి జర్నలిస్టులు వందల సంఖ్యలో చనిపోయారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే జర్నలిస్టుల సంక్షేమానికి నూతన పాలసీ తీసుకువచ్చి సంక్షేమ చర్యలు చేపట్టాలని మామిడి సోమయ్య డిమాండ్ చేశారు. జర్నలిస్టులకు అన్ని ప్రైవేటు, కార్పొరేట్ ఆస్పత్రుల్లో ఉచిత వైద్య ఆరోగ్య సదుపాయం కల్పిస్తూ హెల్త్ కార్డులు జారీ చేయాలని, ఆర్థిక,ఆరోగ్య సమస్యలతో ఇబ్బందుల్లో ఉన్న జర్నలిస్టులను ప్రభుత్వం ఆదుకోవాలని ఆయన కోరారు. దాదాపు మూడున్నర దశాబ్దాలకు పైగా జర్నలిస్టుగా వివిధ పత్రికలు, టీవీ చానళ్ళలో పనిచేసిన యడ్లపల్లి నాగరాజు నిబద్ధత కలిగిన నికార్సయిన జర్నలిస్టు అని ఆయన కొనియాడారు. ఒకవైపు జర్నలిజం వృత్తిలో విలువలకు ప్రాధాన్యమిస్తూనే మరోవైపు జర్నలిస్టుల సమస్యలపై పోరాడిన నాగరాజు మరణం జర్నలిజం వృత్తికి, జర్నలిస్టులకు తీరని లోటు అని అన్నారు. ఈ సంతాపసభలో సీనియర్ జర్నలిస్టులు, పూర్వం నాగరాజుతో కలిసి పనిచేసిన సహ పాత్రికేయులు ఉప్పు సత్యనారాయణ, జే.పద్మారావు, మోహన్ రావు, జగన్ రెడ్డి, యుగంధర్, పొగాకు బాలకృష్ణ, రమేష్, జీహెచ్ జె హౌసింగ్ సొసైటీ డైరెక్టర్ యర్రమిల్లి రామారావు, టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కె.పాండురంగారావు, ఫోటో జర్నలిస్టులు శ్రీధర్, రహీం, పర్వతాలు తదితరులు పాల్గొని దివంగత నాగరాజుకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దివంగత జర్నలిస్టు నాగరాజు క్రమశిక్షణ,నిబద్ధత కలిగిన జర్నలిస్టు అని, ఎవరికీ తలవంచని నిగర్వి అని అన్నారు. నాగరాజు మరణంతో తాము ఓ మంచి జర్నలిస్టు మిత్రుడిని కోల్పోయామని అన్నారు.

## కర్ణాటక మాజీ డీజీపీ దారుణహత్య

మొదటిపేజీ తరువాయి..

చేస్తున్నారు. ఆయన భార్యను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టారు. పీటీఐ న్యూస్ ఏజెన్సీ ప్రకారం.. మాజీ డీజీపీ మృతిచెందారన్న సమాచారం అందుకున్న వెంటనే పోలీస్ ఉన్నతాధికారులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. శవపరీక్ష కోసం డెడ్ బాడీని పంపారు. ఫోరెన్సిక్ బృందం దర్యాప్తులో కీలకంగా మారనుంది. మాజీ డీజీపీ ఓం ప్రకాష్ ది అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. అందులో భాగంగా ఆయన భార్య పల్లవిని అదుపులోకి తీసుకుని ప్రశ్నిస్తున్నారు. పోలీసులు మాత్రం ఇది భార్య పని లేక సన్నిహిత కుటుంబసభ్యుల పాత్ర ఉందని అనుమానిస్తున్నారు. కుటుంబ వివాదం హత్యకు దారి తీసిందా అనే కోణంలోనూ దర్యాప్తు కొనసాగుతోంది.
న్యూస్ ఏజెన్సీ ఐఏఎన్ఎస్ ప్రకారం.. మాజీ డీజీపీ ఓం ప్రకాశ్‌ను మూడు సార్లు కత్తి లేక పదునైన ఆయుధంతో పొడిచి చంపినట్లు తెలుస్తోంది. హత్య చేయడానికి ఉపయోగించిన కత్తిని నివాసం నుంచి స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం. కుటుంబ వివాదం నేపథ్యంలో ఈ హత్య జరిగినట్లు పోలీసులు ప్రాథమికంగా చెబుతున్నారు. భార్యనే ఓం ప్రకాష్ ను హత్య చేసిందని, లేక వేరొకరి సాయంతో హత్య చేయించిందా అని అనుమానిస్తున్నారు. తన ప్రాణాలకు ముప్పు ఉందని కొందరు సన్నిహితులకు ఓం ప్రకాష్ ఇటీవల చెప్పారని ప్రాథమిక దర్యాప్తులో తేలింది. పోలీసులు ఆయన భార్య, కుమార్తెలను విచారించారు.

# అడవుల జిల్లాలో అందలెన్నో..



## చదవుల తల్లి సరస్వతి అదిలాబాద్ లోనే..

### కోయిలమ్మ కూతలు,కొయ్య బొమ్మల అందాలు,జలపాతాల సోయగాలు

కనువిందు చేసే అందాలతో పాటు ఆధ్యాత్మిక క్షేత్రాలు
సింగరేణి సిరులతో.. మిరిమిట్లుగొలిపే విద్యుత్ కాంతులతో
వేసవి సెలవులలో చూడ ముచ్చటైన ప్రదేశాలు ఎన్నో ఎన్నెన్నో

మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 20 (ప్రజా జ్యోతి): ఉమ్మడి అదిలాబాద్ జిల్లా దక్షిణ



భారతంలోనే ప్రకృతి అందాలకు చిరునామాగా చెప్పుకోవచ్చు. సెలవులలో అదిలాబాద్ జిల్లా మంచి పర్యాటక కేంద్రంగా పేర్కొనవచ్చు. ఆదివాసి హక్కుల కోసం పోరాటం చేసి చరిత్రలో నిలిచిన గొప్ప పోరాటయోధుడు కొమురం భీమ్ ఈ జిల్లా వాసే. కెరమేరి మండలం జోడేఘాట్ ప్రాంతంలో నిర్మించిన ఈయన పేరుమీదున్న మ్యూజియం చరిత్రకు సంబంధించిన ఎన్నో విషయాలను తెలియపరుస్తుంది. అందాల అడవులు,ఆకట్టుకునే జలపాతాలు పర్యాటకులను ఆకర్షిస్తాయి అనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. జైనథ్ మండలంలోని శ్రీ లక్ష్మి నారాయణ స్వామి కొలువై వున్న సూర్య దేవాలయం ప్రఖ్యాతి గాంచిన పురాతన దేవాలయం. ప్రతి సంవత్సరం రెండు సార్లు సూర్య కిరణాలు స్వామి వారి పాదాలను తాకటం దీని ప్రత్యేకత. నేరడి గొండ మండలంలోని కుంటాల జలపాతం చూడటానికి రెండు కళ్ళు చాలవు అని చెప్తుంటారు. తెలంగాణ రాష్ట్రంతో పాటు పక్క రాష్ట్రాల నుండి అనేక మంది పర్యాటకులు



వస్తుంటారు. బోథ్ మండలంలోని పొచ్చెర జలపాతం పర్యాటకుల స్వర్గధామంగా చెప్పవచ్చు. నెరడి గొండ మండలంలోని మరో జలపాతం గుత్పల జలపాతం,తీర్యని మండలంలోని గుండాల జలపాతం,అదిలాబాద్ పట్టణానికి సమీపంలో ఉన్న కడెం ప్రాజెక్టు అందాలు పర్యాటకులకు కనువిందు కలిగిస్తాయి అంటారు. సాగునీరుతోపాటు తాగు నీరు అందించే ఎల్లంపల్లి ప్రాజెక్టు,శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టు కూడా ఈ జిల్లావే. చదువుల తల్లి సరస్వతి అమ్మవారు బాసరలో కొలువై వున్నారు. దండేపల్లి మండలం గూడెంలో సమీపంలో గోదావరి



తీరాన ఏకైక సత్య దేవుని ఆలయం నెలకొని వుంది. బెల్లంపల్లి సమీపంలో ఎంతో మహిమ గల బుగ్గ రాజరాజేశ్వర స్వామి దర్శనం కోసం చాలా మంది భక్తులు తరలివస్తుంటారు నిర్మల్ కొయ్య బొమ్మలకు ప్రపంచంలోనే ఎంతో పేరున్నది. సింగరేణి సిరులు,జైపూర్ లో మిరుమిట్లుగొలిపే విద్యుత్ కాంతులు ఈ జిల్లాకే సొంతం. కోయిలమ్మ కూతలు,కొయ్యబొమ్మల అందాలు, ప్రకృతి ఒడిలో ఒదిగిన జలపాతలతో పాటు ఆధ్యాత్మిక క్షేత్రాలకు నిలయమైన అందాల అడవుల ఉమ్మడి అదిలాబాద్ జిల్లా పర్యాటకులను ఆకర్షించడమే కాకుండా సినిమాల చిత్రీకరణకు అనువైన ప్రదేశంగా చెప్పవచ్చు.

## ప్రజా సమస్యల పరిష్కారమే "ప్రజాజ్యోతి" దినపత్రిక లక్ష్యం

- నిజం నిర్భయంగా రాయడమే జర్నలిస్టు లక్ష్యం
- ప్రజా సమస్యలు వెలికి తీయడమే ప్రజాజ్యోతి తెలుగు దినపత్రిక లక్ష్యం
- ప్రజల కోసమే అనునిత్యం పనిచేస్తున్న ప్రజా జ్యోతి తెలుగు దినపత్రిక
- ఉమ్మడి తెలుగు రాష్ట్రాల సీఈఓ మారుతి బిక్షా రెడ్డి

నల్గొండ ఏప్రిల్ 20(ప్రజాజ్యోతి ప్రతినిధి): ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిర్విరామంగా పనిచేసే పత్రిక ముఖ్యమైనదన్నారు. ఏదైతే ప్రజాజ్యోతి లక్ష్యంతో పని చేస్తుందో ఆ కృషిని మరింత ముందుకు తీసుకొని వెళ్లాలన్నారు. సమాజంలో







ప్రజా జ్యోతి జాతీయ తెలుగు దినపత్రిక అని ప్రజా జ్యోతి తెలుగు ఉమ్మడి రాష్ట్రాల సీఈవో మారుతి భిక్షా రెడ్డి అన్నారు. ప్రజా జ్యోతి దినపత్రిక 18వ వార్షికోత్సవాల సందర్భంగా ఉమ్మడి నల్గొండ జిల్లా పత్రిక విలేకరుల సమావేశం చిట్యాల పట్టణంలో సామ లక్ష్మీ పాపిరెడ్డి గార్డెన్స్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన పత్రిక సీఈవో మాట్లాడుతూ ప్రజాజ్యోతి కుటుంబ సభ్యులకు18 వ వార్షికోత్సవం శుభాకాంక్షలు తెలిపారు. ఒక భావజాలంతో ఏర్పడిన పత్రిక ప్రజాజ్యోతి అన్నారు. పత్రిక ఏ భావజాలంతో, ఏ విలువలతో ఏర్పడిందో దానిని చివరి వరకు తీసుకెళ్ళాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. వాస్తవాన్ని వాస్తవంగా రాసినప్పుడు నిజమైన విలువ ఉంటుందన్నారు. నిజాలు రాసే పత్రికలో ప్రజాజ్యోతి అగ్రస్థానం అన్నారు. నేడు సాంకేతికంగా వృద్ధి చెందుతున్న కాలంలో పత్రికలకు కొంత ఆదరణ తగ్గినప్పటికీ ప్రజలు గొంతుకు, వాణి వినిపించడంతో ప్రజాజ్యోతి మూలస్తంభం పత్రికలు అన్నారు. నేడు అనేక పత్రికలూ రాజకీయ పార్టీలకి అండగా మారిపోయిన పరిస్థితిలో ఉన్నాయని, ప్రజాజ్యోతి ప్రజలు తరుపున ప్రజలు పత్రికగా ఉండటం అభినందనీయ మన్నారు. పత్రికలు నిస్పక్షపాతంగా ఉన్నపుడే ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. నిస్పక్షపాతంగా చూపిస్తేనే మంచి ఆదరణ లభిస్తుందన్నారు.
పోటీ ప్రపంచంలో ప్రజాజ్యోతి మరింత ముందుకు వెళ్లాలన్నారు. నిస్పక్షపాతంగా వార్తలు ఇస్తూ మరింత అభివృద్ధి కావాలని ఆకాక్షించారు. ఒక లక్ష్యంతో, సామాజిక బాధ్యతగా ఉన్న పత్రిక ప్రజాజ్యోతి అన్నారు. నేడు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటూ ప్రజా సమస్యలు ప్రభుత్వాలు దృష్టికి తీసుకొచ్చే ప్రయత్నంలో ప్రజాజ్యోతి ది అగ్రభాగమన్నారు. ప్రభుత్వ చర్యలు ప్రజలకు ఏ విధంగా ఉన్నాయి అనేవి నిస్పక్ష పాతంగా ప్రజలు దృష్టికి తీసుకెళ్లే ప్రయత్నం చేస్తూనే ఉందన్నారు.

### కోపాన్ని అదుపులో పెట్టుకోవాలి ! (ఆధ్యాత్మిక చింతన )

కోపాన్ని మనసు నుంచి తొలగించుకొనేందుకు మనిషికి నిరంతర సాధన చేయాలి. అలా చేస్తే శరీరం అదుపులోకి వస్తుంది. కోపం జయిస్తే ఇంద్రియాలను జయించవచ్చు. వసిష్ఠుడి మీద కోపంతో విశ్వామిత్రుడు ఘోర తపస్సు చేశాడు. పరమశివుడు ప్రత్యక్షం కాగా ధనుర్వేద రహస్యాలను బోధించమని కోరతాడు. శివుడు అంగీకరించి అన్ని అస్త్ర విద్యలను సిద్ధింప జేస్తాడు. ఆ అస్త్రాలను వసిష్ఠుడిపై ప్రయోగించగా ఆయన తన తపశ్శక్తితో వాటిని నిలువరిస్తాడు. క్షత్రియుడిగా ఉండి బ్రహ్మర్షిని జయించడం కష్టమని విశ్వామిత్రుడు తెలుసుకుంటాడు. బ్రహ్మర్షిగా మారడానికి దీర్ఘకాలం తపోదీక్ష వహిస్తాడు. బ్రహ్మ ప్రత్యక్షమై బ్రహ్మర్షిత్వాన్ని పొందావని చెప్పినా అతడిలో పూర్తిగా సంతోషం కలగదు. వసిష్ఠుడితో 'బ్రహ్మర్షీ!' అని పిలిపించుకోవాలని ఉందన్న కోరికను తెలియజేస్తాడు. వసిష్ఠుడు అలాగేనని పలుకుతాడు. అయితే ఆయన పూర్తిగా క్రోధాన్ని విడిచిపెట్టాడో లేదో తెలుసుకోవాలనే ఉద్దేశంతో విశ్వామిత్రుడు తనవద్దకు వస్తేనే బ్రహ్మర్షీ అని పిలుస్తానని చెబుతాడు.

## సొంత నిధులతో బోర్ ఏర్పాటు

### తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్.గిరిధర్ రెడ్డి

జహీరాబాద్, ఏప్రిల్ 20( ప్రజా జ్యోతి న్యూస్ ) నియోజకవర్గ పట్టణ కేంద్ర మున్సిపాలిటీ పరిధిలో గల బాగారెడ్డి పల్లీలో నీటి సమస్యను స్థానిక ప్రజలు తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్.గిరిధర్ రెడ్డి మరియు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డా॥సిద్ధం. జ్యల్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా వారు





స్పందించి బోర్ వేయిస్తామని హామీ ఇచ్చారు. దీంతో ఆదివారం రోజున బోర్ డ్రిల్ చేసేందుకు తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్.గిరిధర్ రెడ్డి పూజా కార్యక్రమం నిర్వహించి కొబ్బరి కాయ కొట్టి బోర్ తవ్వకాన్ని ప్రారంభించారు. ప్రజలు కష్టాలు పడ కుండా ఉండేందుకు బోర్ డ్రిల్ చేయిండం పట్ల స్థానిక ప్రజలు హర్షవ్యక్తం చేస్తూ సెట్విన్ చైర్మన్ యన్.గిరిధర్ రెడ్డి కి మరియు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డా॥ జ్యల్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పట్లోళ్ళ శ్రీకాంత్ రెడ్డి, యూత్ సంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి కె.జగదీశ్వర్ రెడ్డి, జగదీష్ గుప్త, బి.మల్లికార్జున్, నాగేష్, గోపమ్మ, వెంకయ్య మరియు బాగారెడ్డి పల్లీ ప్రజలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

### మారనున్న దేశ కార్పొరేట్ రంగం

# రూపురేఖలు

• మొదటిపేజీ తరువాయి..

హైదరాబాద్‌లో ఇనిస్టిట్యూట్ ఆఫ్ కంపెనీ సెక్రటేరియస్ ఆఫ్ ఇండియా భవన నిర్మాణానికి కేంద్రమంత్రి జి. కిషన్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. ఐసీఎస్ఐహైదరాబాద్ చాప్టర్ నూతన భవనానికి భూమిపూజ చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. అభివృద్ధి చెందిన దేశాలతో పోటీ పడేలా కంపెనీ సెక్రటరీలు కీలక పాత్ర పోషించాలని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. . ఇనిస్టిట్యూట్ ఆఫ్ కంపెనీ సెక్రటేరియస్ ఆఫ్ ఇండియా నూతన భవన నిర్మాణంలో కీలక ముందడుగు పడింది. ఖైరతాబాద్‌లోహైదరాబాద్ చాప్టర్ బిల్డింగ్‌కు నిర్మాణానికి భూమిపూజ చేశారు కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి. ఈ సందర్భంగా.. దేశ కార్పొరేట్ రంగానికి రూపురేఖలు తీసుకురావడంలో కంపెనీ సెక్రటరీలు కీలక పాత్ర పోషించారని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. కార్పొరేట్ గవర్నెన్స్‌కు %×జూ×% హైదరాబాద్ చాప్టర్ కీలక ఘట్టమని గుర్తు చేశారు. ప్రపంచవ్యాప్తంగా వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరాల్లో హైదరాబాద్ కూడా ఒకటి కావడం సంతోషకరమని చెప్పారు. ఇంటెలెక్చువల్స్ కోసం ప్రపంచమంతా భారత్ వైపు చూస్తోందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. కార్పొరేట్ కంపెనీలు విలువలను పాటిస్తూ పారదర్శకంగా చట్టాలను అనుసరించేలా చేస్తూ దేశ కార్పొరేట్ గవర్నెన్స్‌కు కంపెనీ సెక్రటరీలు వెన్నెముకలా నిలిచారన్నారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial
Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967